www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం
5- 8 - 2024

సంపుటి : 20 సంచిక : 325

పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Hyderabad, Vijayawada, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


# విద్య వైద్యకు ప్రభుత్వం పెద్దపీట

**రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**నేలకొండపల్లి మండలం, గువ్వలగూడెంలో మంత్రి పొంగులేటి పర్యటన**



నేలకొండపల్లి మండలం, గువ్వలగూడెంలో రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి నూతనంగా నిర్మించిన హెల్త్ సబ్ సెంటర్‌ను ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ.. విద్య వైద్యకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం చేపట్టిందని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తరువాత పేదలు, రైతుల పక్షపాతిగా ఉందని, రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేస్తుందన్నారు.

- ఖమ్మం, (నినాదం న్యూస్)

- హెల్త్ సబ్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి
- రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం
- ఇచ్చిన మాట ప్రకారం దరణిని ప్రక్షాళన
- త్వరలో లబ్దిదారులకు 4 లక్షల 50 వేల ఇళ్లు
- ఎల్‌ఆర్‌ఎస్ అమలుకు వేగంగా అడుగులు..
- ఎల్‌ఆర్‌ఎస్ అమలు పూర్తయితే సుమారు రూ.10 వేల కోట్ల దాకా ఖజానాకు జమ అంచనా

2 లో..

ధరణి వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఆనాడు గొప్పలు చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ఆ పార్టీ నేతలు ధరణిపై అబద్ధాలు చెపుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం దరణిని ప్రక్షాళన చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అతి కొద్ది రోజుల్లో 4 లక్షల 50 వేల ఇళ్లు కట్టబోతున్నామని తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేదలకు అసైన్డ్ భూములకు పట్టాలు ఇచ్చారని, గత ప్రభుత్వం తీసుకున్న భూములను పేదలకు పంచుతామని స్పష్టం చేశారు.

మిగతా 2వ పేజిలో..

KTR Tweet

## ఆల్ ది బెస్ట్..

**సీఎం అమెరికా పర్యటనపై కేటీఆర్ ట్వీట్**



తెలంగాణకు మరిన్ని పెట్టుబడులు తెచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి టీమ్ అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలకు వెళ్లింది. ఈ క్రమంలో తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా ఎమ్మెల్యే కేటీఆర్ ఆసక్తికర కామెంట్స్ చేశారు.

2 లో..






విద్యార్థులకు

## కారం బువ్వ..

- ప్రభుత్వంపై మండిపడ్డ హరీశ్‌రావు



2



ఫోర్త్ సిటీ వెనుక కాంగ్రెస్

## భూదందా

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

2

కాంగ్రెస్ ప్రభుత్వం 'ఫోర్త్ సిటీ' పేరుతో చేసిన ప్రకటన వెనుక పెద్ద ఎత్తున భూ దందా కొనసాగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ నేతలు వేల ఎకరాలను ముందుగానే సేకరించి... రియల్ ఎస్టేట్ దందా చేస్తూ వేల కోట్ల ఆస్తులను పోగేసుకునేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు.

-హైదరాబాద్, (నినాదం న్యూస్)



క్రెడయ్ హైదరాబాద్ ప్రాపర్టీషో సీరీస్‌లో

## మొదటి షో ఘన విజయం

- హైటెక్స్‌లో 270 కోట్ల రూపాయలకు పైగా వ్యాపారం
- 'బ్రాండ్ హైదరాబాద్'పై విశ్వాసాన్ని పునరుద్ఘాటించిన షో

హైదరాబాద్, ఆగస్టు 4 (నినాదం న్యూస్): దేశంలోని ప్రైవేట్ రియల్ ఎస్టేట్ డెవలపర్ల అగ్ర సంస్థ అయిన కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడయ్), 'క్రెడైబిలిటీ' థీమ్‌తో కూడిన ప్రాపర్టీ షోల శ్రేణిలో మొదటిది ఘన విజయం సాధించింది. హైటెక్స్‌లో జరిగిన క్రెడయ్ ప్రాపర్టీ షో అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఈ కార్యక్రమంలో 30,000 మందికి పైగా సందర్శకులు హాజరయ్యారు. ఈ ప్రదర్శన గణనీయమైన ఆసక్తిని సృష్టించింది. మొత్తంగా 250 కి పైగా లీడ్‌లు, అదనంగా 1,087 AI-ఉత్పత్తి ఆన్‌లైన్ లీడ్‌లు నమోదయ్యాయి.

3వ పేజిలో..

# విలక్షణమైన వ్యక్తిత్వం.. పదునైన మాటల వ్యూహం

**నాయకత్వ సామర్థ్యం.. సేవల్లో చురుకు దనం...**



ప్రభుత్వాసుపత్రిలో రోగులను పరామర్శిస్తూ..

హుజురాబాద్ కేంద్రంగా ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా బలపడుతున్న యువ సేవావాది సబ్బని వెంకట్. చాపకింద నీరులా 12 నియోజకవర్గాల్లోనాయకత్వ కేంద్రబిందువుగా విస్తరిస్తున్న పేరు ఇది.అనతి కాలంలోనే ప్రజల మనిషిగా గుర్తింపు, తనకు తాను నాయకుడిని మాత్రమే, రాజకీయనాయకుడిని కాను" అని ప్రకటించున్నప్పటికీ, రాజకీయ అలజడి రేగుతూనే ఉంది.ఎన్నికల్లో ప్రభావం చూపే నాయకుడిగా మారడంతో వివిధ పార్టీలనాయకులు , మీడియాలో ఒక వర్గం తనను చిన్నగా చూపే ప్రయత్నం చేస్తున్నదన్న ఆరోపణలు ఉన్నాయి.హుజురాబాద్ కేంద్రంగా ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా బలపడుతున్న సబ్బని వెంకట్ వయసు నాలుగు పదులే. కాని నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న రాజకీయనాయకుడిలా ఆలోచిస్తాడు.ప్రవర్తిస్తాడు.తెలంగాణ రాష్ట్రంలో ఈ పేరు తెలియని నాయకుడు లేరు, పార్టీలు లేవు. గత 2 సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీల ఆఫీస్‌లలో, నలుగురు కలిస్తే వారి నోళ్ళలో నానుతున్న పేరు ఇదే. ఎన్నికల సమయంలో అయితే మరింత ఎక్కువగా కరీంనగర్, వరంగల్ జిల్లాలలో మధ్య తీవ్ర చర్చ జరుగుతూనే ఉంది. సోషల్ మీడియాలో ఆయన పేరు హెూరెత్తుతూనే ఉంటుంది.

- అయిత రాధాకృష్ణ, జమ్మికుంట/హుజురాబాద్

- ఉత్తర తెలంగాణలో వెంకట్ కు పెరుగుతున్న బలం
- సబ్బని వైపు రాజకీయ పార్టీల చూపు



నా కూతురు కాలేజీలో చదువుకునేటప్పుడు ఒక అబ్బాయితోప్రేమలో పడి మోసపోయింది. ఆ అబ్బాయి మా అమ్మాయితో సన్నిహితంగా ఉన్న ఫోటోలు సామాజిక మాధ్యమాలలో పెడతాను అని బ్లాక్ మెయిల్ చేస్తూ నా బిడ్డను హింసించేవాడు. నాకు పరిచయం ఉన్న ఒక స్నేహితుడి ద్వారా వెంకటన్నను కల్సిన వెంటనే మా ఏరియా సీఐ గారితో మాట్లాడి సమస్య బహిర్గతం కాకుండా, మా పరువు పోకుండా పరిష్కరించారు ఇప్పుడు నా బిడ్డమంచిగా ఉద్యోగం చేసుకుంటుంది.

-ఒక ఆడపిల్ల తండ్రి, హనుమకొండ.



హుజురాబాద్ సిటీ సెంటర్ హాల్లో రక్తదాన శిబిరం సందర్భంలో....



వైద్య సిబ్బందితో...



బాధితులకు నగదు పంపిణీలో..



యువ సేవావాది సబ్బని వెంకట్

### సేవలతో రాజకీయ అలజడి..

నాయకత్వ వికేంద్రీకరణ చేయగల సామర్థ్యం, అనతి కాలంలోనే ప్రజల మనిషిగా గుర్తింపు, తనకుతాను " నాయకుడిని మాత్రమే,రాజకీయ నాయకుడిని కాను" అనిప్రకటించున్నప్పటికీ, రాజకీయ అలజడి రేగుతూనే ఉంది.హుజురాబాద్, తెలంగాణ రాష్ట్ర కేంద్రంగా వెంకట్ చేసిన పనుల్లోమచ్చుకు కొన్ని .2022 జూన్ నెలలో వెంకట్ హుజురాబాద్ మండల వ్యాప్తంగా సుమారుగా 4,000మంది పేద, మధ్యతరగతి వారికి ఉచిత కంటి పరీక్షలునిర్వహించి,కంటిచూపు మంద గించిన వారికి 600పైగా కంటిఅద్దాల పంపిణి చేసారు. 147మందికి తన సొంతఖర్చుతో శస్త్ర చికిత్సలు విజయవంతంగా చేయించారు. తద్వారా హుజురాబాద్ నియోజకవర్గంలో,ఉమ్మడి కరీంనగర్ జిల్లారాజకీయ నాయకులను ఉలిక్కిపడేలా చేసి, ప్రజల దృష్టిలో ఒక సమాజ సేవకుడిగా గుర్తింపు వచ్చేలా చేసింది. 2023జూన్‌లో భారీ రక్తదాన శిభిరం నిర్వహించారు. ఆయన అభిమానులు 300 పైచిలుకు యూనిట్లు రక్తదానం చేశారు.

గత 2ఏళ్లుగా హుజురా బాద్‌లో ఎవరైనా పేదవారు చనిపోయారు అని వెంకట్ దృష్టికి వస్తేవారికీ ఆర్థికసహాయం చేయడం, చదువుకుని పేద తల్లిదండ్రులకు భారంగా ఉన్న పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించి కుటుంబాలను నిలబెడు తున్న వ్యక్తి. ఈమధ్యన జులై 15అర్ధరాత్రి, హుజురా బాద్ అంబేద్కర్ కూడలిలో జరిగిన భారీ అగ్నిప్రమా దం ఘటన వెంటనే, కేవలం ఒక గంటలోనే ఆ అర్ధరాత్రి స్పందించి చిరు బాధిత వ్యాపారులకు ఒక్కొక్కరికి 5వేల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటిం చారు. ప్రకటించిన సమయానికి అందచేయడం. ప్రభుత్వం,ప్రజా ప్రతినిధుల కంటే ముందు స్పందించడం ద్వారా మాట ఇస్తే నిలబెట్టుకుంటాడనే అభిప్రాయం కల్పించడంతో ఆయన ఇమేజ్ అమాంతం పెరిగి ఆకాశాన్నంటింది. తద్వారా ఇతర నాయకులు ఇవ్వాల్సిన తప్పని పరిస్థితి కల్పించారు. ఇవే కాకుండా, తనకు పరిచయం ఉన్న వివిధ ప్రభుత్వ సంస్థలలో అధికారుల సహకారంతో, తన అనుచరులతో కలిసి ఎంతో మంది ఆడపిల్లలను, అమాయకులను ఇబ్బందు ల్లోంచి బయటపడేలా చేసారని ఆయన పరిచయస్థులు చర్చించుకుంటారు. ఇంత చేసిన,పేరు, స్థాయి వచ్చిన కూడా ఒకసాధారణ వ్యక్తిలా, మీడియాప్రచారానికి దూరంగా, బాహ్య ప్రపంచంలో ఆయన పని



చేసుకుంటూపోతాడు. రాజకీయాల్లోకి రమ్మని ప్రజలు, పార్టీల నాయకులు ఎంత ఒత్తిడి చేసిన ఆ సమయానికి కొంత హడావిడి చేసి సైలెంట్ అయిపోతారు. ఆయ నకు కూడా అన్ని పార్టీల ప్రధమశ్రేణి నాయకులతో స్నేహం ఉన్నా కూడా రాజకీయాల జోలికివెళ్లరు. మీడి యా అడిగినా నేను నాయకుడిగా ఉంటాను, కానీ రాజకీయ నాయకుడిగా మారలేను అని మాట దాటవేస్తారు.

### పాలకుడిగా చూడాలి.

ఆయన చేస్తున్న సేవలు ఎన్నో ఉన్నాయి, ఎన్నో కన్నీటి కథలు, గాథలను సుఖాంతం చేసారు.రాజకీయ నాయ కుడు కాదు, కానీ ఈప్రాంత రాజకీయాల్లో ఆయనదే కీలక పాత్ర. కొంత మంది అభ్యర్థులు అడగకపోయినా, వారికి తెలియకుండాచేస్తున్నాడు. తల్చుకుంటే తానే గెల్వగలడు. అయినా రాజకీయాల్లోకి రాడు. ఆయన అంతర్గతం... అందరికి ప్రశ్నార్థకం. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఈటెల రాజేందర్ కు పరోక్షంగా మద్దతు ఇచ్చారని, ఆయన గెలుపులో కీలక పాత్ర పోషించారని రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం జరిగింది. గత ప్రభుత్వ పెద్దలు, నియంతపాలన సాగించిన కెసిఆర్ మీదనే యుద్ధం ప్రకటించిన ఈటెలకు మద్దతు నిలవడం అంటే కత్తిమీద సాము చేసినట్టే.కానీ వెంకట్ ముక్కు సూటి మనిషి. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత దాకా ఐనా పోతారని ఆయన సన్నిహితులు చెబుతుం టారు. 2023 తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో కూడా హుజు రాబాద్‌లో పోటీ చేసిన అభ్యర్థులు, వెంకట్‌ను ప్రసన్నం చేసుకోవడానికి, పార్టీలు ఆయన మద్దతు కోసం ప్రయత్నించాయి. అయన మాత్రం ఏ అభ్యర్థికి కూడా మద్దతు తెలపలేదు, కానీ చాలా నియోజకవ ర్గాల్లో అయన సన్నిహితులు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల లోని అభ్యర్థులకు తెరవెనుక ఆయనకు ఉన్న చాణక్యంతో, తన అనుచరులతో వారి గెలుపులో కీలకంగా వ్యవహరించారు.ఇంత పేరు ఉన్న ఆయన ప్రచారాన్ని కోరుకోడు. ఆయన అనుచరుల ఒత్తిడి మేరకు తన పుట్టినరోజున మాత్రమే ప్రచారానికి ఒప్పుకుంటారని వెంకట్ సన్నిహితులు చెప్తుంటారు. కానీ నికార్సైన జర్నలిజాన్ని సమాజానికి తెలియజేయాలని మా ఈ ప్రయత్నం లో భాగంగా వెంకట్ గురించి మేము చేసిన ఈ పరిశోధన మీ కోసం.అన్ని రాజకీయ పార్టీల

02 లో.

## విలక్షణమైన వ్యక్తిత్వం...
# పదునైన మాటల వ్యూహం...

ప్రధాన నాయకులతో వ్యక్తిగత స్నేహం ఉన్న ఆయన అనుకుంటే ఏ పార్టీలో అయిన ఎమ్మెల్యే ,ఎంపి టికెట్ తెచ్చుకునే సత్తాఉన్న కూడా రాజకీయాల్లోకి రాడు. మరి ఇదంతాఎందుకు చేస్తున్నట్టని, అసలు వెంకట్ ఉద్దేశం ఏంటో కూడా అంతుబట్టక ఎంతోరాజకీయ అనుభవం ఉన్న వారు కూడా తలలు బద్దలు కొట్టుకుంటున్నారు .ఎన్నికల్లో ప్రభావం చూపే నాయకుడి గా మారడంతో చిన్నగా చూపించే ప్రయత్నం చేస్తున్న వివిధ పార్టీల నాయకులు , మీడియాలో ఒక వర్గం, సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తిగా, ఎంతో మందికి పేదలకు వైద్యపరంగా సహాయం , పేద విద్యార్థులకు , నిరుద్యోగులకు, సామాన్య ప్రజలకి,బాధితులకు సహాయం చేస్తున్న, వెంకట్ వెలుగులోకి రాకపోవడానికి ఇష్టపడకపోయినా, ఫోర్త్ఎస్టేట్ అయిన మీడియాలో కొంత మంది రాజకీయ నాయకులతో కుమ్మకయి అయన ఎదుగుదలను ఆపాలని వెంకట్ చేసే కార్యక్రమాలను సామాన్య ప్రజానికానికి , బాహ్యప్రపంచానికి తెలియకుండా ప్రచార మాధ్యమాలలో ప్రసారం కాకుండా అడ్డుపడుతున్నా రని " హుజురాబాద్" నియోజకవం వ్యాప్తంగా చర్చజరుగుతోంది. ఇదే కాక 2023 ఎన్నికల సమయంలో కొంత మంది రాజకీయ పార్టీల సెకండ్ క్యాడర్ గ్రూపులుగా ఏర్పడి వెంకట్ మీద విషప్రచారం చేయాలనీ పన్నాగాలు పన్నినా ఆయనకు ప్రజల్లోఉన్న ఆదరణ చూసి , ఎక్కడ తమ పార్టీలకు ఎన్నికల్లో ప్రజలు విరుద్ధంగా వ్యవహరిస్తారో అని వెనకడుగు వేశారని చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా, హుజురాబాద్ లో గత కొన్ని రోజులుగా నెలకొన్న నాయకత్వలోపం వెంకట్ భర్తీచేయగలడని, ఆయనకు రాజకీయాలు ఇష్టం లేకపాయినా, ఈ ప్రాంత అభివృద్ధిమీద ముందు చూపు ఉండి, కష్టపడే తత్వమున్న వెంకట్ ను పాలకుడిగా చూడాలనే చర్చ అయితే జనం లో గట్టిగా నడుస్తున్నది.



నా పేరు, అర్జున్. ఆటోడ్రైవర్గా జీవనం కొనసాగిస్తు న్నాను. మా బావమరిది భార్యకు సర్జరీ నిమిత్తం నిమ్స్ హాస్పిటల్ లో చేర్పించాము, అత్యవసరంగా రక్తం కావాలి, ఊరు కానీ ఊరు ఎలా అని రాత్రంతా బాధపడుతూ ప్రయత్నించాము. ఒకసారి వెంకట్ అన్నని అడుగుదాం అని కాల్ చేస్తే వెంటనే ముగ్గురిని పంపించారు. నాలాంటి చాలా మందికి సహాయం చేశారు.

-అర్జున్ ఆటో డ్రైవర్, సిర్సపల్లి గ్రామం.



నా పేరు రాజేందర్, నేను హైదరాబాద్లో కారుడ్రైవర్గా పనిచేస్తున్నాను, వెంకట్ అన్న పరిచయం లేదు, ఒక మిత్రుడిద్వారా వెళ్లికలిసిన కూతురు కోసం ఉద్యోగం అడగగనేవెంటనే స్పందించి ఒక సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం ఇప్పించారు. ఈమధ్య నాఆరోగ్యం బాగాలేదని తెలియగానే వెంటనే ఫోన్ చేసి మాట్లాడి, నాకొడుకుకి కూడా ఉద్యోగంఇప్పిస్తాను అని మాట ఇచ్చారు.

- రాజేందర్, క్యాబ్ డ్రైవర్, హుజురాబాద్



నాకు ఇద్దరు కొడుకులు, రోడ్డు ప్రమాదంలో మరణించారు. బిడ్డలు కానరాకుండాపోయారని పుట్టెడు దుఃఖంలో ఏడుస్తూ, మాకు ఆధారం ఎలారా దేవుడా అనిపస్తులున్నపుడు, దేవుడిలా వచ్చి మాకొడుకు పని చేస్తున్న సాఫ్ట్వేర్ కంపెనీ వారితో మాట్లాడి మాకు రూ.63 లక్షలు వచ్చేలా చేసాడు. రాజకీయ నాయకులు మాబిడ్డల చావులతో రాజకీయం చేస్తున్నపుడు, వెంకట్ అన్న ఈరోజుకు కూడా మా ఇంట్లో ఒక్క గ్లాస్ మంచి నీళ్లుకూడా ఆశపడలేదు.ఆయన మా కుటుంబానికి దేవుడే.

- ఇప్పలపల్లి మనోహర్, కందుగుల గ్రామం.

### బలమైన ఓటు బ్యాంకు...

అసలు ఎవరు ఈ సబ్బని వెంకట్ అని లోతుగా విశ్లేషిస్తే మేధావి వర్గానికి మాత్రమే అర్థమైన విషయం. కొన్ని ప్రాంతాల అభివృద్ధికోసం వ్యక్తిత్వం కలిగిన, సమాజహితం కోరుకునే రాజకీయ నాయకుల గెలుపు కోసం తన రాజకీయ చాణక్యం నడుపుతారు. ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 12 నియోజక వర్గాలలో అత్యవసర సమయంలో ఉన్న వారికి రక్తసహాయం చేయడానికి కొన్ని వేల మంది సైన్యాన్ని తయారు చేసుకుని ఎక్కడికక్కడ ఎవరికి రక్తం అవసరం వచ్చినా తక్షణమే స్పందించే వ్యక్తిత్వం కలిగిన వారని ఆయన సామాజిక మాధ్యమాలలో నడిపే గ్రూపులను చూస్తేఅర్థం అవుతుంది. సమయం వచ్చినప్పు డల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లా .. ముఖ్యంగా హుజురాబాద్ నియోజవర్గ అభివృద్ధిపైన ప్రజలను ఉత్తేజపరుస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను, రాజకీయనాయకులను ప్రశ్నిస్తూనే ఉన్నారు. ఆయన లక్ష్యం ప్రతి పేదవా డికి ఉచిత విద్య, వైద్యంతోపాటు ప్రతి చదువుకున్న నిరుద్యోగికి ఉపాధి.ఇవన్నీ ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో సాధ్యం కావడానికి పటిష్టమైన నాయకత్వం, ముందుచూపు ఉన్న నాయకులు అవసరం. అటువంటి లక్షణాలు ఉన్ననాయ కుడు వెంకట్ అనే అభిప్రాయం అంతటా వ్యక్తమవడంతో పేదలు, అత్యవసర వైద్య పరిస్థితుల్లోఆయన ఇంటి గుమ్మం వైపు చూస్తున్నారు, నిరుద్యోగి ఆయన పరిచయం కోసం ఎదురు చూస్తున్నారు. వెంకట్ కూడా సమస్య ఏదైనా స్పందిస్తారు, ప్రభుత్వాలు, ఎన్నికల్లోగెల్చిన రాజకీయనాయకులు చేయాల్సిన పని కూడా వెంకట్ చేసేస్తూ ఉండ టం వలన ఆయన వల్ల లాభపడిన, సహాయం పొందిన, అభిమాన రూపకంగా వెంకట్కు హుజురాబాద్లో కొన్నివేల ఓటు బ్యాంకు ఏర్ప డింది. అది ఎంతలా అంటే పోయిన సార్వత్రిక ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే ప్రధాన పార్టీల గెలుపోట ములు శాశించే స్థాయిలో ఉండింది. వెంకట్ ఇమేజ్ హుజురాబాద్కే పరిమితం కాకుండా, ప్రతి నియోజకవర్గంలో విలక్షణమైనతన వ్యక్తిత్వంతో చాపకింద నీరులా నియోజకవర్గానికి చెప్పుకునే విధంగా స్థానిక రెండవ తరగతి రాజకీయ నాయకులను కూడా వెనక్కు నెట్టేలా, ఎన్నికలు ఏవైనా ప్రభావితం చేసే స్థాయికి చేరుకున్నారు.

# ఆల్ ది బెస్ట్ ఆల్ ది బెస్ట్..

**సీఎం అమెరికా పర్యటనపై కేటీఆర్ ట్వీట్**

తెలంగాణకు మరిన్ని విదేశీ పెట్టుబడులు తెచ్చేందుకు సీఎం రేవంత్రెడ్డి టీమ్ అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలకు వెళ్లింది. ఈ క్రమంలో తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. 'తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం నుంచి భారీ బృందం అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలకు వెళు తున్నది. ఈ సందర్భంగా రేవంత్రెడ్డికి, మంత్రి శ్రీధర్బాబుకు నా శుభాకాంక్షలు. ఆల్ ది బెస్ట్.' అంటూ కేటీఆర్ తన ట్వీట్ను మొదలుపెట్టారు.'పదేళ్లపాటు అధికారంలో ఉన్న తాము విదేశాల్లోని ప్రముఖ కంపెనీలతో పెంచుకున్న సంబంధాలు ఇప్పుడు రాష్ట్రానికి మేలు చేకూరుస్తున్నాయి. అలుపన్నది లేకుండా పట్టుదలతో రాష్ట్రానికి భారీ ఎత్తున విదేశీ పెట్టుబడులను తీసుకొచ్చాం. వాటిని చూసి ఇవాళ రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు రానుండటం సంతోషకరం. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు మేం ప్రాధాన్యం ఇచ్చాం.' అని కేటీఆర్ పేర్కొన్నారు. టీఎస్ ఐపాస్ లో ప్రభుత్వ వినూత్నమైన విధానాలకు ఆకర్షితులై చాలా సంస్థలు రాష్ట్రంలో గణనీయంగా పెట్టుబడులు పెట్టాయి. గడిచిన దశాబ్దకాలంలో రూ.4 లక్షల కోట్లకు పైగా ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను సృష్టించాం. రాజకీయాలు పక్కన పెడితే నాకు, బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ఫస్ట్. ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యక్ష పెట్టుబడులు తేవడంలో విజయం సాధించాలని, తాము స్థాపించిన బలమైన పునాదిపై తెలంగాణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని హృదయపూర్వకంగా ఆశిస్తున్నా.. జై తెలంగాణ.' అని పోస్ట్ చేశారు.

## ఉత్తుత్తి క్యాలెండర్



**హైదరాబాద్, ఆగస్టు 4 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్లో ఉద్యోగాలు లేవని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి విమర్శిం చారు. ఆదివారం తెలంగాణ భవన్లో రాకేశ్రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఉద్యోగాల క్యాలెండర్ కాదు...ఉత్తుత్తి క్యాలెండర్ అని ఎద్దేవా చేశారు. నిరుద్యోగుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ చూసి స్కూల్ పిల్లలు నవ్వుకుంటున్నారని దెప్పిపొడిచారు. ప్రజలను అవసరానికి వాడుకోవడంలో కాంగ్రెస్ పార్టీకి మించిన పార్టీ లేదని విమర్శించారు. ప్రజలను ముంచ దంలోను కాంగ్రెస్ పార్టీ ముందు ఉంటుందని చెప్పారు. యువతను ఎన్నికల సమయంలో ఊరు, వాడ తిప్పి ఓట్లు వేయించుకున్నారని అన్నారు. ఇప్పుడు యువతను కేసులు పెట్టి పోలీసు స్టేషన్ల పాలు చేస్తున్నా రని మండిపడ్డారు. జీవో46 భాదితులు ప్రజా భవన్కు వెళ్తే అర్ధరాత్రి వారిని కొట్టి అరెస్టు చేశారని.. ప్రజా పాలన అంటే ఇదేనా అని ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రశ్నించారు.

### ఉపాధ్యాయులపై చేసిన వ్యాఖ్యలు
## ఉపసంహరించుకోవాలి
### మాజీ ఎంపీ వినోద్ డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 4 (నినాదం న్యూస్):** ప్రైవేటు స్కూల్స్ ఉపాధ్యాయులపై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్లో ఆదివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమ్మేళనంలో సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్స్ పదో తరగతి ఫెయిల్ అయిన వారు ఉపాధ్యాయులు ఉన్నారని సీఎం రేవంత్రెడ్డి అంటున్నారని.. విద్యాహక్కు చట్టం కింద శిక్షణ ఉపాధ్యాయులు ఉండాలన్నారు. చాలా స్కూల్స్లో శిక్షణ ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. సీఎం రేవంత్ ఎక్కడికి వెళ్లినా అక్కడ ఉన్న వారందరినీ మునగ చెట్టు ఎక్కిస్తారం టూ సెటైర్లు వేశారు.

## ఫోర్త్ సిటీ వెనుక కాంగ్రెస్ భూదందా

**హైదరాబాద్, ఆగస్టు 4 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం 'ఫోర్త్ సిటీ' పేరుతో చేసిన ప్రకటన వెనుక పెద్ద ఎత్తున భూ దందా కొనసాగుతోందని కేంద్ర హోంశాఖ సహా య మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ నేతలు వేల ఎకరాలను ముందుగానే సేకరించి... రియల్ ఎస్టేట్ దందా చేస్తూ వేల కోట్ల ఆస్తులను పోగేసుకునేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు.

ఆదివారం మహేశ్వరంనియోజకవర్గంలోని గుర్రం గూడలో బోనాల ఉత్సవాలకు బండి సంజయ్ కుమార్, చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. మీడియాతో బండి సంజయ్ మాట్లాడుతూ... ధరణి పేరుతో దాదాపు రూ.2 లక్షల కోట్ల స్కాం జరిగిందని ఆరోపించారు. దేశంలోనే అతిపెద్ద స్కాం ధరణి అని విమర్శించారు. రంజాన్కు రూ.33 కోట్లు, హిందువులను చంపిన తబ్లిగీ జమాతే సంస్థకు రూ.2 కోట్ల 40 లక్షలు విడుదల చేసిన కాంగ్రెస్ అదేదో ఘన కార్యంగా చెప్పుకోవడం సిగ్గు చేటు. హిందువుల పండుగలంటే అంత చులకనా? బీఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ కూడా ఎంఐఎం పార్టీకి కొమ్ము కాస్తోంది" అని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**భూ దందాను తెరపైకి తెస్తున్నారు..**

"మహేశ్వరాన్ని ఫోర్త్ సిటీగా మారుస్తామనే సర్కార్ ప్రకటన వెనుక పెద్ద భూదందా నడుస్తోంది. కాంగ్రెస్ నేతలు వేల ఎకరా లను అగ్గువకు కొని ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారు. బీఆర్ఎస్ మాదిరిగానే భూదందాతో వేల కోట్ల ఆస్తులను పోగేసుకునేందుకు ఫోర్త్ సిటీ అంశాన్ని తెరపైకి తెస్తున్నారు. దీనివల్ల కాంగ్రెస్ నేతలకు తప్ప ప్రజలకు పెద్దగా ప్రయోజనం లేదు... పెద్దఎత్తున ఆస్తులు సంపాదించేందుకు భూ దందాను తెరపైకి తేవడమే కాకుండా మహేశ్వరం కాంగ్రెస్ స్థానిక కాంగ్రెస్ నాయకుడికే భూములను సేకరించే బాధ్యతను అప్పగించారు. రుణమాఫీ... ఇప్పటి వరకు 18 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారు" అని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# విద్య వైద్యకు ప్రభుత్వం పెద్దపీట...

ధరణి వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఆనాడు గొప్పలు చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ఆ పార్టీ నేతలు ధరణిపై అబద్ధాలు చెపుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం దరణిని ప్రక్షాళన చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అతి కొద్ది రోజుల్లో 4 లక్షల 50 వేల ఇళ్లు కట్టబోతున్నామని తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేదలకు అసైన్డ్ భూములకు పట్టాలు ఇచ్చారని, గత ప్రభుత్వం తీసుకున్న భూములను పేదలకు పంచుతామని స్పష్టం చేశారు.

ఏడు నెలలు పూర్తి కాకుండానే ఏం చేయలేదని ప్రతి పక్ష పార్టీ నాయకులు విమర్శిస్తున్నారని, గత ప్రభుత్వ పాలనలోనే ఆత్మహత్యలు జరిగాయని, కాంగ్రెస్ వచ్చింది కాబట్టే కరెంటు, నీళ్లు వచ్చాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారని, మంచి పరిపాలన కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామని, ఆడబిడ్డలు, రైతన్నల ముఖాల్లో ఆనందం చూడలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

**ఎల్ఆర్ఎస్ అమలుకు వేగంగా అడుగులు..**

కాగా లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) అమలుకు సంబంధించి అడుగులు వేగంగా పడుతున్నాయి. గత నాలుగేళ్లుగా లక్షల సంఖ్యలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులకు ప్రభుత్వం భావిస్తున్నట్లుగా మూడు నెలల్లో మోక్షం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. పెండింగ్ దరఖాస్తుల సమస్య పరిష్కారంపై ఇరవై రోజుల వ్యవధిలోనే అటు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అధికారులతో సమీక్ష చేయడం, తాజాగా రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్లతో సమీక్ష నిర్వహించడాన్ని బట్టి ఈ అంశానికి ప్రభుత్వం ఎంత ప్రాధాన్యం ఇస్తుందన్నది స్పష్టం చేస్తోంది. మూడు నెల ల్లోగా ఎల్ఆర్ఎస్ సమస్యకు పరిష్కారం చూపాలని భావిస్తున్న ప్రభుత్వం.. ఆ దిశగా క్షేత్రస్థాయి ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేసింది.

**రూ.10 వేల కోట్ల ఆదాయం..**

ఈ ప్రక్రియ పూర్తయితే ప్రభుత్వానికి తక్షణం ఆదాయం సమకూరే అవకాశం ఉంది. సుమారు రూ.10 వేల కోట్ల దాకా ఖజానాకు జమ అవుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో మునిసిపల్ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు ఎలాంటి న్యాయపరమైన చిక్కుల్లేవని స్పష్టమైంది. సుప్రీంకోర్టు, హైకోర్టు నుంచి ఈ ప్రక్రియపై ఎలాంటి స్టేలు లేవని వెల్లడైంది. దీంతో ఈ అంశంపై కింది స్థాయి అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారులు, ఈ ప్రక్రియతో సంబంధం ఉన్న క్షేత్రస్థాయి సిబ్బందికి ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలిచ్చింది. పెండింగ్లో ఉన్న దరఖాస్తుల పరిశీలన ప్రారంభించి.. నిబంధనల ప్రకారం ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా కార్యాచరణ చేపట్టాలని నిర్దేశించింది.

**నాలుగేళ్ల నిరీక్షణకు తెర..**

ఎల్ఆర్ఎస్ పథకం కింద ప్లాట్లు, లేఅవుట్ల క్రమబద్ధీకరణ కోసం నాటి ప్రభుత్వం 2020 ఆగస్టు 31 నుంచి అక్టోబరు 31 వరకు రెండు నెలలపాటు దరఖాస్తులను స్వీకరించింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని పంచాయతీలు, మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల నుంచి దాదాపు 25.70 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. హెచ్ఎండీఏ పరిధిలో 3.58 లక్షల దరఖాస్తులు, జీహెచ్ఎంసీ పరిధిలో 1.06 లక్షలు, మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీల నుంచి 13.69 లక్షలు, గ్రామ పంచాయతీల నుంచి 6 లక్షల దరఖాస్తులు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల నుంచి 1.35 లక్షల దాకా దరఖాస్తులు అందాయి. ఇందుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబరు 131 ప్రకారం ప్లాట్ యజమాని వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకుంటే రూ.1000 ఫీజు చెల్లించాలని, లేఅవుట్ డెవలపర్ దరఖాస్తు చేస్తే (ఎన్ని ప్లాట్లు ఉన్నా) రూ.10 వేలు ఫీజుగా చెల్లించాలని నిర్ణయించింది. అయితే దీనిని సవాలు చేస్తూ జువ్వాడి సాగర్రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కానీ, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై హైకోర్టు నుంచి గానీ, సుప్రీంకోర్టు నుంచి గానీ ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ప్రభుత్వానికి రాకపోవడంతో పురపాలక శాఖ 2023 మే 20న (లెటర్ నంబరు 14148/పీఎల్జీ.111/2020) ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని సూచించింది.

# కిడ్నాప్ అయిన పాప సురక్షితం..
## పోలీసుల అదుపులో కిడ్నాపర్..



**హైదరాబాద్ ఆగస్టు 4 (నినాదం న్యూస్):** అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం సాయంత్రం కిడ్నాప్కు గురైన బాలిక ప్రగతి (6) ఆచూకీ లభ్యమైంది. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం ఇనుమూల్ స్వ గ్రామంలో కిడ్నాపర్ను పోలీసులు అదుపులోకి తీసుకొని హైదరాబాద్కు తరలించారు. హైదరాబాద్, అబిడ్స్ కట్టెల మండిలో కిడ్నాప్కు గురైన బాలిక.. కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యక్షమైంది. బాలికను అబిడ్స్ పోలీస్ స్టేషన్కు తీసుకువస్తున్నారు. కాగా అబిడ్స్ పీఎస్ పరిధిలో మైనర్ బాలిక కిడ్నాప్ కలకలం రేపింది. గాంధీ భవన్, కట్టెలమండికి చెందిన ఆరేళ్ల బాలికను కిడ్నాప్ చేశారు. అగంతకుడు చాక్లేట్ ఇస్తామని చెప్పి పాపను కిడ్నాప్ చేశాడు. సీసీ టీవీ కెమెరాలో కిడ్నాప్ దృశ్యాలు రికార్డు అయ్యాయి. కిడ్నాప్తో చిన్నారి కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళనకు గురయి.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. కిడ్నాప్ కేసు నమోదు చేసి.. ఐదు బృందాలుగా బాలిక కోసం గాలించారు. ఆదివారం ఉదయం కిడ్నాప్ను పోలీసులు చేధించారు. వివరాల్లోకి వెళితే.. బేగంబజార్ ఛత్రి ప్రాంతానికి చెందిన ప్రియాంక అనే మహిళ తన సోదరుడు కుమార్తె ప్రగతి( 6) తో కలిసి శనివారం సాయంత్రం తన తల్లి ఉంటున్న కట్టెల మండికి వచ్చింది. బాలిక ప్రగతితో ఆమె సోదరి కుమారుడు హృతిక్తో కలిసి ఇంటి సమీపంలో ముత్యాలమ్మ ఆలయం వద్ద అడుకోడానికి వెళ్లారు. కొద్దిసేపటి తర్వాత హృతిక్ ఒక్కడే ఇంటికి వచ్చాడు. బాలిక ప్రగతి రాకపోవడంతో కుటుంబసభ్యులు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో వెతికారు. అయినా బాలిక కనిపించలేదు. దీంతో ఆందోళన చెందిన వారు అబిడ్స్ పోలీసులకు పిర్యాదు చేశారు. కిడ్నాప్ కేసుగా నమోదు చేసుకున్న పోలీసులు.. బాలిక ఆడుకున్న ప్రాంతంలో ఉన్న సీసీటీవీ ఫుటేజ్ను పరిశీలించారు. ఆగంతకుడు బాలికను ఆటోలో ఎక్కించుకొని వెళ్తున్న దృశ్యాలు కనిపించాయి. దీంతో అబిడ్స్ పోలీసులు ఐదు బృందాలుగా విడిపోయి.. సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేశారు.

# విద్యార్థులకు కారం బువ్వ..
## ప్రభుత్వంపై మండిపడ్డ హరీశ్రావు



**నిజామాబాద్ జిల్లా ,ఆగస్టు 4 (నినాదం న్యూస్):** బడీడు పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు విద్యాబుద్ధులు నేర్పేందుకు ఎంతో గొప్ప ఆలోచనతో తీసుకువచ్చిందే మధ్యాహ్న భోజన పథకం. కాంగ్రెస్ పాలనలో విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం సైతం సక్రమంగా అందని పరిస్థితి నెలకొన్నది. పౌష్టికాహారంతో విద్యార్థుల కడుపులు నింపాల్సింది పోయింది.. కారం నూనె మెతుకులు తినాల్సిన పరిస్థితి ఎదురవుతున్నది. ఈ ఘటనలో నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చోటు చేసుకున్నది. ఓ వైపు కూరగాయల ధరల పెరుగుదల.. మరో వైపు మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బిల్లులు రాకపోవడంతో కుక్ కమ్ హెల్పర్లు ఇబ్బందులుపడుతున్నారు. ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు స్పందించారు. సరైన భోజనం లేక ఆకలితో ఉన్న విద్యార్థులు కారం, నూనెతో అన్నం కలుపుకుని కడుపు నింపుకున్నారని.. ప్రభుత్వం భావిభారత పౌరులతో ఇంత బాధ్యతారహితంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం కోసం అందించే సిఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అటకెక్కించిన ప్రభుత్వం.. ఇప్పుడు మధ్యాహ్న భోజనం అందించడంలో తీవ్రంగా విఫలమైందని మండిపడ్డారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని.. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి భోజన సామగ్రి బిల్లులు, కుక్ కమ్ హెల్పర్ల వేతనాలు పెండింగ్ ఉండడంతో విద్యార్థులకు సరైన భోజనం అందడం లేదంటూ మండిపడ్డారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంటనే స్పందించి మధ్యాహ్న భోజనం పథకం పెండింగ్ బిల్లులు, కార్మికుల జీతాలు చెల్లించి.. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కడుపు నింపాలని కోరారు.

# నాగార్జున సాగర్కు పోటెత్తుతున్న వరద..
## రేపు గేట్లు ఎత్తనున్న అధికారులు



**నల్గొండ, ఆగస్టు 4 (నినాదం న్యూస్):** నల్గొండలోని నాగార్జున సాగర్ డ్యామ్కు వరద పోటెత్తుతున్నది. ఎగువ ప్రాంతాల నుంచి వరద ఇంకా కొనసాగుతుండడంతో డ్యామ్ నిండుకుండలా మారుతున్నది. ప్రస్తుతం డ్యామ్ శ్రీశైలం జలాశయం నుంచి సాగర్కు 5లక్షల క్యూసెక్కులకుపైగా వరద వస్తున్నది. సాగర్ నీటి నిల్వ సామర్థ్యం 312.505 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 266.358 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం నీటిమట్టం 573.90కు చేరింది. వరద కొనసాగుతుండడంతో ఉదయం వరకు డ్యామ్ పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో అధికారులు డ్యామ్ గేట్లు ఎత్తేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం ఉదయం 8 గంటల వరకు గేట్లు ఎత్తనున్నట్లు అధికారులు తెలిపారు. దాదాపు 2లక్షల క్యూసెక్కులను దిగువకు వదలనున్నారు. ముందుగా కొంత మేర క్రస్ట్ గేట్లు పైకి ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయనున్నారు.

# రాహుల్ని అరెస్ట్ చేస్తే దమ్ముందా..
## బీజేపీకి సవాల్ విసిరిన కాంగ్రెస్ నేత



**ఢిల్లీ, ఆగస్టు 4 (నినాదం న్యూస్):** : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఈడీ టార్గెట్ చేసిందని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్న వేళ.. కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు బీజేపీకి సవాల్ విసిరారు. ఆ పార్టీ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ ఆదివారం ఢిల్లీలో మాట్లాడుతూ.. రాహుల్ని ఈడీ అధికారులు అరెస్ట్ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.ఆయన్ని అరెస్ట్ చేసే దమ్ముందా అంటూ సవాల్ విసిరారు. అరెస్ట్ చేస్తే బీజేపీ శవపేటికకు అరెస్టే చివరి మేకు అవుతుందని హెచ్చరించారు. పార్లమెంటులో చక్రవ్యూహ ప్రసంగం తరువాత దర్యాప్తు సంస్థలు రాహుల్పై నిఘా పెట్టాయని ఆయన ఆరోపించారు.

**రాహుల్ ఏమన్నారంటే..**

ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ తనపై దాడులు చేసేందుకు సిద్ధమవుతోందని లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. లోక్సభలో 'చక్రవ్యూహం' అంటూ తాను చేసిన ప్రసంగం కేంద్ర ప్రభుత్వ పెద్దలకు నచ్చలేదన్నారు. ఆ ప్రసంగం నేపథ్యంలో త్వరలోనే తనపై ఈడీ దాడులకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని తెలిపారు.'ఆ ఇద్దరిలో' ఒకరికి తన చక్రవ్యూహం ప్రసంగం నచ్చలేదని తెలుస్తోందని, అందువల్లే తనపై దాడులకు సిద్ధమవుతున్నట్లు ఈడీలో పనిచేస్తున్న కొంతమంది తెలిపారని రాహుల్ పేర్కొన్నారు. 'ఈ దాడుల కోసం ఎదురుచూస్తున్నా. చాయ్, బిస్కట్లు సిద్ధంగా ఉంచండి' అని ఈడీ డైరెక్టరేట్ ఖాతాను ట్యాగ్ చేస్తూ రాహుల్ గాంధీ శుక్రవారం తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు

## రైతులతో కలిసి నాట్లేసిన కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు



**మెదక్, ఆగస్టు 4 (నినాదం న్యూస్):** ఆయన కలెక్టర్. ఎప్పుడు ప్రజాక్షేత్రంలో బిజీబిజీగా గడిపే అధికారి. పనులను పక్కనపెట్టి సెలవు రోజైన ఆదివారం పొలంబాట పట్టారు. భార్యతో కలిసి సాధారణ వ్యవసాయ కూలిల్లా మారి పొలంలో నాట్లు వేశారు. ఆ అధికారి ఎవరో మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్. తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి క్యాంప్ ఆఫీస్ను ఆనుకొని ఉన్న ఔరంగాబాద్ గొల్ల నారాయణ అనే రైతు పొలం కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు రైతులతో కలిసి వరి నాట్లువేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు సుమారుగా 70వేల రైతులకు రూ.447 కోట్ల రైతు రుణమాఫీ నిధులు ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు.

లాభదాయక సాగు చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని.. అందుకు తోడ్పాటు అందించేందుకే పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిందని రైతులకు వివరించారు. నారు మడి నుంచి పంట అమ్మకం వరకు ప్రతి దశలో రైతుకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు, సూచనలు అందజేసి రైతు లాభదాయక సాగు చేసే దిశగా అధికారులు పని చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దంపతులు వరినాట్లు వేస్తున్న రైతుల పొలాలను పరిశీలించారు. సాగు పద్ధతులను, పంటలో వచ్చే లాభం, సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు, తదితర అంశాలపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు

## గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**బెల్లంపల్లి ఆగస్టు 4 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని నెన్నెల మండలం పెద్దలంబాడి తండా గ్రామ శివారులో ప్రభుత్వ నిషేధిత గుడుంబా తరలిస్తున్న ధరావత్ తరుణ్ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు నెన్నెల ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.నిందితుడు10లీటర్ల గుడుంబా తయారు చేసి తన హీరో స్పెండర్ ప్లస్ మోటర్ సైకిల్ పై అమ్మడానికి తీసుకువెళ్తున్న క్రమంలో విశ్వసనీయ సమాచారం మేరకు నిందితుని అరెస్టు చేసి గుడుంబా స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఎవరైనా సరే గ్రామాలలో నిషేధిత గుడుంబా తయారుచేసినా, అమ్మినా చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు.

## గంజాయి అమ్ముతున్న ఇద్దరు యువకుల అరెస్టు



**బెల్లంపల్లి ఆగస్టు 4 (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలో గల బట్వాన్ పల్లి గ్రామ సమీపంలో గంజాయి అమ్మడానికి ప్రయత్నిస్తున్న బొగ్గుల సంపత్,పోలవేని గణేష్ అనే ఇద్దరు యువకులను అరెస్టు చేసినట్లు బెల్లంపల్లి ఎసిపి ఎ రవికుమార్ తెలిపారు.ఆదివారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం గ్రామ సమీపంలో ఇద్దరు యువకులు అదే గ్రామానికి చెందిన అభి అనే వ్యక్తి వద్ద సంపత్ 8గంజాయి ప్యాకెట్లు,గణేష్ 15గంజాయి ప్యాకెట్లను 300 రూపాయల చొప్పున కొనుగోలు చేసి వారు తాగడానికి కొన్ని ప్యాకెట్లు వారి వద్ద ఉంచుకొని,మరికొన్ని ప్యాకెట్లను అధిక ధరలకు గ్రామ సమీపంలో అమ్మడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో అటుగా వెళ్లిన తమ పోలీసు సిబ్బందిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని పట్టుకుని విచారించగా వారు తమ వద్ద ఉన్న గంజాయి ప్యాకెట్లను అప్పగించినట్లు ఎసిపి తెలిపారు.వారి వద్ద లభించిన గంజాయి ప్యాకెట్లు సుమారు 90గ్రాములు ఉంటుందని,దాని విలువ 2250 రూపాయలు ఉంటుందని తెలిపారు.ఈ మేరకు ఆ ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. గంజాయి రవాణా,వినియోగం గురించి ఎలాంటి సమాచారమైనా స్థానిక పోలీసులకు తెలియజేయాలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎసిపి తెలిపారు.గంజాయి నిర్మూలన,గంజాయి రహిత సమాజానికై ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దీన్,ఎస్ఐ,సిబ్బంది పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన సంబరాలు




**కాగజ్ నగర్ ఆగస్టు 4 (నినాదం న్యూస్):** కొమురం భీం జిల్లా కాగజ్‌నగర్ రాజీవ్‌గాంధీ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్ వరకు ఆదివారం ర్యాలీగా నినాదాలు చేస్తూ సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి శ్రీ మందకృష్ణ మాదిగ ఫోటోకి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ,. భారతదేశ స్వతంత్ర లో అడుగు పెట్టనున్న మాదిగ, ఉప కులాలు భారతదేశంలో స్వతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు మాదిగ ,మాదిగ ఉపకులాకు జరిగిన అన్యాయాన్ని, కళ్ళకు కట్టినట్టు, తమ వాదన వినిపించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు ప్రత్యేక మాదిగల తరపునుండి కృతజ్ఞతలు తెలిపారు. మూడు దశాబ్దాల కాలంలో శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తెలుగు రాష్ట్రాలే కాకుండా, దేశవ్యాప్తంగా ,మాదిగలు చేస్తున్న పోరాటానికి భారత దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో మాదిగ ,మాదిగ ఉప కులాలకు సమన్యాయం జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో శ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో మరెన్నో సామాజిక ఉద్యమాలకి సిద్ధం కావాల్సిన అవసరమే ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు.

## హైకోర్టు జిపి కిరణ్ కుమార్‌కు ఘన సన్మానం...



**బెల్లంపల్లి ఆగస్టు 4 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్‌లో చిదిరాల భావనఋషి విజన్ గ్రూప్స్ అఫ్ ఇన్స్టిట్యూషన్స్,నీలి శ్రీనివాస్ అవర్ డ్రీం ప్రాజెక్ట్స్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పద్మశాలి సంఘం సభ్యులు తెలంగాణ హైకోర్టు గవర్నమెంట్ ప్లీడర్ గా నియమితులైన గడ్డం కిరణ్ కుమార్ ను ఆదివారం ఘనంగా సన్మానించారు.స్నేహితుల దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి ఆట పాటలతో మహిళలు,పురుషులు స్నేహితుల దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆప్కో చైర్మన్ గడ్డం జగన్నాథం, పలువురు న్యాయవాదులు,బెల్లంపల్లి పద్మశాలి కుల బాంధవులు గుండేటి సతీష్,చీద్రాల ఉమా ప్రసాద్,మంచికట్ల రాజు, బంక రమేష్, లయన్ రాజు, సామల శోభారాణి,తాటికొండ రాజ్యలక్ష్మి,మంతెన లత,ఈగ వెంకటస్వామి, కోశాధికారి చీద్రాల బావనా ఋషి,కుడికాల పాపయ్య,సిలివేరి నర్సింగ్, వడ్నాల రాజేషం,గుండేటి శంకర్,కుమ్మరికుంట ప్రసాద్,ఆడేపు రమేష్, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో సందడే సందడి

## నేటి నుంచి శ్రావణ మాసం


మంథని మహాలక్ష్మి ఆలయం


లక్ష్మీనారాయణ స్వామి

**పెద్దపల్లిప్రతినిధి, ఆగస్టు04(నినాదం) :** ఆషాడానికి తెరపడి నేటి నుంచి శ్రావణ మాసం ఆరంభం కాబోతోంది. పెద్దపల్లి జిల్లాలో సోమవారం నుంచి ఆలయాలు సందడిగా మారనున్నాయి. నెల రోజుల పాటు ఆధ్మాతిక శోభ సంతరించుకోనుంది. భక్తులు నిత్యం ఆలయాలను సందర్శించు పూజలు చేయనున్నారు. జిల్లాలో ప్రత్యేకత గల ఆలయాలుండగా ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు రానున్నారు.

**ప్రత్యేకత గల శివాలయాలు...** శ్రావణ మాసం సోమవారం తో ప్రారంభం కానుండగా తొలిరోజు శివాలయాలు సందడిగా మారనున్నాయి. మంథని పట్టణం తమ్మ చెరువు కట్టలోని భిక్షేశ్వరాలయం పశ్చిమ ముఖంతో ఉండడం ప్రత్యేకత. ఇలాంటి ఆలయాలు దేశంలో రెండు చోట్ల మాత్రమే ఉన్నాయి. మంథని పట్టణంతో పాటు గోదావరి తీరంలో కలిపి ఏడు శివాలయాలున్నాయి ఇందులో గోదావరి తీరంలో గౌతమేశ్వర, రామలింగేశ్వర, సురాభాండేశ్వర, మంథనిలో భిక్షేశ్వర, శీలేశ్వర, సిద్ధేశ్వర, ఓంకారేశ్వరాల యాలున్నాయి. ఒక్కో ఆలయానికి ఒక్కో ప్రత్యేకత ఉంది. పుణ్యస్నానాలకు వచ్చే భక్తులంతా గౌతమేశ్వరున్ని దర్శించుకుంటారు. గౌతముడు తపస్సు చేసిన ప్రాంతంలో వెలసిన శివాలయానికి గౌతమేశ్వరాలయంగా పేరు వచ్చింది. రామగుండం మండలం జనగామలో త్రిలింగ రాజేశ్వర ఆలయం ప్రత్యేకతను సంతరించుకుంది. అలాగే ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్ పల్లి నాగలింగేశ్వర ఆలయం, పెద్దపల్లి పట్టణంలోని మడ్ల రామలింగేశ్వర (శివాలయం) ఆలయాలు శ్రావణమాసంలో సందడిగా మారనున్నాయి.

**మహిమాన్విత మహాలక్ష్మి ఆలయం...** మంథని పట్టణం రావులచెరువు కట్టలోని మహాలక్ష్మి ఆలయం శ్రావణమాసంలో సందడిగా మారనుంది. ప్రతి శుక్రవారం ఇక్కడ కుంకుమ పూజలు నిర్వహిస్తారు. మంథని నియోజకవర్గంతో పాటు ఇతర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉంది. పెద్దపల్లి లక్ష్మీ గణపతి ఆలయంలోనూ శ్రావణ మాసంలో ప్రత్యేక పూజలు జరగనున్నాయి.

**ఎన్నెన్నో ఆలయాలు...** మంథని ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తింపు పొందింది. ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో లక్ష్మినారాయణ. బొక్కలవాగు పక్కన కన్యకాపరమేశ్వరి, బాలికల జూనియర్ కళాశాల పక్కన అయ్యప్ప ఆలయాలున్నాయి. రావుల చెరువు కట్టలో శ్రీకృష్ణ, తమ్మ చెరువు కట్టలో లలితాంభికా, షిరిడిసాయిబాబా, దత్తాత్రేయ, అయ్యప్ప, సరస్వతీదేవి, పలు వీధుల్లో 11 హనుమాన్ ఆలయాలున్నాయి. ప్రత్యేక పూజలు, దైవనామస్మరణంతో నెలరోజులు మంథనిలో ఆధ్యాత్మిక వాతావరణం ఉంటుంది.


మంథని భిక్షేశ్వరాలయం

## క్రెడయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో సీరీస్‌లో మొదటి షో

# ఘన విజయం

- హైటెక్స్‌లో 270 కోట్ల రూపాయలకు పైగా వ్యాపారం
- 'బ్రాండ్ హైదరాబాద్'పై విశ్వాసాన్ని పునరుద్ఘాటించిన షో





**హైదరాబాద్, ఆగస్టు 04, (నినాదం న్యూస్):** భారత దేశంలోని ప్రైవేట్ రియల్ ఎస్టేట్ డెవలపర్ల అగ్ర సంస్థ అయిన కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడయ్), 'క్రెడైబిలిటీ' థీమ్‌తో కూడిన ప్రాపర్టీ షోల శ్రేణిలో మొదటిది ఘన విజయం సాధించింది. హైటెక్స్‌లో జరిగిన క్రెడయ్ ప్రాపర్టీ షో అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఈ కార్యక్రమంలో 30,000 మందికి పైగా సందర్శకులు హాజరయ్యారు. ఈ ప్రదర్శన గణనీయమైన ఆసక్తిని సృష్టించింది. మొత్తంగా 250 కి పైగా లీడ్‌లు మరియు అదనంగా 1,087 AI-ఉత్పత్తి ఆన్‌లైన్ లీడ్‌లు నమోదయ్యాయి. గత రెండు రోజులలో, హాజరైన వారు 212 సైట్లను సందర్శించారు. ఇది వివిధ రకాల ఆస్తులను దర్శించారు. ప్రాపర్టీ షోలో ప్రదర్శించబడిన ఆస్తుల మొత్తం అమ్మకాల విలువ 270 కోట్లకు చేరుకుందని, ఇది రియల్ ఎస్టేట్ రంగంలో బలమైన పెట్టుబడులను నిదర్శనమని నిర్వాహకులు తెలిపారు. ఈ ముగింపు సమావేశంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐయుఎం) డైరెక్టర్ జనరల్ ఎం. దాన కిషోర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ 8.47% వృద్ధి రేటుతో భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఒకటిగా ఉందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎంఏయూడీకి 6000 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారని, ఇది రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన దానికంటే చాలా ఎక్కువ అని ఆయన తెలిపారు. నగరాన్ని డిజిటలైజ్ చేయడం మరియు శీఘ్ర వృద్ధిని సాధించడం ద్వారా నిజమైన గ్లోబల్ సిటీగా మార్చడానికి నగరానికి ఒక సమగ్ర ట్రాన్సిట్ ప్రణాళిక మరియు సాంకేతికతను స్వీకరించడానికి ఇతర చర్యలుతో సహా మౌలిక సదుపాయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను కూడా ఆయన వివరించారు.

అనంతరం ప్రసంగించిన క్రెడయ్, హైదరాబాద్ అధ్యక్షుడు వి. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, నగరంలోని గృహ కొను గోలుదారుల కోసం క్రెడయబిలిటీ ఇతివృత్తంతో కూడిన ప్రాపర్టీ షోల శ్రేణిలో ఇది మొదటిదన్నారు. సభ్య డెవలపర్‌ల నుండి రెరా రిజిస్టర్డ్ ప్రాజెక్ట్‌లను మాత్రమే అనుమతిస్తామనీ, ఇది గృహ కొనుగోలుదారుల విశ్వాసాన్ని పొందడంలో తమకు సహాయ పడుతుందని అన్నారు. ప్రాపర్టీ షో అనేది కేవలం ఆస్తులను అన్వేషించడమే కాకుండా, హైదరాబాద్‌లోని ఆస్తిలో పెట్టుబడి పెట్టడం వల్ల కలిగే ప్రయోజనాలు మరియు వృద్ధి అవకాశాల గురించి కూడా ప్రజలకు తెలియజేసే ఒక ఆదర్శవంతమైన ప్రదేశమని పేర్కొన్నారు. హైదరాబాద్ ప్రస్తుతం ప్రపంచంలోని 65 సంపన్న నగరాల్లో ఒకటిగా నిలిచిందనీ మరియు 10వ వేగం గా అభివృద్ధి చెందుతున్న మిలియనీర్ హాట్‌స్పాట్‌గా ఉందని తెలిపారు. ఇది నగరంలో లగ్జరీ హౌసింగ్ మార్కెట్‌కు డిమాండ్‌ను పెంచుతోందన్నారు. అన్ని ఆదాయ వర్గాలలో నివాస, వాణిజ్య మరియు రిటైల్ ఆస్తులను గ్రహించడంలో హైదరాబాద్ మార్కెట్‌గా అత్యుత్తమంగా పని చేస్తోందని చెప్పారు. కాగా, ప్రభుత్వ 3 రింగ్‌ల నగర నిర్మాణ ప్రణాళిక యొక్క దార్శనికత, రాష్ట్ర వృద్ధికి ఊతమిస్తున్నదనీ, రాష్ట్రాభి వృద్ధికి త్రి-వలయ నమూనాను అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ దార్శనికత ఆర్థిక వృద్ధికి కీలకం కానుందనీ, ఓఆర్ఆర్ వరకు ఉన్న ప్రాంతం, అంటే కోర్ అర్బన్ రీజి యన్ (సీయూఆర్), రాష్ట్ర జనాభాలో 48.6% మందికి నివాసంగా ఉందనీ మరియు రాష్ట్ర వృద్ధికి ప్రధాన కేంద్రంగా ఉందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి రూ. 10,000 కోట్ల బడ్జెట్ కేటాయింపు దోహదపడుతుందన్నారు. ఓఆర్ఆర్ మరియు ఆర్ఆర్ఆర్ మధ్య సబ్-అర్బన్ ప్రాంతాన్ని టైర్ 2 నగరాలు, పట్టణాలు, తయారీ కేంద్రాలు, వ్యవసాయ మరియు విలువ ఆధారిత మండలాలుగా అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రమంతటా సమతుల్య అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఆర్ఆర్ఆర్ కి ఆవల ఉన్న గ్రామీణ ప్రాంతాలు, పౌర సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయబడతాయని అభిప్రాయపడ్డారు. ఈ ప్రణాళికలు, పార్కులు, కమ్యూనిటీ హాళ్లు, పాఠశాలలు వంటి సౌకర్యాలతో ఉపనగరాలను స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడానికి డెవలపర్‌లను ప్రోత్సహిస్తాయన్నారు. స్థానిక పౌర సంస్థలపై ఒత్తిడిని తగ్గిస్తాయనీ మరియు శాటిలైట్ పట్టణాల అభివృద్ధికి దోహదపడతాయని రెడ్డి అన్నారు.

క్రెడయ్ హైదరాబాద్ ఎన్నికైన అధ్యక్షులు ఎన్. జైదీప్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం, క్రెడయ్ ఈ కార్యక్రమాన్ని డెవలపర్‌లు తమ ప్రాజెక్టులను ప్రదర్శిం చడానికి ఒక కీలక వేదికగా అందిస్తూ, పెద్ద ఎత్తున నిర్వహిస్తుందని తెలిపారు. గత మరియు ప్రస్తుత నాయ కుల సమర్థవంతమైన నాయకత్వం మరియు దార్శని కతకు నిదర్శనంగా, నగరం కూడా గణనీయమైన వృద్ధిని సాధించిందన్నారు. స్థిరమైన నిర్మాణంలో హైదరాబాద్ ముందంజలో ఉందన్నారు. క్రెడయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో 2024 స్థిరమైన మరియు పచ్చని హైదరాబాద్ పట్ల తమ అంకితభావాన్ని సూచించే వినూత్న ప్రాజెక్టులు మరియు పద్ధతులను ప్రదర్శిస్తుందని ఆయన అన్నారు. క్రెడయ్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బి. జగన్నాథ రావు మాట్లాడుతూ, "ఆగస్టులో మూడు ప్రధాన ప్రదేశాలలో "క్రెడైబిలిటీ' థీమ్‌తో కూడిన ప్రాపర్టీ షోను ప్రదర్శించడం పట్ల మేము సంతోషిస్తున్నామన్నారు. ఈ ప్రాపర్టీ షో సరైన సమయంలో జరుగుతున్నదనీ మరియు నగరంలోని అత్యంత ప్రతిష్టాత్మక డెవలపర్‌ల నుండి అన్ని రకాల గృహ కొనుగోలుదారులకు అందుబాటులో ఉండేలా అన్ని రకాల గృహాలను ప్రదర్శిస్తుందన్నారు. సందర్శకులు ప్రాపర్టీ షోకి వచ్చి నగరంలోని అత్యుత్తమ ఆస్తులను అన్వేషించాలని స్వాగతిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం 2050కి స్పష్టమైన దార్శనికతను కలిగి ఉందనీ, ఇది రాష్ట్రాన్ని తదుపరి వృద్ధి దశకు తీసుకెళుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఓఆర్ఆర్ వరకు ఉన్న కోర్ అర్బన్ రీజియన్ ఈ వృద్ధిని నడిపించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రాపర్టీ షోకి వచ్చిన అద్భుతమైన స్పందనతో ఈ విషయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు.




## హైకోర్టు జిపి గడ్డం కిరణ్ కుమార్‌కు ఆత్మీయ సన్మానం



**బెల్లంపల్లి ఆగస్టు 4 (నినాదం న్యూస్):** చీద్రాల భావన ఋషి విజన్ గ్రూప్స్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ లో హైకోర్టు జిపిగా నియమితులైన గడ్డం కిరణ్ కుమార్ కు ఆదివారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను శాలువతో సన్మానించి, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిప్ప మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కౌన్సిలర్ నీలి కృష్ణ, నాయకులు ఎలిగేటి శ్రీనివాస్, బార్ అసోసియేషన్ సభ్యులు పసుల సురేష్, బాల కృష్ణ, సబ్బని సాయి, చుంచు శరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దళిత రత్న కుంభాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తాం..

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** ప్రజావాణి ద్వారా పరిష్కరించడానికి అవకాశం ఉన్న ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చూపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం సచివాలయంలో ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డితో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజావాణి పనితీరుపై ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ విధానాల్లో ఏవైనా మార్పులు చేయాలని ప్రజావాణి అధికారులు భావిస్తే వాటిని రాతపూర్వకంగా ప్రభుత్వానికి నివేదించాలని పేర్కొన్నారు. ఇందులో సాధ్యాసాధ్యాలను ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలిపారు. ప్రజావాణికి వస్తున్న ఫిర్యాదులు, అవి పరిష్కరిస్తున్న తీరును డిప్యూటీ సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు, వివిధ ప్రభుత్వ శాఖల వారీగా వచ్చిన ఫిర్యాదుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం సందర్భంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు స్పందిస్తున్న తీరును అధికారులను విచారించారు. ఫిర్యాదు గారు తన సమస్య పరిష్కారం ఎంతవరకు వచ్చిందో తెలుసుకునేందుకు ఏ రకమైన వ్యవస్థ ప్రజావాణిలో ఉన్న అంశంపై డిప్యూటీ సీఎం ఆరా తీశారు. ఫిర్యాదు మొదట దరఖాస్తు చేసుకున్న సందర్భంలో ఎస్ఎంఎస్ పంపిస్తామని, సమస్య పరిష్కారం అయిన తర్వాత చివరగా మరొక ఎస్ఎంఎస్ మొబైల్ కు పంపిస్తామని ప్రజావాణి నోడల్ అధికారి దివ్య దేవరాజన్ సమావేశంలో వివరించారు. ఫిర్యాదు పరిష్కారం ఏ దశకు చేరిందనే అంశం తెలుసుకునే వ్యవస్థ ప్రస్తుతం లేదని ఆ సౌకర్యాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, ధరణికి సంబంధించిన ఫిర్యాదులు పెద్ద సంఖ్యలో వస్తున్నట్టు నోడల్ అధికారి దివ్య దేవరాజన్ సమావేశంలో వివరించగా.. రేషన్ కార్డులకు సంబంధించి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. త్వరలో నిర్ణయం తీసుకొని కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. రేషన్ తీసుకునేందుకు, సంక్షేమ పథకాలు పొందేందుకు వేరువేరుగా గుర్తింపు కార్డులు ఇవ్వాలనే అంశంపై ప్రభుత్వంలో చర్చ జరుగుతుందని త్వరలోనే నిర్ణయం జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. కొత్త పెన్షన్లను సైతం త్వరలో మంజూరు చేసే అవకాశం ఉందని చెప్పారు. మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు ఇస్తే ప్రయోజనం లేదు వారికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉంది, అందుకు అవసరమైతే ఆర్థిక సాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. అన్ని ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ డెస్క్ లను బలోపేతం చేసేలా చర్యలు చేపడితే సీఎంఆర్ఎఫ్ కు సంబంధించి ఫిర్యాదులు తగ్గిపోతాయని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. జీరో విద్యుత్ బిల్లు దరఖాస్తులు తీసుకునే మండల స్థాయి సిబ్బందికి శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని డిప్యూటీ సీఎం అధికారులకు తెలిపారు. ప్రజావాణి విభాగంలో పనిచేసేందుకు పూర్తిస్థాయి సిబ్బందిని కేటాయించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని నోడల్ అధికారి దివ్య కోరగా డిప్యూటీ సీఎం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## విషాదంగా మారిన విహారయాత్ర.. రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**హైదరాబాద్,(నినాదం న్యూస్):** విహారయాత్ర కాస్తా విషాదంగా మారింది. విహారయాత్రకు వెళ్లి ఎంజాయ్ చేద్దామని వెళ్లిన యువకులు శవాలుగా తిరిగొచ్చారు. రోడ్డు ప్రమాదంలో ముగ్గురు స్నేహితులు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. ఈ మధ్యనే శ్రీశైలం జలాశయం గేట్లు అధికారులు తెరిసిన విషయం తెలిసిందే.. అది చూసేందుకు ఎక్కడెక్కడో పర్యాటకులు తరలివస్తున్నారు. గత నాలుగురోజులుగా పర్యాటకుల తాకిడి ఎక్కువైంది. ఇదే క్రమంలో.. తాము కూడా ఆ అందాలను చూసేందుకని వెళ్లారు. కానీ.. మళ్లీ తిరగ రాలేదు. ఈరోజు ఆదివారం కావడంతో పర్యాటకుల సందర్శన మరింత ఎక్కువైంది. దీంతో.. ఎక్కడికక్కడా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఇదిలా ఉంటే.. శ్రీశైలం వెళ్లడం వరకైతే బాగానే వెళ్లారు. అక్కడ కృష్ణమ్మ పరవళ్లు చూసి ఎంజాయ్ చేసిన స్నేహితులు, తిరిగి పయనమయ్యారు. అయితే.. ఈ క్రమంలో రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. నాగర్ కర్నూల్ జిల్లా మన్ననూరు సమీపంలో అదుపుతప్పిన కారు చెట్టుకు ఢీకొనడంతో ముగ్గురు మృతి చెందారు.

ఈ ప్రమాదంలో మృతి చెందిన వారిలో మచ్చ బొల్లారంకి చెందిన కన్నయ్య (22) ఉన్నాడు. మరో ఇద్దరు కొంపల్లికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. కన్నయ్య అనే వ్యక్తి కారులోనే విహారయాత్రకు వెళ్లినట్లు గుర్తించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## స్కూటీ, ఆర్టీసీ బస్సు ఢీ.. తల్లీ కొడుకు మృతి

**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** రోడ్డు ప్రమాదాలతో రోడ్డు నెత్తురోడుతున్నాయి. దాదాపుగా ప్రతిరోజు ఎక్కడో ఒకచోట రహదారులపై ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎక్కువగా మలుపుల దగ్గర రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎంతోమంది ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రమాదాల సంఖ్య ఎక్కువగా కనిపిస్తుంది. మితిమీరిన వేగంతో వాహనాలు నడపడమే రోడ్డు ప్రమాదాలకు కారణం అంటున్నారు నిపుణులు. వాహనం స్పీడ్ ఎక్కువైతే, ఏదైనా అడ్డం వచ్చి బ్రేక్ వేస్తే పరిస్థితి ఉల్టాపల్టా అవుతుంది. స్పీడ్ కారణంగా సదరు వాహనం బ్యాలెన్స్ తప్పుతుంది. దీంతో సహజంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండలం రంగాపూర్ శివారు దర్గా రోడ్డు మూల మలుపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూటీపై వెళుతున్న మహిళ, ఇద్దరు బాలురకు తీవ్ర గాయాలై సంఘటన స్థలంలోని మృతి చెందారు. వీరు చంద్రయాన్ గుట్ట వాసులుగా గుర్తించారు. వీరిలో హజరత్ బేగం (35), అబ్దుల్ రహమాన్ (12) సంఘటన స్థలంలోని మృతి చెందినట్లు సానికులు తెలిపారు. రహీం (9) పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిపారు. రంగాపురం గ్రామ మూలమలుపు వద్ద స్కూటీ పై ప్రయాణిస్తున్న హజరత్ బేగం వాహనాన్ని ఓవర్టేక్ చేయబోయి వేగంగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించినట్టు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు.. సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రెనే హాస్పిటల్‌లో ఉచిత ఆర్థో వైద్యశిబిరం విజయవంతం

- ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి తద్వారా అర్హులైన పేదలకు ఉచితంగా సర్జరీలు నిర్వహిస్తాం
- రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రో.డా.బంగారి స్వామి




**కరీంనగర్, ఆగస్టు 4(నినాదం న్యూస్ )** నేషనల్ బోన్ అండ్ జాయింట్స్ డే ను పురస్కరించుకొని నేడు స్థానిక రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రో.డా.బంగారి స్వామి ఆధ్వర్యంలో ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ శిబిరంలో ఉచిత కన్సల్టేషన్ ఉచిత ఎక్సరే పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రో. డా. బంగారి స్వామి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి తద్వారా అర్హులైన పేదలకు ఉచితంగా సర్జరీలు నిర్వహిస్తామని తెలిపారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, కనీస వ్యాయామం, ముఖ్యంగా ప్రతి ఒక్కరూ సూర్యరశ్మి తగిలేలా వ్యాయామం చేయాలని తద్వారా ఎముకలకు అవసరమైన డి విటమిన్ పెరుగుతుందని అన్నారు.రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి రెనే హాస్పిటల్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం తమవంతు కృషి చేస్తామని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం లో సుమారు 110 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెనే ఆర్థోపెడిక్ డిపార్ట్మెంట్ వైద్యులు డా.నవ్య, డా.వేద విహార్, క్యాంప్ కోఆర్డినేటర్ మొహమ్మద్ మోసిన్, హాస్పిటల్ జనరల్ మేనేజర్ అరవింద్ రావు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నేతల విమర్శలు పట్టించుకోను..

- నా జీవితం తెరిచిన పుస్తకం
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- 58 లక్షల 20 వేల 500 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**జగిత్యాల, ఆగష్టు 04 (నినాదం న్యూస్):** పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 247 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 58 లక్షల 20 వేల 500 రూపాయల విలువగల చెక్కులను,57 మందికి కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 57 లక్షల 6వేల రూపాయల విలువ గల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగిందన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని ప్రజలకు అనునిత్యం సేవ చేస్తానని అన్నారు.ప్రతి పక్ష నాయకులు ఎన్ని విమర్శ చేసిన పట్టించుకునే అవసరం లేదని, నా జీవితం తెరిచిన పుస్తకం అని వెల్లడించారు.కాంగ్రెస్ హయాంలో రేవంత్ రెడ్డీ నాయకత్వంలో సంక్షేమ,అభివృద్ధి పథకాలు అమలు చేస్తామని, రెట్టింపు నిదులు తీసుకువస్తాని అన్నారు.ఇండ్లు లేని నిరుపేదలకు సైతం డబల్ బెడ్ రూం ఇండ్ల ఇందిరమ్మ ఇండ్ల పథకం మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.దేశ చరిత్ర లోనే రైతులను అప్పుల భాద నుండి విముక్తి కోసం ఏక కాలంలో 31 వేల కోట్ల తో ఒక్కో రైతు కుటుంబానికి 2 లక్షల రైతు రుణ మాఫీ చేయటం ఒక సువర్ణ అధ్యాయం అని అన్నారు.బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి, ప్రాజెక్ట్ లకు,సంక్షేమ పథకాలకు పెద్దపీట వేశారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతుందని,ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తామని అన్నారు.తెలంగాణ రాష్ట్రం లోనే సిఎం సహాయ నిధి చెక్కులను అత్యధికంగా జగిత్యాలలో పంపిణీ చేశామని, నాయకులు, కార్యకర్తలు సహకారం తో సాధ్యం అయింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువ నేత రాకతో ఉప్పొంగిన అభిమానం

**ప్రణవ్ బాబుకు ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టిన కాంగ్రెస్ నేతలు.**



**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం న్యూస్) :** అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల బాబుకు ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టిన స్థానిక కాంగ్రెస్ నేత గడ్డం దీక్షిత్ కౌన్సిలర్ దిడ్డి రాము. ఆదివారం జమ్మికుంట కూరగాయల మార్కెట్ ను సందర్శించడానికి వచ్చిన ప్రణవ్ బాబును స్థానిక నాయకులు స్వాగతం పలికారు. అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రణవ్ బాబాకు కౌన్సిలర్ దిడ్డి రాము కాంగ్రెస్ నాయకుడు గడ్డం దీక్షిత్ ఫ్రెండ్షిప్ బ్యాండ్ ను ప్రణవ్ చేతికి కట్టారు. అనంతరం వారికి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ అందరు కూడా ఇలాగే సంతోషంగా ఉండాలని మంచి స్నేహితుల వలె కలిసిమెలిసి ఉండి పార్టీ అభివృద్ధికి పాటుపడాలని వారికి సూచించారు. భవిష్యత్తులో ఎలాంటి తారతమ్యాలకు పోకుండా అందరు కూడా సంతోషంగా ఉండాలని మీకు అండగా పార్టీ ప్రభుత్వం మేము ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొన్నగంటి మల్లయ్య దేశిని కోటి శ్రీకాంత్ మద్దమల్ల రవి పర్లపెల్లి నాగరాజు తదితరులు ఉన్నారు.

International Friendship Day

## మధురమైన మైత్రి

నదిలా కొనసాగుతున్న మైత్రి
స్నేహం వెలుగులో వెలుగుతున్న దాత్రి
నిత్య చైతన్యం స్నేహ జీవనం
సెల్ఫిష్ వుండని ఫ్రెండ్షిప్
కష్టాలను దారి చేర్చు జీవత షిప్
ఎల్లలెరుగని కల్లలుండని మైత్రి
మనసును మైమరిపించే మైత్రి
స్నేహ గుణం త్యాగధనం
ఆదర్శం స్నేహానికి ఇంధనం
హృదయ వీణను సవరించు మీట
మిత్రుని కమ్మని పలకరింపు మాట
సంతోష పరిమళాల పువ్వు
స్నేహితుల ఆనందాల నవ్వు
ఆపదల వలలో చిక్కితే
విడిపించే స్నేహం చిట్టెలుక
పరిచయం లేనప్పుడు పరాయే!
పరిచయమైనాక పారిజాతమే!
సృష్టిలో కల కాలం నిలుచుండేది
మధురమైన మధురిమ మైత్రి



(స్నేహితుల దినోత్సవం సందర్భంగా)

- పి.బక్కారెడ్డి
9705315250

Memories

# బహుముఖ ప్రజ్ఞాశాలి చక్రపాణి..

**మన తెలుగు సంస్కృతికి ప్రతీక, భారతీయ సనాతన సంప్రదాయానికి పతాక, చక్రపాణి మానస పుత్రిక, బి.నాగిరెడ్డి పిల్లల పత్రిక చందమామ. దాదాపు ఏడున్నర దశాబ్దాల క్రితం, 1947 జూలై నెలలో తొలిసారిగా 'చందమామ' ఆవిష్కృతం అయింది. చందమామ స్థాపించాలనే ఆలోచన పూర్తిగా చక్రపాణిదే.**

**వాస్తవంగా చక్రపాణి కలంపేరు. ఆయన అసలు పేరు..**

ఆలూరు వెంకట సుబ్బారావు (ఆగష్టు 5, 1908 – సెప్టెంబరు 24, 1975 ). బహుభాషావేత్త, తెలుగు రచయిత, పత్రికా సంపాదకుడు, సినీ నిర్మాత, దర్శకుడు. చందమామ – విజయా కంబైన్స్ నిర్మాణ సంస్థను స్థాపించిన వారిలో ఒకరు. చక్రపాణి గుంటూరు జిల్లా తెనాలిలో 1908, ఆగష్టు 5 న ఒక మధ్య తరగతి వ్యవసాయ కుటుంబంలో గురవయ్య, వెంకమ్మ దంపతులకు జన్మించాడు. క్షయ వ్యాధిగ్రస్తుడై 1932 లో మదనపల్లె వెళ్లాల్సి రాగా, ఒక పండితుని సాయంతో బెంగాలీ భాష నేర్చుకున్నాడు. అలా బెంగాలీ నవలలను తెలుగు లోకి అనువదించడం మొదలు పెట్టాడు. ముఖ్యంగా వాగ్దత్త, సుభద, పల్లీయులు, చంద్రనాథ్, దేవదాస్, పరిణీత, నవ విధాన్, బడాదీది, పతివ్రత, హేమాంగిని, నిష్కృతి, మా వారు, వంటి శరత్ రచనలను తెలుగులో అనువదించాడు. రచయితగా, అనువాదకుడిగా పేరు సంపాదించడంతో సినిమా అవకాశాలు వెతుక్కుంటూ

**చక్రపాణి జయంతి (ఆగస్టు 5 )**

రాగా,1940 లో ముంబైలోని ఫేమస్ ఫిలింస్ వారి ధర్మపత్ని కోసం మాటలు వ్రాసాడు. 1945లో బి.ఎన్. రెడ్డి, మూలా నారాయణస్వామి కలిసి వాహినీ సంస్థ బ్యానర్ మీద 'స్వర్గసీమ' నిర్మించగా కోసం చక్రపాణికి సంభాషణల రచన అవకాశం కల్పించారు.




1949 లో చక్రపాణికి బి.నాగిరెడ్డి తో స్నేహం ఏర్పడడం ద్వారా వారు విజయా ప్రొడక్షన్స్ స్థాపించి, తొలి ప్రయత్నంగా 'షావుకారు' (1950) చిత్రాన్ని ఎల్.వి. ప్రసాద్ దర్శకత్వంలో నిర్మించగా, ఈ సినిమాకి

> 1949 లో చక్రపాణికి బి.నాగిరెడ్డి తో స్నేహం ఏర్పడడం ద్వారా వారు విజయా ప్రొడక్షన్స్ స్థాపించి, తొలి ప్రయత్నంగా 'షావుకారు' (1950) చిత్రాన్ని ఎల్.వి. ప్రసాద్ దర్శకత్వంలో నిర్మించగా, ఈ సినిమాకి కథ, సంభాషణలు చక్రపాణి సమకూర్చాడు.

కథ, సంభాషణలు చక్రపాణి సమకూర్చాడు. 1951 లో అఖండ విజయం సాధించిన 'పాతాళ భైరవి' చిత్రాన్ని నిర్మించగా, వాహినీ స్టుడియోలో తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషలలో దాదాపు 35 చలన చిత్రాలను రూపొందించారు. విజయా ప్రొడక్షన్స్ క్రింద మాయాబజార్, గుండమ్మ కథ, మిస్సమ్మ, సి.ఐ.డి. అప్పు చేసి పప్పు కూడు లాంటి గొప్ప సినిమాలు తీశారు. చక్రపాణి , నాగిరెడ్డితో కలసి1947 జూలై లో పిల్లల కోసం చందమామ కథల పుస్తకం ప్రారంభించాడు. చందమామ స్థాపించాలనే ఆలోచన పూర్తిగా చక్రపాణిదే. 1934–1935 లో కొడవటిగంటి



కుటుంబరావుతో కలసి తెనాలిలో యువ మాసపత్రికను ప్రారంభించాడు. 1939 లో సి.పుల్లయ్య ధర్మపత్ని, తర్వాత శ్రీరాజేశ్వరి విలాస్ కాఫీ క్లబ్ చిత్రానికి కథలు చక్రపాణి రాశారు. రచయితగా, నిర్మాతగా, దర్శకుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన చక్రపాణి సెప్టెంబరు 24, 1975 న ఈ లోకాన్ని వదిలి వెళ్లాడు.

- రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# క్యాన్సర్ గురించి అవగాహన అవసరం

**క్షణ క్షణ గ్రసనాసక్తయై విజృంభిస్తున్న క్యాన్సర్ మహమ్మారి ఏటా రూ.41,17,000 కోట్లు హరిస్తూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. మూడింట రెండొంతుల క్యాన్సర్ మరణాలు పేద, మధ్యతరగతి దేశాల్లోనే సంభవిస్తున్నాయి. అందులో ఎక్కువ భాగం ముందుగా గుర్తించి చికిత్స అందించడం ద్వారా నయం చేసే అవకాశం ఉందని డబ్ల్యూహెచ్ఓ వెల్లడించింది. క్యాన్సర్ అనేది ఏ వయస్సు వారి కైనా రావచ్చును. ఆడవారికి మగవారికి కూడ రావచ్చును. శరీరములో నోరు, గొంతు, ఎముకలు, రొమ్ము, చర్మము మున్నగు ఏ భాగానికి అయినా రావచ్చును.**



> క్యాన్సర్ కణం శరీరంలో ఎక్కడుందనే విషయం తెలుసు కోవడం కష్టం. ఏ అవయవానికి సోకిందనే అనుమానం ఉంటే దానికి సంబంధించిన పరీక్షలు వేర్వేరుగా ఉంటాయి. వీటిలో బయాప్సీ, యఫ్‌యన్ఏ టెస్ట్, బ్లడ్ మార్కర్స్, ఎక్స్–రే, సీటీ స్కాన్, యంఆర్ఐ, పీఈటీ స్కాన్ వంటివి అవసరాన్ని బట్టి చేస్తారు. అయితే సర్వైకల్ క్యాన్సర్‌ను పాప్‌స్మియర్ ద్వారా ముందుగా గుర్తించవచ్చు.

సాధారణంగా మన శరీరంలో కణ విభజనలు ఒక క్రమ పద్ధతిలో నియంత్రించ బడతాయి. కొన్ని సందర్భాలలో కణాల పెరుగుదలలో నియంత్రణ లేనందువల్ల కణాలు చాలా వేగంగా అస్తవ్యస్తంగా విభజన చెంది కణ సమూహాలను ఏర్పరుస్తాయి. ఈ కణ సమూహాల ను'కంతి' (టూమర్) అంటారు. అటువంటి కొన్ని ప్రమాదకరమైన వాటిని క్యాన్సర్ అని వ్యవహరిస్తారు. ఈ రకమైన పెరుగుదలకు ఒక స్పష్టమైన విధి ఉండదు. క్యాన్సర్ గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'ఆంకాలజీ' అంటారు. క్యాన్సర్ ప్రపంచం లోనే అత్యంత ఖరీదైన వ్యాధి.

శరీరంలో ఏదైనా అవయవానికి క్యాన్సర్ సోకితే తొలిదశలో లక్షణాలు అంతగా కనిపించవు. వ్యాధి సోకిన అవయవాన్ని బట్టి దీని నిర్ధరణ పరీక్షలు కూడా వేర్వేరుగా ఉంటాయి. కొన్ని రకాల క్యాన్సర్లనూ ఒకే విధమైన పరీక్షతో తెలుసు కోవడం సాధ్యం కాదు. క్యాన్సర్ అంటువ్యాధి కాదు. అలాగే వంశ పారం పర్యంగా వచ్చే అవకాశం కూడా తక్కువే. అయితే, రొమ్ము, థైరాయిడ్, పెద్దపేగు, పాంక్రియాస్ క్యాన్సర్లు జన్యు పరంగా సంక్రమి స్తాయి. కుటుంబంలో ఎవరికైనా ఈ క్యాన్సర్లు వస్తే వచ్చే ప్రమాదం ఉంది. క్యాన్సర్‌ను తొలి దశలో గుర్తించక పోతే ఇతర భాగాలకూ వ్యాపించి, చికిత్సకు సైతం ఏమా త్రం తగ్గుముఖం పట్టవు. కాబట్టి దీనిపై అవగాహనతో ఎదుర్కొవాలి. క్యాన్సర్‌కు కారణాల్లో ఆధునిక జీవన శైలి ప్రధానమైంది. మద్యం, పొగతాగడం, ఆహార పదార్థాల్లో రంగులు వినియోగం, రసాయనాలు వాడటం, హార్మోన్లు అధికంగా వాడటం, అధిక బరువు, కాలుష్యం, క్రిమిసంహారకాలు, చికిత్సలో భాగంగా లేదా ప్రమాద వశాత్తు రేడియేషన్‌కు గురికావడం, తరచూ వేధించే ఇన్ఫెక్షన్లు.. ఇవన్నీ క్యాన్సర్‌కు కారకాలు. కొన్ని రకాల క్యాన్సర్లను రాకుండా వ్యాక్సిన్ వేసుకోవచ్చు. వాటిలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు ప్రధాన కారణం హెచ్‌పీవీ వైరస్. కాబట్టి దీనికి వ్యాక్సిన్ వేసుకుని నివారించ వచ్చు. 9 ఏళ్లు పైబడిన బాలికల నుంచి 40 ఏళ్ల మహిళల వరకు ఈ వ్యాక్సిన్ వేయించు కోవచ్చు. అలాగే అండాశయం, గొంతు క్యాన్సర్ రాకుండా కూడా ఇది అడ్డుకుంటుంది.

క్యాన్సర్ కణం ఒక్కొక్కరిలో ఒక్కోలా ఉంటుంది. క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించడం, దానికి ఇతర అవయవాలకు విస్తరించే గుణం ఉందా అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. సర్జరీ, మందులు, థెరపీలు కూడా దీనిపైనే ఆధారపడి ఉంటాయి. క్యాన్సర్‌ను జయించడం, త్వరగా గుర్తించడంతో పాటు ఆ కణితులు పరిమాణం, దశ, గ్రేడింగ్ కూడా చాలా ముఖ్యం. క్యాన్సర్‌కు వయసుతో సంబంధం లేదు. అన్ని వయసుల వారూ దీని బారిన పడే అవకాశాలు మెండుగా ఉంటాయి. కానీ చిన్నపిల్లల్లో వచ్చే క్యాన్సర్లను చాలా వరకు పూర్తిగా నయం చేయ గలిగినవే. అయితే, వయస్సు పెరిగేకొద్ది క్యాన్సర్ వచ్చే ముప్పు ఎక్కువ. ఈ సమయంలో వచ్చే క్యాన్సర్ల తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుంది.

అందుకే క్యాన్సర్ చికిత్సను కూడా వయస్సును బట్టి నిర్ధరిస్తారు. క్యాన్సర్ కణాలను నిర్వీర్యం చేయడానికి కీమోథెరఫీ, రేడియో థెరఫీలతో పాటు ల్యాప్రోస్కోపిక్ పద్ధతిలో చేసే కీహోల్ సర్జరీలు కూడా నేడు అందుబాటులో ఉన్నాయి. సర్జరీ తర్వాత రేడియో, కీమో, హార్మోన్ థెరఫీ లాంటివి చేసినా, లేక థెరఫీల తర్వాత సర్జరీ చేసినా చికిత్స అంతటితో అయి పోయిందని భావించరాదు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించు కోవాలి.

క్యాన్సర్ కణం శరీరంలో ఎక్కడుందనే విషయం తెలుసు కోవడం కష్టం. ఏ అవయవానికి సోకిందనే అనుమానం ఉంటే దానికి సంబంధించిన పరీక్షలు వేర్వేరుగా ఉంటాయి. వీటిలో బయాప్సీ, యఫ్‌యన్ఏ టెస్ట్, బ్లడ్ మార్కర్స్, ఎక్స్–రే, సీటీ స్కాన్, యంఆర్ఐ, పీఈటీ స్కాన్ వంటివి అవసరాన్ని బట్టి చేస్తారు. అయితే సర్వైకల్ క్యాన్సర్‌ను పాప్‌స్మియర్ ద్వారా ముందుగా గుర్తించవచ్చు.

ప్రభుత్వాలు చర్యలలో భాగంగా పొగాకు వాడకంపై యుద్ధం ప్రకటించడం, సిగరెట్ తయారీ కంపెనీలు వ్యాపార ప్రకటనలు ఇవ్వటాన్ని నిషేధించాయి. అదే విధంగా బీడీ కట్టల మీద పుర్రె గుర్తు ముద్రణతో క్యాన్సర్ భయాన్ని ప్రజలలోకి తీసుకువెళ్ళ గలిగారు. మత్తు పానీయ ప్రకటనల మీద నిషేధం తీసుకు వచ్చారు. మన దేశంలో నోటి క్యాన్సర్ కేసులు అధికంగా నమోదవటానికి కారణం గుట్కా వాడకమే. భారత దేశంలో 80 శాతం మందికి క్యాన్సర్ ముందుగా గుర్తు పట్టలేక పోతున్నారు. క్యాన్సర్ పై అవగాహన పెరగాలి. లేటు వయస్సు వారికి ఎక్కువగా క్యాన్సర్ వస్తున్నది. నేడు లైఫ్ స్టైల్ మారింది. పొగాకు సంబంధిత వస్తువులు వాడటం వల్ల 40శాతం మందికి క్యాన్సర్ వస్తున్నదని తెలుస్తున్నది.

తొలిదశలో వున్న కాన్సర్లలో 70 నుంచి 90 శాతం కేసుల్లో నయం అయ్యే అవకాశం వుంది. క్యాన్సర్ లో 19వ శతాబ్దం చివరిదశలో శస్త్ర చికిత్స ప్రారంభమైంది. అయితే శస్త్ర చికిత్స రానురాను వయస్సు పెరిగిన కొద్దీ తగ్గిపోతున్నది. రేడియేషన్ చికిత్స ఎక్రేను కనుగొన్న 1895 నుండి జరుప బడుతున్నది. వృద్ధుల్లో క్యాన్సర్ జబ్బుకు రేడియేషన్ చికిత్సను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. మందులతో చికిత్స 1950 నుండి ప్రారంభమైంది.

క్యాన్సర్ కష్ట నష్టాల గురించి ప్రజలకు తెలియజేసి అవగాహన కల్పించాలి. వ్యాధిని నయం చేయడానికి శస్త్ర చకిత్స, రేడియేషన్, కీమోథెరపీ అవసరం. ఆరోగ్యపు అలవాట్లను, ఆహారపు అలవాట్లను 30 నుంచి 40 ఏళ్ల వయస్సు నుంచే ప్రారంభించాలి. తొలిదశలోనే గుర్తించి చికిత్స పొందాలి. ధూమపానం, సురాపానం, గుల్కా, జర్దాకిల్లీలు మానాలి. పండ్లు, కూరగాయలు పీచు పదార్థం ఎక్కువగానూ, కొవ్వు తక్కువగానూ వుండే ఆహారాన్ని తీసుకోవాలి. కాన్సరు బారినుండి శరీరాన్ని రక్షించు కోవాలి. దీనికి స్క్రీనింగ్ పరీక్షలు జరపాలి.

- రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

## పరమ పవిత్రం... శ్రావణ మాసం

**చైత్రాది మాస గణనలో శ్రావణం, అయిదవది ఉత్కృష్ట మైనది. విష్ణుమూర్తి జన్మ నక్షత్రం శ్రవణ నక్షత్రం. ఈ నక్షత్ర యుక్త పూర్ణిమ కలది కావటం చేత ఈ మాసానికి శ్రవణము అనే పేరు వచ్చింది. శ్రీకృష్ణ భగవానుడు పుట్టిన మాసమిది హయగ్రీవ ఉత్పత్తి కూడా ఈ మాసంలోనే. గరుడుడు అమృత భాండాన్ని ఈ మాసంలోనే సాధించాడు.**

"వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే, జగత: పితరం వందే పార్వతీ పరమేశ్వరం "అని మహాకవి కాళిదాసు వాగర్థముల జ్ఞానానికై పార్వతీ పరమేశ్వరులను ప్రార్థించాడు. వాగర్థములవలె కూడియున్న పార్వతీ పరమేశ్వరులు జగజ్జననీ జనకులు.

ఈశానాం సర్వ విజ్ఞానం. ఎల్లవిద్యలకు ఈశ్వరుడు పార్వతీ పతియే. అందుకే వేదం 'ప్రథమో దైవ్యో భిషక్' అని స్తుతిస్తున్నది. "అంత్యజో విధిమోనిపివా మూరో?వా, పండితోవా, పంచాక్షరీం జపేన్నిష్టో ముచ్యతే పాప పంజరాత్ " అని శివపురాణం తెలుపుతున్నది. పూజా సంస్కారాలు తెలియని వారునూ, వేదం తెలియని వారైననూ, మూరు?లూ, పండితులూ ఎవరైననూ, ఓం నమఃశివాయ అని పంచాక్షరీ జపం పఠిస్తే, సర్వపాపాలూ, కష్టాలూ, దు:ఖాలూ పటాపంచల వుతాయని శివపురాణం స్పష్టం చేస్తున్నది. "నభోమా సేతుయో మర్త్య: లింగం శైవం సమర్చయేత్, పశ్యేద్యా పూజితం దేవం, సాయుజ్యం సోనిధి గచ్ఛతి". లోకేశ్వరుడు, అభయంకరుడైన శంకరుని శ్రావణమాసం అందునా ప్రత్యేకించి, సోమవారం మహన్యాస పూర్వక రుద్రాభిషేకంతో పూజిస్తే శివసాయుజ్యం పొందగలని పురాణాలు విశదీకరిస్తున్నాయి. న్యాసము అనగా ఐక్యము చేసుకోవడం. పూజకు పూర్వం రుద్రుడిని, లింగంలో నిలుపుకుని, తాను రుద్రుడై, ఆ రుద్రుడిని అభిషే కించాలి. అందులకై మహన్యాస



పూర్వక రుద్రాభిషేకంతో, కనీసం శ్రావణ సోమ వారమైనా శివుని పూజించి, నిరాహారం, ఉపవాసం లేక ఏకభుక్తం చేయాలి. చంద్రమా మనసో జాతః అంటే చంద్రుడు మనస్సుకు కారకుడు. శివుడి తలపైన నెలవంక ఉంటుంది. సోమవారాలు చంద్రునికి సంబంధించిన పాలు, బియ్యం, తెల్లని వస్త్రాలు దానం చేయడం వల్ల చిత్త చాంచల్యం నుంచి బయట పడ గలుగుతారు. మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. బుద్ధిలో విశ్లేణశక్తి పెరుగు తుంది.

ద్వాదశ మాసాల్లో శ్రావణం అత్యంత శ్రేష్ఠమైన పవిత్ర మాసం. వేసవి తాపంతోనున్న జీవకోటికి వర్షాలతో సేద తీరి ప్రాణం లేచి వస్తుంది. పాడి పంటలు, కూరగాయలు సమృద్ధియై పుష్పాలు, వృక్షాలు పచ్చదనంతో కళకళలాడుతూ, వింతశోభలు కూర్చుకుంటాయి.

ఈకాలంలో. పూజాక్రతువులకు, దానధర్మాలకు, దాతలకు, భోక్తలకు అనువైన మాసమిది. సృష్టి, స్థితి, లయకారులైన జగజ్జననీ జనకులు పార్వతీ పరమేశ్వరులు ఈపరమపవిత్ర మాసంలోనే సృష్టికార్యాన్ని ప్రారంభించారని పెద్దల ఉవాచ. మానవ దంపతులుకూడా శ్రావణ మాసాన్ని శుభ దినాలుగా ఎంచుకుంటారు. అంతేగాక శ్రావణ మాసంలో, హిందూ పండుగలు అధికంగా ఉంటాయి. వారానికి ఉన్న ఏడు రోజులలో మాఘ మాసంలో ఆదివారాలు, కార్తీకమాసంలో సోమవారాలు, మార్గశిర మాసంలో లక్ష్మీ వారాలు మహిమాన్వితాలుగా ఉన్నాయి. ఆది, సోమ లక్ష్మీ వారాలు పోతే, ఇక మిగిలిన నాలుగు వారాల్లో మూడు వారాలు ఒక్క శ్రావణ మాసంలోనే మహత్తు కలవిగా ఎంచ బడుతున్నాయి. శ్రావణ మాసంలో శని వారాలు, మంగళ వారాలు, శుక్ర వారాలు ఎక్కువ నియమ నిష్టలను కోరేవిగా ఉన్నాయి. శ్రావణ సోమవారం శివారాధన, శ్రావణ మంగళవారం – గౌరీ పూజ, శుక్రవారం – వరలక్ష్మీ వ్రతం, శనివారం – విష్ణు పూజ, నాగుల చవితి, నాగపంచమి, గరుడ పంచమి, శ్రీకృష్ణ జన్మాష్ఠమి, పుత్రదైకాదశి, ఉపాకర్మ (యజ్ఞోపవీత ధారణం), రాఖీ పండుగ, హయగ్రీవ జయంతి, అజైకాదశి, పొలాల అమావాస్య, మొదలగు పండుగలు ఉండే శ్రావణమాసం లక్ష్మీపార్వతులకేగాక, హిందువులకు అత్యంత ఇష్టదాయకం. ప్రధానంగా ఈ మాసంలో మహిళలకు వరలక్ష్మీ వ్రతం, నూతన వివాహిత యువతులకు మంగళ గౌరీ వ్రతం ఆచరించే సాంప్రదాయం ఉంది. శ్రావణం దేవుడికి, భక్తుడికి అనుసంధానం కావించే మాసం. జలప్రియుడైన గంగాధరునికి దోసెడు నీటితో అభిషేకించి, పిడికెడు భస్మం పూసి, ఒకే ఒక్క మారేడు పత్రం సమర్పించి, కైమోడ్పులిడితే సంతుష్టుడై సర్వ భోగాలను సమకూర్చగలడని ప్రతీతి. బోలా శంకరుడు జల (గంగా) ప్రియుడు. ఈ నెల సోమవారంతో శ్రావణ మాసారంభం కానుండగా, నెలరోజులపాటు వివిధ ఆలయాలలో, శివ పంచాయతనాలలో, ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలు నిర్వ హించ నున్నారు. శివాలయాలలో అనునిత్యం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, సకృతావర్తన రుద్రాభిషేకాలు అష్టోత్తరాలు, లలిత సహస్రనామాలు పారాయణ కార్యక్రమాలను నిర్వహించ నున్నారు. శ్రావణ, భాద్రపద మాసాలు వర్షాకాలం. ఈ కాలంలో వర్షాలు పడతాయి. అన్ని రకాల ఆహార పదార్థాలు తినకుండా జాగ్రత్త వహించాలి. శరీరంలో వేడి పుట్టించే ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి.

- రామ కిష్టయ్య సంగనభట్ల...
9440595494

## భీచ్య నాయక్ పాత్ర చిరస్మరణీయం



**మహేశ్వరం, ఆగస్టు 5 (నినాదం న్యూస్)**

కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం గానుగుమార్ల గ్రామ పంచాయతీ పోచమ్మ గడ్డ తండకు చెందిన గిరిజన నాయకుడు మాజీ వార్డ్ సభ్యులు జే. భీచ్య నాయక్ పాత్ర చిరస్మరణీయమని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్, మైసిగండి గ్రామ మాజీ సర్పంచ్ రామావత్ తులసిరామ్ నాయక్ కొనియాడారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల పోచమ్మ గడ్డ తండా ఆవరణలో భీచ్య నాయక్ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని కుమారులు రాజు నాయక్, ప్రశాంత్ నాయక్ ఆధ్వర్యంలో నాయకుల, బంధువు, మిత్రుల, కుటుం బ సభ్యుల సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భ ముగా ఆయన మాట్లాడుతూ భీచ్య నాయక్ పరిపూర్ణ నాయకుడని ఏ పరిస్థితుల్లోనైనా తన ధైర్య సాహసాన్ని కోలుకోలేదని ఆయన ఏదైనా నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయానికి దృఢంగా నిలబడ్డారన్నారు. నాయక్ పాలనలో సురక్షితం కోసం ప్రజలు భావించారన్నారు. ఆయన ఆశయాల సేవలను గిరిజన సోదరులు రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీక్యా నాయక్, టికులల్, లాక్ పతి నాయక్, మోత్య నాయక్, భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్, శీను నాయక్ పాండు నాయక్, స్థానిక నాయకులు పెద్దలు బంధుమిత్రులు అభిమానులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై వివక్ష తగదు : డిబిఎఫ్



**కొడంగల్ ఆగస్టు 4 నినాదం న్యూస్**

దళితులపట్ల వివక్ష తగదని దళిత బహుజన ఫ్రంట్(డిబిఎఫ్)జిల్లా నాయకులు ఈశ్వర్ అన్నారు. ఆదివారం కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దౌల్తాబాద్ మండలం లోని సుల్తాన్ పూర్ గ్రామ దళితులను కలిసిన ఆయన దళితుల పట్ల గ్రామ ప్రజల అభ్యంతరాలు తెలుకున్నారు. గత కొన్ని రోజుల క్రితం గ్రామంలో జరిగిన పీర్ల పండుగ లో దళితులు డప్పులు కొట్టలేదని, గ్రామంలో గల కిరాణా దుకాణాలలో సామాగ్రి ఇవ్వరాదని గ్రామంలోని దుకాణం యజమానులు తీసుకున్న నిర్ణయం సరికాదన్నారు. గ్రామంలోని దుకాణాలలో దళితులకు సామాగ్రి అమ్మరాదనడం దళితులను సాంఘిక బహిష్కరణ చేసినట్లుగా ఆయన అభిప్రాయపడ్డారు. ఈవిధంగా దళితులను సాంఘిక బహిష్కరణ చేసిన వ్యక్తుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసునమోదు చేయాలని ఇదివరకే దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ, కేసులు నమోదు చేయకుండా పోలీసులు నాన్చబెట్టడం సరికాదన్నారు. కేసులు నమోదు చేయకపోతే జాతీయ స్థాయిలో ఎస్సీ కమిషన్‌లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## కోస్గిలో ఘనంగా స్నేహితుల దినోత్సవం



**కొడంగల్ ఆగస్టు 4 నినాదం న్యూస్**

కోస్గి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ఆదివారం నాడు పిల్లలందరూ స్నేహితుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. స్నేహం చాలా గొప్పదని కులమత ప్రాంత వ్యత్యాసాలు లేకుండా నిస్వార్థ సేవలు అందించేది ఒక స్నేహమేనని గుర్తుచేసుకుంటూ విద్యార్థినీ విద్యార్థులు కల్లాకపటం లేకుండా అందరూ స్నేహితుల దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు అభినందనలు తెలుపుకున్నారు. నవతేజ యాదవ్ హర్షిత్ రెడ్డి, ఆర్యన్ యాదవ్, స్నేహిత అద్వితి, సహస్ర, కీర్తన, మాళవిక, సువసన్, సాత్విక్, విక్షిత, సాయి చైతన్య, శివ ప్రసాద్, రిషి చంద్ర, ధ్రువ కుమార్ రెడ్డి, హర్షిత, ఆదిత్య, అభిలాష్, కార్తికేయ, నిఖిల్,ఎన్టీఆర్ ఫణింద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు న్యాయం

**- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 (నినాదం న్యూస్)**



పదేండ్ల బీఆర్ఎస్ పార్టీ పాలనలో బాధితులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్‌లోని తన నివాసం వద్ద ప్రజలు, కార్యకర్తల నుండి మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ వారి వారి సమస్యల పరిష్కారం కోసం అందించిన వినతులు స్వీకరించారు. అందరి సమస్యలు పరిష్కరిస్తానని మాజీ ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. బహదూర్ పల్లి, గుబురుగుట్ట కాలనీల నుండి ఆయా సంక్షేమ సంఘాల ప్రతినిధులు తమ కాలనీల్లో నెలకొన్న సమస్యలు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సంబంధిత అదికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు కూన శ్రీశైలం గౌడ్‌కు అందజేశారు.





**యువత అథ్లెటిక్స్‌లో భాగస్వాములయ్యేలా**

# నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కృషి చేయాలి

**- ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 4: నినాదం న్యూస్**

యువత అథ్లెటిక్స్‌లో భాగస్వాములయ్యేలా నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కృషి చేయాలని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దూలపల్లిలోని సెంట్ మార్టిన్స్ కళాశాలలో నిర్వహిం చిన నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారినీ సన్మానిస్తూ కార్యక్రమం







నిర్వహించడం సంతోషంగా ఉన్నదని పేర్కొన్నారు. అథ్లెటిక్స్ క్రీడలలో యువత పాల్గొనేలా ప్రోత్సహించేందుకు నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి చేస్తున్న కృషి ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం అథ్లెటిక్స్‌లో జాతీయస్థాయిలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన 150 మంది అథ్లెటిక్స్ కు నగదు ప్రోత్సాహకం అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ప్రభు కుమార్, కోశాధికారి డి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణంరాజుకు అభినంధనల వెల్లువ



**కొడంగల్ ఆగస్టు 4 నినాదం న్యూస్**

యూత్ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ గా ఇటీవల నియమితులైన కాంగ్రెస్ నాయకుడు కృష్ణంరాజుకు పలువురు అభినందనలు తెలిపారు. ఇప్పటికే పలువురు కృష్ణంరాజు ఇంటికి చేరుకుని పూల దండలతో, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఆదివారం కొడంగల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు రెడ్డి శ్రీనివాస్, సతీష్ రెడ్డి, కుప్పగిరి అశోక్, అమర్నాథ్ రెడ్డి,మహిపాల్,శ్రీనివాస్ రెడ్డి, నరేష్, సోందే మహిపాల్, చంద్రప్ప, మోహన్,శ్రీనివాస్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వయనాడు వరద బాధితులకు అండగా ఉందాం

**-సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స చంద్రయ్య**

**కొడంగల్ ఆగస్టు 4 నినాదం న్యూస్**



కేరళ రాష్ట్రంలోని వాయనాడు జిల్లాలో ఏర్పడిన విపరీతమైన వరదల ప్రభావంతో జరిగిన కొండ చర్యల వల్ల సుమారుగా 400 మంది ప్రజలు మరణించారని, అక్కడి బాధితుల కుటుంబాలకు అండగా ఉండాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స చంద్రయ్య అన్నారు. ఆదివారం ఆయన దుద్యాల మండల కేంద్రంలో మాట్లాడుతూ కేరళ వరద బాధితులకు అండగ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజల నుండి విరాళాలు సేకరించడం జరిగిందన్నారు. కేరళ రాష్ట్రంలోని వాయనాడులో భారీ వర్షాలు ఆకస్మిక వరదలతో వందలాదిమంది గాయపడ్డారని, ప్రాణ నష్టం తో పాటు విపరీతమైన ఆస్తి నష్టం జరిగిందని, నిరాశ్రయులైన పేదల కోసం అక్కడి ప్రభుత్వము అనేక సహాయక చర్యలు చేపట్టిందని,ఈ ఆపద సమయంలో కేరళ ప్రజలకు అండగా దేశవ్యాప్తంగా ప్రజలు సహాయ సహకారాలు అందిస్తున్నారని,మనం కూడా మన వంతుగా వీలైనంత సహకారం అందించాలని ప్రజలను కోరారు. వసుధైక కుటుంబ భావనతో ప్రజలందరూ ఐక్యమత్యంగా ఉండి కష్టాల్లో ఒకరికి ఒకరు సహాయం చేసుకోవాలని అన్నారు. మనం పంపే ప్రతి రూపాయి అక్కడ పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని, దేశంలోనే అన్ని రంగాలలో కేరళ ప్రభుత్వాన్ని అగ్రగామిగా నిలిపిన అక్కడి సర్కారు ఇటువంటి విపత్తు సమయంలో అండగా ఉందన్నారు. దుద్యాల మండల కేంద్రంలో ప్రజల నుంచి విరాళాలు సేకరించడం జరిగిందని సేకరించిన మొత్తాన్ని కేరళ ప్రజల ప్రభుత్వానికి పంపుతామని అన్నారు. కేరళ రాష్ట్రం వరద బాధితులకు అండగా ఆర్థిక సహాయం ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మల్లయ్య, వెంకటయ్య, రాములు, మొగులప్ప, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ కలాన్‌లో ఉచిత వైద్య సేవలు

**350 పేద ప్రజలకు అపోలో హాస్పిటల్ తో వైద్య సేవలందించిన వడ్ల నందు**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 5 నినాదం న్యూస్:**





భారత ప్రభుత్వ విప్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో, జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అపోలో హాస్పిటల్ ద్వారా వడ్ల నందు స్వగ్రామం ధారూర్ మండల పరిధిలోని కొండాపూర్ కలాన్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. వైద్యులు గ్రామ ప్రజలకు కీళ్ల నొప్పులు, కంటి సమస్యలు, గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన తదితర వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వడ్ల నందు మాట్లాడుతూ నిరంతరంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఎంపీ గారి సహకారంతో వైద్య సేవలు అందిస్తామని తెలిపారు, మారుమూల గ్రామంలో పుట్టి ఉన్నత చదువులు చదివి అంచలంచలుగా ఎదుగుతున్న వడ్ల నందు సొంత ఊరు ప్రజల కోసం వైద్య సేవలు అందించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామానికి చెందిన కుర్వ వెంకటయ్యకు ప్రమాదవశాత్తు కాలు విరగడంతో ఆపరేషన్ చేసి కాలులోని రాడ్‌ని బయటకు తీయడానికి వికారాబాద్ నియోజకవర్గం బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు వికారాబాద్ పట్టణంలోని మెడిక్యూర్ ఆస్పత్రికి 10 వేలు ఆర్థిక సహాయంతో హాస్పిటల్‌కి పంపించి, వైద్య సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ కలాన్ తాజా మాజీ సర్పంచ్ పరమేష్, ఉప సర్పంచ్ యాదయ్య, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, లక్ష్మయ్య, శ్రీశైలం, యాదయ్య, లాలయ్య, డాక్టర్ అలేఖ్య, డాక్టర్ కేశవ్, డాక్టర్ హైమావతి, డాక్టర్ రుత్విక్, డాక్టర్ నిషా ప్రియా, క్యాంపు కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి, 20 మంది సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కమిటీలు దోహదపడతాయి

**- కార్పొరేటర్ పల్లపు రవి - శ్రీశ్రీ దుర్గభవానీ కాలనీ నూతన కమిటీ ఎన్నిక**



**కాప్రా / జవహర్ నగర్ , ఆగస్టు 4: నినాదం న్యూస్**

అభివృద్ధికి కాలనీ కమిటీలు దోహదపడతాయని, ఐక్యమత్యంతో ముందుకు సాగితే సాధించలేనిది ఏమీ లేదనీ కార్పొరేటర్ పల్లపు రవి అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ బీజేఆర్ నగర్‌లోని 6వ డివిజన్ కార్పొరేటర్ పల్లపు రవి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ దుర్గా భవానీ కాలనీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ డ్రైనేజీ, సీసీ రోడ్లతో డివిజన్ను సుందరంగా తీర్చిదిద్దుతు న్నానని, ప్రతి కాలనీ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని అన్నారు. అధ్యక్షుడుగా యాకచారి, గౌరవ అధ్యక్షులుగా రమేష్, నాగలక్ష్మి, సలహాదారుడు వేణుగోపాల్, జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ గౌడ్, ఉపాధ్యాక్షులు భాస్కర్, అశోక్, క్యాషియర్ శ్రీనివాస్, సభ్యులు విజయ్, స్వామి, మల్లేశ్, ఎల్లేశ్, మహేశ్, యాకయ్యలను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీకి కార్పొరేటర్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎల్‌ఓసి అందించిన పూడూరు చందర్



**కాప్రా / జవహర్ నగర్ ఆగస్టు 4 : నినాదం న్యూస్**

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బిజెఆర్ నగర్‌లో నివాసం ఉంటున్న కొలుపుల జానమ్మ కొద్దిరోజులుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు పూడూరు చందర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి అప్లై చేయగా ఎల్‌వోసి మంజూరు అయింది కాగా బిఆర్ఎస్ నాయకుడు పూడూరు చందర్ చేతుల మీదుగా వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 28,500 రూపాయలు ఎల్‌ఓసిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు డివిజన్ నాయకులు ఉన్నారు.

## రైతే దేశానికి వెన్నుముక

**- స్వయంగా వరి నారు మోసి పొలంలోకి దిగి వరి నాట్లు వేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు**



**మెదక్ ప్రతినిధి ఆగస్టు 4( నినాదం న్యూస్)**



ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ ఆనుకుని ఉన్న ఔరంగాబాద్ గొల్ల నారాయణ రైతు పొలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు వారాంతంలో ఇద్దరు పిల్లలను తీసుకుని రైతులతో కలిసి వరి నాట్లు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు సుమారుగా70,000 రైతులకు గాను 447 కోట్ల రైతు రుణమాఫీ నిధులు ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

లాభదాయక సాగు చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని అందుకు తోడ్పడునివ్వడానికే పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిందని రైతులకు వివరించారు. నారు మడి నుంచి పంట అమ్మకం వరకు ప్రతి దశలో రైతుకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు, సూచనలు అందజేసి రైతు లాభదాయక సాగు చేసే దిశగా అధికారులు పని చేయాలని ఆదేశించారు. వరి నాట్లు వేస్తున్న రైతుల పొలాలను పరిశీలించి, సాగు పద్ధతులను, పంటలో వచ్చే లాభం, సాగులో ఎదురవుతున్న ఇబ్బం దులు, తదితర అంశాలపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# శ్రీనిధి సోమ్మును కాజేసిన విఓఏలు

**- రూ.4 లక్షలు ఆడిట్‌లో తేలిన**

**పట్టించుకోని జిల్లా సేర్ప్ అధికారులు**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 4 నినాదం న్యూస్:**





వికారాబాద్ జిల్లా పరిధిలోని బంట్వారం మండల మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సమైఖ్య గ్రామ సంఘంలో శ్రీనిధి సోమ్మును విఓఏలు ఇష్టానుసారంగా వాడుకుంటున్న సంఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల కేంద్రంలో రెండు గ్రామ సంఘాలకు గాను 85 ఎస్‌ఎచి గ్రూపులు ఉన్నాయి. రెండు సంఘాల్లో విఓఏలుగా పని చేస్తున్న వారు మహిళ సంఘాల నుంచి తమ అవసరం వచ్చినప్పుడల్లా రెండు నుంచి నాలుగు లక్షల రూపాయాలను తారుమారు చేస్తున్నారు. గ్రూపు చెక్కు బుక్ వారి దగ్గరె ఉండడంతో గ్రూపు సభ్యుల నుంచి ముందుగానే చెక్కులపైన సంతకం తీసుకోని స్థానికంగా బ్యాంకు మేనేజర్ల సహకారంతో సంభందిత మహిళా సంఘం అధ్యక్షురాలు లేకపోయిన డబ్బులు డ్రా చేస్తున్నారు. విఓఏలు శ్రీనిధి సోమ్ము ద్వారా తీసుకున్న నగదు గ్రామ సంఘం ఖాతాలో జమ చేయకుండా వారి అవసరాల నిమిత్తం ఇష్టానుసారంగా ఖర్చు చేస్తున్నట్లు విస్తృత స్థాయిలో సమాచారం వినిపిస్తుంది. వివరల్లోకి వెళితే బంట్వారం గ్రామంలో 2024 ఫిబ్రవరి నెలలో అవసరమేరకు విఓఏలు నాలుగు లక్షలు రూపాయలు గ్రామ సంఘం ఖాతాలో నుంచి తీసుకుని మార్చి నెల ఆడిట్ ఉండడంతో తిరిగి నగదును ఖాతాలో వడ్డి లేకుండా అసలు మాత్రం జమ చేశారు. మళ్లీ తిరిగి ఎప్రిల్ నెలలో రూ.4 లక్షలు నగదును విత్ డ్రాలు చేసినట్లు ఆడిట్‌లో తేలడం విశేషం. వారి సోంత అవసరాల నిమిత్తం శ్రీనిధి సోమ్మును డ్రా చేసుకున్నది వస్తవమేనని ఆడిట్ అధికారుల ముందు విఓఏలు ఒప్పుకోని రిటర్న్ లేటర్ వ్రాసినట్లు ఆరోపణలు ఉన్నాయి. డ్రా చేయడమే కాకుండా ఆ డబ్బుకు వడ్డి చెల్లించకుండా గ్రామీణ పేదరిక సంస్థ సేర్ప్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఎస్‌ఎచి గ్రూపులో ఎవ్వరైన శ్రీనిధి నుంచి అప్పుచెల్లించకుండ గ్రామీణ పేదరిక సంస్థ సేర్ప్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఎస్‌ఎచి గ్రూపులో ఎవ్వరైన శ్రీ నిధి నుంచి అప్పు తీసుకుంటే ఒక నెల వాయిదా అలస్యమయితే చాలు వారి నుంచి రూ.350 ఫైన్ వసూలు చేస్తారు. బంట్వారం మండల కేంద్రంలోనే ఇలా ఉంటే మిగత గ్రామాలో ఉన్న పోదుపు సంఘలలో విఓఏల చేతి వాటం ఎంత ఉందో అర్థం అవుతుందనడంలో అతిశయోక్తి లేదు. మార్చి నెలలో గ్రామ సంఘంలో లక్ష నుంచి రూ.2 లక్షలలోపే మెయింటెన్ చెయాల్సి ఉండగా ఒకేసారి రూ.12 లక్షలు ఉండడం గమనర్హాం. అవసరమున్నపుడు నిరుపేదల కోసమే తక్కువ వడ్డితో శ్రీనిధి ద్వారా లోన్ ఇచ్చేందుకే సేర్ప్ సంస్థ ఉంది. అలాంటిది 12 లక్షల రూపాయలు ఖాతాలో సోమ్ము నిలువ ఉన్నప్పటికి సంబంధిత శాఖ నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరించడం పట్లా ఆడిట్ అధికారులు సంబంధిత క్లసర్ సిసిలను నిలదిశారు. ఈ విషయం పై మండల సమాఖ్య మండల అధికారి ఎపిఎం దేవయ్యకు వివరణ కోరగా తనకు ఎలాంటి సమాచారం తెలియదని, తమ దృష్టికి వస్తే తగిన సమాచారం ఇస్తానని మాట దాట వేస్తున్నారు. ఇదిలా ఉండగా గత నెలలో బంట్వారం ఎంఎస్ లో రికార్డ్ తనిఖీ చేయడానికి వచ్చిన ఎపిడి సరోజీని ఆకౌంటెట్ గా పని చేస్తున్న శకుంతలను డిసిబి రికార్డ్‌లో రూ.29 వేల నమోదు చేయనందుకే ఆకౌంటేడ్‌ను విధుల నుంచి తోలగించడం పట్ల అమె పత్రికా మిత్రులతో తనకు జరిగిన అన్యాయాన్ని తేలియపర్చిన సందర్భంలో మాట్లాడుతూ రికార్డ్‌లో రాయనందుకు తనని విధుల నుంచి తోలగిస్తే 4 లక్షలు రూపాయాలు రెండు గ్రామాల సంఘాల నుంచి విఓఏలు వాడుకున్న వారి పైన ఎలాంటి చర్య తీసుకోకపోవడం పట్ల అసహనం వక్త్యం చేయడం జరిగింది. మండల క్లస్టర్ సిసిలు ఎంఎస్‌లో తెలిన అడిట్ లెక్కలను జిల్లా స్థాయి సిబ్బందికి సమాచారం చేరనివ్వకుండా మద్యలోనే కింది స్థాయి అధికారులు ఆడిట్ ఫైల్స్ సరిచేసేందుకు ప్రజాప్రతినిధుల ప్రోత్సహంతో జిల్లా వరకు ఫైళ్లు చేరనివ్వడం లేదు, సంఘాల నుంచి 4 లక్షలు విఓఏలు వాడుకున్నాట్లు అడిట్ తెలిన సమాచారం ఉన్న కూడా ఎపిఎం దేవయ్య ఎలాంటి చర్య తీసుకోవడం లేదు. బంట్వారం గ్రామంలో గత సంతవత్సరం వేంకటేశ్వర పోదుపు సంఘం నుంచి విఓఏలకు రూ.10 వేలు చెల్లించగా 10 వేల రశీదు ఇవ్వకుండా 6 వేలకు రశీదు ఇచ్చినట్లు ఆ సంఘం సభ్యురాలు శకుంతల పేర్కొన్నారు. గ్రామంలో ఏ గ్రూపుకు లోన్ ఇప్పించాలన్నా, తీర్మాణం రాయలన్నా విఓఏలకు రూ.10 వేలు ఇస్తే గాని ఆ గ్రూపు వైపు చూడరని తీర్మాణం రాశారని ప్రభుత్వం వారికి నెలకు 5 వేల రూపాయలు జీతం చెల్లించిన వారి పద్దతి మాత్రం మారడం లేదని, రూ.29 వేలు బుక్‌లో ఎంట్రీ చేయనందుకే ఎపిడిని సరోజిని 18 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నా తనని విధుల నుంచి తోలగించారని పేర్కొన్నారు. మరి 4 లక్షల రూపాయలు వడ్డి లేకుండా రెండు సార్లు వాడుకున్నా విఓఏలను ఎందుకు ప్రోత్సహిస్తున్నారని తీవ్ర అవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఇప్పటికైన సంబంధిత జిల్లా అధికారులు గ్రామీణాభివృద్ధి శాఖ సేర్ప్ లో జరుతున్నా దారుణాలు మోసాలను ఆరికట్టేలా తగు చర్య తీసుకోవాలని తెలిపారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేయాలి

- ఇల్లందు డిఎస్పీ ఎన్.చంద్రభాను



**ఇల్లందు,ఆగస్టు4(నినాదం న్యూస్):**
నేటి యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా కాపాడుకుందామని ఇల్లందు డిఎస్పీ ఎన్.చంద్రభాను పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాలతో కొత్త బస్టాండ్‌లో మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన సదస్సును నిర్వహించి రూపొందిన నిషేధ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. డిఎస్పీ మాట్లాడుతూ.. ప్రమాదకరమైన మాదకద్రవ్యాలు మహమ్మారి యువతను పట్టిపీడిస్తోందని,తద్వారా వారి జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని అన్నారు. అక్రమ రవాణా,మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయన్నారు. అనంతరం సైబర్ నేరాలపై పలు సూచనలు చేశారు.బ ఈ కార్యక్రమంలో సీఐ బత్తుల సత్యనారాయణ,ఎస్ఐ,సిబ్బంది పాల్గొన్నారు.

## అఖిల భారత అయ్యప్ప దీక్ష మండల కమిటీ ఎన్నిక

- మండల అధ్యక్ష, కార్యదర్శులు గొడుగు శ్రీనివాస్, మాలోత్ నరేష్

**కారేపల్లి, ఆగస్టు 04 (నినాదం న్యూస్):**



ఖమ్మం జిల్లా అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి అల్లిక రామకృష్ణ ఆధ్వర్యంలో తాండ్ర రాంప్రసాద్ రావు గురువు పర్యవేక్షణలో సింగరేణి మండల కమిటీని నియమించారు. కారేపల్లి మండల అధ్యక్షులుగా అదే గ్రామానికి చెందిన గొడుగు శ్రీనివాస్ గురుస్వామి, మండల ప్రధాన కార్యదర్శిగా బొక్కలతండ గ్రామానికి చెందిన మాలోత్ నరేష్‌ను నియమించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్, కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ.. మాకు ఈ అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షులు రాజ్ దేశ్ పాండే, జిల్లా అధ్యక్షులు రాంప్రసాద్ గురుస్వామి, జిల్లా కమిటీ అధ్యక్షులు అల్లిక రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కట్టా నరసింహారావు కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతూ మాకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి జిల్లా కమిటీకి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పూర్తి మండల కమిటీని త్వరలోనే నియమించి, ప్రచార సమితిలో ప్రతి కార్యక్రమానికి అందుబాటులో ఉంటామని తెలియజేశారు.

## కోడంగల్ గాంధీ నగర్‌లో ఘనంగా బోనాల వేడుకలు



**కొడంగల్ ఆగష్టు 4 నినాదం న్యూస్**
కోడంగల్ పట్టణంలోని గాంధీ నగర్ కాలనీలో బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాలనీలో మహిళలు మైసమ్మ గుడికి ఊరేగింపుగా బోనాలతో వెళ్ళి, మొక్కలు చెల్లించుకున్నారు.

## దైవదర్శనానికి వెళ్ళొచ్చే సరికి ఇంట్లో చోరీ

**కాప్రా / జవహర్ నగర్, ఆగస్టు 4:నినాదం న్యూస్**
కుటుంబసభ్యులతో కలిసి దైవదర్శనానికి వెళ్ళొచ్చే సరికి ఇంట్లో దొంగతనం జరిగింది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి దమ్మాయిగూడలో చోటుచేసుకుంది. డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... దమ్మాయిగూడలోని నర్సయ్య కాలనీలో ఓడపల్లి కవిత, భర్త జితేందర్, పిల్లలతో కలిసి నివాసముంటున్నారు. జితేందర్ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. దేవుడి మొక్కు ఉందని ఈ నెల 2న వేముల వాడకు కుటుంబసమేతంగా బయలుదేరారు. దర్శనం చేసుకున్న అనంతరం శనివారం రాత్రి ఇంటికి వచ్చారు. ఇంటికి వచ్చిన కుంటుంబసభ్యులు ఇంటి తాళం పగులగొట్టి ఉండటంతో కంగుతిన్నారు. ఇంట్లోకి వెళ్ళి చూడగా దుస్తులు చిందరవందరగా పడేసి ఉన్నాయని, బీరువాలో ఉన్న 5 తులాల బంగారు ముత్యాలహారం కనిపించలేదని గుర్తించారు. వెంటనే జవహర్ నగర్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరకున్న పోలీసులు వేలిముద్రలు సేకరించి, సీసీ పుటేజీలను పరిశీలించారు. బంగారం విలువ సుమారు రూ. 8.50వేలు ఉంటుందని తెలిపారు. ఈ మేరకు బాధిత కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## షాపూర్ పోచమ్మ ఆలయం వద్ద అన్నదానం

- చౌడ శ్రీనివాస్ నాగిళ్ల శ్రీనివాస్ లాబృందం భక్తులకు వడ్డన



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం129 డివిజన్ పరిధిలోని షాపూర్ నగర్ పోచమ్మ దేవి ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చౌడ శ్రీనివాసరావు, నాగిళ్ల శ్రీనివాస్, రఘు గౌడ్, వాసు, గుబ్బల లక్ష్మినారాయణ, ఉలిపిశాం సంపత్ గౌడ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం సందర్భంగా వీరు భక్తులకు స్వయంగా ఆహార భోజన పదార్థాలు వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాల వద్ద నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాల్గొనే భక్తులు భోజన పదార్థాలను వృథా చేయకుండా అవసరమైన మేరకు వడ్డించుకుని భుజించాలని సూచించారు. నిర్వహించినవారు విజయ గణపతి వెజిటబుల్ మార్కెట్ కమిటీ సభ్యులు ఆంజనేయులు, వీరబాబు,అరుణ్, మహేష్,రామలింగం, తదితరులు పాల్గొన్నారు.



# స్నేహమే శాశ్వతం..

**మణుగూరు ఆగస్టు 4( నినాదం న్యూస్) :**
జీవితం అస్సాస్విితం నీటిమీద బుడగ లాంటిది ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు రాలిపోతుందో తెలియని పరిస్థితి. కాని స్నేహం శాశ్వతం అది దేవుడిచ్చిన దీర్ఘకాలిక వరం. ఆదివారం నాడు స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని మణుగూరు పట్టణంలో స్నేహ పూర్వ వాతావరణంలో ఫోటోలు సెల్ఫీలు దిగారు. స్నేహం అనేది భిన్న స్వరాల మధ్య విభిన్న కారణాల మధ్య బందీ అయి ఉండే ఈ స్నేహం విలువ ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటుంది. స్నేహమంటే కొందరికి కాదనేది నానుడి నినాదం స్నేహానికి కులం మతం ఏమీ తెలియని పసిపాప లాంటిది స్నేహం. స్నేహం స్నేహంగానే ఉండాలి తప్ప అతి స్నేహం ప్రాణగండం అని కూడా అభిప్రాయం. స్నేహం పేరుతో ప్రేమ అనే రెండు అక్షరాల పదం ఇది డేంజర్ జోన్‌లో ఉండే ఒక ఆయుధం లాంటిది. ప్రేమించడం చాలా ఈజీ కరమైన విషయం ప్రేమించ పడటం చాలా గొప్ప విషయం. ఈ రెండిటిని అనుసంధానం చేసేదే స్నేహం. స్నేహానికి అవధులు ఉండవు అంతం ఉండదు మనిషి జీవితం వరకు అంతవరకు స్నేహం శాశ్వతంగా ఉంటుంది. ఇందులో రకరకాల వర్గాలకు చెందిన వివిధ రకాల జాతులు చెందిన స్నేహం తీరు ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. మనుషుల స్నేహం జాతి మధ్య స్నేహం కులాల మధ్య స్నేహం మతాల మధ్య స్నేహం ఈ స్నేహానికి అవధులు అనేవి లేవు. ఈ స్నేహం అనేది మనుషుల నడవడికను బట్టి జాతి వైమాస్యాలు బట్టి స్నేహం బలపడుతుంది. అలాగే గిరిజన ప్రాంతాల్లో గిరిజనుల మధ్య స్నేహం చాలా విచిత్రంగా ఉంటుంది. వారి స్నేహం చాలా



పొగ తాగుతూ తమ స్నేహబంధాన్ని ఇనుమడింప చేసుకుంటున్నా గిరిజన మహిళలు దృశ్యం

అమోఘమైంది అడ్డు తలిగే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తారు సహకరించే వారి పట్ల సానుకూలంగా వ్యవహరిస్తారు. అదే గిరిజనుల స్నేహంలో ప్రాధాన్యత సంతరించుకుంది. ఇద్దరు గిరిజనుల మధ్య స్నేహం పొగ త్రాగుతూ మద్యపానం తాగుతూ ఇద్దరి మధ్య పాలుపంచుకుంటూ స్నేహానికి నాంది పలుకుతారు. లైఫ్‌లో మంచి స్నేహితుడు దొరికితే చాలు జీవితాంతం సుఖంగా గడపొచ్చు. స్నేహాల్లో కూడా చెడు స్నేహాలు ఉంటాయి వాటికి దగ్గర కూడా వెళ్లకుండా ఉండటమే మనిషికి స్నేహానికి మంచిది. చీకటి పడితే మన నీడే మనల్ని వీడుతుంది చీకటి పడ్డ స్నేహం మనతోనే ఉంటుంది. అలాగే మనిషిలోని మంచితనానికి మరణం లేదు ఎదురు చూసే హృదయానికి ఓటమి లేదు అనుక్షణం తప్పించే స్నేహానికి అవధులు లేవు.

స్నేహానికి కులం లేదు, మతం లేదు, హోదా లేదు. బంధుత్వం కంటే గొప్పది వజ్రం కంటే విలువైనది స్నేహం. నీ కళ్ళలో నీళ్ళు జారి మనసులో భావంగా మారి నీ ఊపిరిలో శ్వాసగా చేరి ప్రాణం ఉన్నంతవరకు నీ స్నేహితుడిగా ఉంటా స్నేహం చేసి మరవకు మరిచే స్నేహం చేయకు. ఎదుటి మనిషిని మోసం చేసి స్నేహం చేస్తే తప్పు లేదు కానీ మోసం చేయడానికి స్నేహం చేయకూడదనేది భావం. రెండు జీవితాలను కలిపేది స్నేహం రెండు జీవితాలను విడదీసేది ప్రేమ కనులు నీవి కన్నీరు నాది హృదయం నీది సవ్వడి నాది స్నేహబంధం ఇద్దరిది. గిరిజన స్నేహం చాలా గొప్పది గిరిజనలు ఎంతగా ప్రేమిస్తారో అంత ఆప్యాయతలు అనురాగాలని కుమ్మరిస్తారు. వెలుతురుంటే నడవలేని గిరిజనులు చీకట్లో నైనా స్నేహితుడితో నడుచుకుంటూ అరణ్యవాసానికి చేరుకుంటారు. నీ తప్పులను ఎత్తి చూపేవాడే నీ నిజమైన స్నేహితుడు ఆప్యాయతలు నవ్వుతూ మాట్లాడి లేని ప్రేమని నటించే మనిషిని నమ్మడం ప్రమాదం. ప్రేమ స్నేహాన్ని అడిగింది ఒకరోజు నేనున్న చోట నువ్వు ఎందుకు ఉండవని అప్పుడు స్నేహం ప్రేమతో ఇట్లా అంది నీవు కన్నీరు మిగిల్చిన చోట నేను ప్రేమను అందిస్తూ ఉంటాను. మనుషులు పుట్టేది ముందు స్నేహం ఆ తర్వాత ప్రేమ ఆ తర్వాత అనురాగాలు ఆప్యాయతలు బంధాలు. నిజమైన స్నేహితులు అంటే ప్రాణ త్యాగం కూడా లెక్కచేయని స్నేహితుడే నిజమైన స్నేహితుడు. కష్టాలు రాగానే తలవాల్చే స్నేహితుడు నిజమైన స్నేహితుడు కాదు. కష్టాల్లో కన్నీరులో తోడుండి దుఃఖమైన ఆపదైన స్నేహభావాన్ని ప్రదర్శించే వాడే నిజమైన స్నేహితుడు. నేటి కాలంలో స్నేహం అపవిత్రమైపోతుంది ముందు స్నేహం ఆ తర్వాత పరిచయం ఆ తర్వాత ప్రేమ పెళ్లి సంసారం ఆ తర్వాత కష్టాలు గొడవలు కన్నీరు దుఃఖం అన్ని విరబూస్తుంటాయి. ఒక్కొక్కసారి ప్రతి మనిషి తన రక్త సంబంధీకులకు చెప్పుకోలేనటువంటి అతి రహస్యాన్ని కూడా స్నేహితుడికి చెప్పి పాలుపంచుకొని సంతృప్తి పొందటం నేటి సమాజంలో ఆనవాయితీగా మారిపోయింది. స్నేహం అనే పదానికి నిర్వచనం త్యాగం ధైర్యం సాహసం నీతి నిజాయితీ వీటికి మారుపేరే స్నేహం వీటికి మారుపేరే స్నేహం.

మెగా హరితహారం

## సంపూర్ణ ఆరోగ్యానికి సమాహారం

### వనమోత్సవ వేడుకల్లో కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 (నినాదం న్యూస్)**
మెగా హరితహారం కార్యక్రమం చేపట్టి దాన్ని విజయవంతం చేయడం వలన మానవ సంపూర్ణ ఆరోగ్యానికి సమాహారంగా నిలుస్తుందని బిజెపి నేత గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డివిజన్ ఉషోదయ కాలనీ ఫేస్ వన్ అసోసియేషన్ సభ్యులు మెగా హరితహారం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వనమహోత్సవ కార్యక్రమానికి రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమిపై పెరుగుతున్న వాతావరణ కాలుష్యం అరికట్ట పడాలంటే ప్రతి వ్యక్తి విధిగా ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకున్న రోజున సమతుల్య వాతావరణం ఏర్పడి ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తారని ఆయన సూచించారు. మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులను సంరక్షిస్తున్న విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా



కార్పొరేటర్ రావుల శేషగిరి స్థానికులకు వివరించారు. ఉషోదయ కాలనీ ఫేస్ వన్ అసోసియేషన్ సభ్యులు వనమహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయ మని ప్రతి కాలనీ అసోసియేషన్ వారు ప్రత్యేక ప్రణాళికతో మొక్కలు నాటే కార్యక్ర్మాన్ని చేపట్టి పచ్చదనాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ కాలనీ ఫేస్ వన్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచాభివృద్ధిలో పట్టభద్రుల సేవలే కీలకం

- యువతరం బలమైన నమ్మకంతో... భవిష్యత్తుకు పునాదులెయ్యాలి
- నూతన ఆలోచనలతో... దేశానికి ఆవిష్కరణ కర్తలవ్వాలి
- అవకాశాలను అందిపుచ్చుకున్నప్పుడే పరిపక్వత సాధిస్తాం
- తెలంగాణ నుంచే ప్రపంచ దేశాలకు కొత్త టెక్నాలజీని అందజేయాలి
- బిట్స్ ఫిలానీలో వైభవంగా స్నాతకోత్సవ వేడుకలు
- గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలు అందజేత
- బఫెలో యూనివర్సిటీ అధ్యక్షుడు, ప్రెఫెసర్ సతీష్ కె. త్రిపాఠి న్యూయార్క్



**కాప్రా / జవహర్ నగర్, ఆగస్టు 4: నినాదం న్యూస్,**
ప్రపంచాభివృద్ధిలో పట్టభద్రుల సేవలే కీలకమవ్వాలని, యువతరం బలమైన నమ్మకంతో భవిష్యత్తుకు పునాదులెయ్యాలని, తెలంగాణ నుంచే ప్రపంచ దేశాలకు కొత్త టెక్నాలజీని అందజేయాలని పట్టాభద్రులైన యువతరానికి బఫెలో యూని వర్సిటీ అధ్యక్షుడు, ప్రెఫెసర్ సతీష్ కె. త్రిపాఠి న్యూయార్క్ పిలుపునిచ్చారు. జవహర్ నగర్ కార్పొరేషన్‌లోని బిట్స్ ఫిలానీ క్యాంపస్‌లో ఆదివారం స్నాతకోత్స వాన్ని పురస్కరించుకొని పండుగ వాతావరణంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బఫెలో యూనివర్సిటీ అధ్యక్షుడు, ప్రెఫెసర్ సతీష్ కె. త్రిపాఠి న్యూయార్క్ బిట్స్ ఫిలానీ ఉపకులపతి, ప్రొఫెసర్ రాంగోపాల్రావు హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్ కె. త్రిపాఠి మాట్లాడుతూ టెక్నాలజీతోనే మానవ మనుగడ ముడిపడి ఉందనీ, విద్యార్థులు ఎన్నో సవాళ్లను ఎదుర్కొని భవిష్యత్తును నిర్దేశించుకోవాలని, మీలో దాగి ఉన్న ఆలోచనలకు సృజనత్మకతను జోడిస్తేనే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు. కృషి, పట్టుదలతో ముందుకు సాగుతేనే విజయం సాధిస్తామని, పట్టభద్రులు దేశానికి కొత్తరకం ఉత్ప్రేరకాలను సృష్టించి అందజేయాలని పేర్కొన్నారు. బిట్స్ ఫిలానీలో విద్యనభ్యసించిన విద్యార్థులు దేశ, విదేశాల్లో ఉన్నత పదవుల్లో కొనసాగుతున్నారని బిట్స్ ఫిలానీ ఉప కులపతి ప్రొఫెసర్ రాంగోపాల్ రావు అన్నారు. ఈ స్నాతకోత్సవంలో డిగ్రీ, పీజీ, పీహెచ్డీ పూర్తి చేసిన 1600 మంది విద్యార్థులు పట్టాలను అందజేశారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మొదటి డిగ్రీ విద్యార్థి సర్దేశాయ్కు బంగారు పథకం, బిట్స్ పూర్వ విద్యార్థులు 1976 బ్యాచ్ కు చెందిన శ్రీప్రతుల్ ప్రాఫ్. 1961 బ్యాచ్కు చెందిన రన్వీన్ టెప్రహన్లకు బిట్స్ రత్నా అవార్డులు అందజేశారు. అనంతరం పట్టాలు పొందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బిట్స్ ఫిలానీ డైరెక్టర్ సౌమ్య ముఖర్జీ, బిట్స్ ఫిలానీ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.







## గంజాయి, డ్రగ్స్‌తో ఆరోగ్యం దెబ్బతింటుంది

### ప్రముఖ వైద్యులు డాక్టర్ సి. భారవి

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆగస్టు 4 (నినాదం న్యూస్)**
గంజాయి, డ్రగ్స్ ఆరోగ్యం దెబ్బతింటుందని ప్రముఖ వైద్యులు డాక్టర్ సి. భారవి అన్నారు. గంజాయి డ్రగ్స్ ప్రచార ర్యాలీని త్రీటౌన్ ఎస్ఐ బి రమేష్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఖమ్మం త్రీ టౌన్ వర్తక సంఘం భవనంలో ఆదివారం డివైఎఫ్ఐ ఐద్వా త్రీ టౌన్ కమిటీల ఆధ్వర్యంలో గంజాయి డ్రగ్స్ మాదక ద్రవ్యాలు నిర్మూలించాలని విద్యార్థులు యువకులు మహిళలు బాధ్యత అనే అంశంపై అవగాహన సదస్సుడివైఎఫ్ఐ ఐద్వా త్రీ టౌన్ అధ్యక్షులు యర్రా సాయి, బండారు సునీత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ విద్యావేత్త ఐవి రమణ రావు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు దేశం అభివృద్ధి చెందాలన్నా శాస్త్ర సాంకేతిక రంగంలో కొత్త ఆలోచనలు చేసే యువత శక్తి సామర్థ్యాలు మొత్తాన్ని పక్కన పెట్టి యువత మొత్తం గంజాయి డ్రగ్స్ మాదిగ ద్రవ్యాల వైపు కొట్టుకపోతున్నారని అన్నారు. గంజాయి డ్రగ్స్ వల్ల విద్యార్థులు చదువులకి దూరమైతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు కూడా గంజాయి డ్రగ్స్ మాదక ద్రవ్యాలు బారిన పడుతున్నారని తెలిపారు. దొంగతనాలు దౌర్జన్యాలు అరాచకాలు హత్యలు మహిళలపై అత్యాచారాలు పెరగటానికి కారణం గంజాయి డ్రగ్స్ అని తెలిపారు. గంజాయి డ్రగ్స్ మాదక ద్రవ్యాల మత్తు వీడి సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యత యువత విద్యార్థులు మహిళలపై ఉందన్నారు. మరో ముఖ్య అతిథి ప్రముఖ వైద్యులు డాక్టర్ సి.బారవి మాట్లాడుతూ గంజాయి డ్రగ్స్ మాదక ద్రవ్యాల వల్ల యువత ఆరోగ్యం మొత్తం దెబ్బతింటుందని ఆరోపించారు. గంజాయి డ్రగ్స్ మాదక ద్రవ్యాల వల్ల కొత్త కొత్త జబ్బులు వస్తున్నాయని వాటికి కనీసం వైద్యం కూడా అందుబాటులో లేదని వివరించారు. 30 సంవత్సరాలలోపు యువత ఆరోగ్యం గంజాయి డ్రగ్స్ వల్లనే క్షీణిస్తుందని చాలా సర్వేలలో వెల్లడైందని తెలిపారు యువతులు కూడా గంజాయి డ్రగ్స్ బానిసలు అవుతున్నారని ఇది చాలా ఆందోళనకరమని తెలిపారు అందుకనే యువతి యువకులు విద్యార్థులు మహిళలు కూడా మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మంచి



ఆరోగ్యంగా ఉండాలని ఆయన సూచించారు. డివైఎఫ్ఐ ,ఐద్వా ఆధ్వర్యంలో చేస్తున్న గంజాయి డ్రగ్స్ నిర్మూలించాలని సదస్సులు ర్యాలీ నిర్వహించడం చాలా బాగుందని తెలిపారు. భవిష్యత్తులో గంజాయి డ్రగ్స్ నిర్మూలించే ప్రతి కార్యక్రమానికి మేము పూర్తిగా సహకరిస్తామని మా వంతు కృషి చేస్తామని తెలిపారు. డివైఎఫ్ఐ త్రీ టౌన్ కార్యదర్శ శీలం వీరబాబు, ఐద్వా త్రీ టౌన్ కార్యదర్శి పత్తిపాక నాగ సులోచన మాట్లాడుతూ యువతను మహిళలను గంజాయి డ్రగ్స్‌ని పూర్తిగా నిర్మూలించే దానికోసం చైతన్యం చేస్తామని తెలిపారు. అదే విధంగా రానున్న కాలంలో గంజాయి డ్రగ్స్ పూర్తిగా యువతకు మహిళలకు దూరం చేసే దానికోసం వివిధ రూపాలలో కార్యక్రమాలు రూపొందించి చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు భూక్య శ్రీనివాసరావు, బండారు యాకయ్య, త్రీ టౌన్ ఏఎస్ఐ వెంకటేశ్వరరావు, డివైఎఫ్ఐ త్రీ టౌన్ ఉపాధ్యక్షులు దాసరి గణేష్, ఐద్వా త్రీ టౌన్ ఉపాధ్యక్షురాలు ఎస్కె అమీనా, సిఐటియు త్రీ టౌన్ కన్వీనర్ యర్రా మల్లికార్జున్, ఆవాజ్ త్రీ టౌన్ కార్యదర్శి ఎస్ కే బాబు, సిఐటియు నాయకులు నాయిని నరసింహారావు, వేల్పుల నాగేశ్వరావు, పోతురాజు జార్జి, పాశం సత్యనారాయణ, డివైఎఫ్ఐ నాయకులు ఎస్కె ముజీమ్, వాసు, సారంగి పాపారావు ,ఎర్ర నగేష్ మొత్తం వందమంది యువతీ యువకులు మంది పాల్గొన్నారు.

## బుడోకై బుడతలు ఆత్మరక్షణలో ఛాంపియన్లు

- ఫస్ట్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ 2024 విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 4 నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బుడోకై మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ స్కూల్ మాస్టర్ కామేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఇటీవల యూసఫ్ గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జూలై 21న నిర్వహించిన ఫస్ట్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ 2024 విజేతలుగా నిలిచిన కుత్బుల్లాపూర్‌కు చెందిన 50 మంది విద్యార్థులు (30 గోల్డ్ మెడల్ విజేతలు, 20 సిల్వర్ మెడల్ విజేతలు) ఎమ్మెల్యే కేపీ వివేకానందను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. మాట్లాడుతూ ఆత్మరక్షణ విద్యలో 50మంది విద్యార్థులు ఛాంపియన్లుగా నిలిచి కుత్బుల్లాపూర్ కు మంచి పేరు తెచ్చారని, రానున్న రోజుల్లో ఈ విద్యలో మరింత నిష్ణాతులై ఉజ్వల భవిష్యత్తును రూపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభతో గోల్డ్ మెడల్ సాధించిన వందన, లాస్య, సిద్దు, రోషన్, మోనిషా, మోక్షజ్ఞిలతో పాటు ఏడేళ్ల ప్రాయంలోనే గోల్డ్ మెడల్ సాధించిన ఇమ్మడి సోహన్ వీర్ ను ఎమ్మెల్యే ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విజేతల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి అర్చకులంతా తరలి రావాలి

- అర్చకులకు జయతీర్థాచారీ

**కొడంగల్ ఆగష్టు 4 నినాదం న్యూస్**



రాష్ట్ర అర్చక సమాఖ్య అధ్యక్షుడి హోదాలో మొట్ట మొదటి సారిగా జిల్లాకు విచేస్తున్న దౌల్తాబాద్ వాసుదేవశర్మకు వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అర్చకులం దరూ ఘనంగా ఆత్మీయ స్వాగతం పలకాలని డిడిఎన్ఎస్ జిల్లా అధ్యక్షులు జయతీర్థ చారి అర్చకులకు పిలుపు నిచ్చారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కొడంగల్ పట్టణ కేంద్రంలోని కెఎస్ వి ఫంక్షన్ హాల్లో ఈ నెల 6వ తేదిన మధ్యాహ్నం 2:30కు జరుప తలపెట్టిన అర్చక ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు పాల్గొననున్నట్టు తెలిపారు. అర్చకులందరూ హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

## వయనాడు వరద బాధితులను ఆదుకుందాం

- సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలు కానీ లక్ష్మణ్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 (నినాదం న్యూస్)**
కేరళలోని వయనాడు లో కొండ చరియలు విరిగిపడి వరద సృష్టించిన బీభత్సంకు గురై నష్టపోయిన ప్రజలను ఆదుకోవడం కోసం ప్రతి ఒక్కరు మానవత్వాన్ని ప్రదర్శిస్తూ విరివిగా విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో కేరళ వరద బాధితుల సహాయార్థం సూరారం డివిజన్ షాపూర్ నగర్‌లో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ కేరళలో ప్రకృతి కన్నీర చేయడంతో వరద బీభత్సం సృష్టించి అనేక గ్రామాలు నామరూపాలు లేకుండా పోయాయని, వందలాదిమంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతినీ పరవశింప చేసే ఆహ్లాదకరమైన రాష్ట్రం కేరళ నేడు వరదల్లో చిక్కుకొని అతలాకుతలం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. అనేకమంది పౌరులు, మూగ జీవాలు విగత జీవులుగా మారి ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారని లక్ష్మణ్ పేర్కొన్నారు.వారిని ఆదుకోవాల్సిన బాధ్యత పౌరులందరిపై ఉన్నదని తెలిపారు. కులాలకు, రాజకీయాలకు, మతాలకతీతంగా వరద తాపానికి గురై విలవిలలాడుతున్న కేరళ వయనాడు బాధితులకు సహాయ సహకారాలు అందించి మానవత్వాన్ని చాటుకోవాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ సభ్యులు బి సత్యం, శంకర్ రావుల స్వాతి, సిఐటియు నాయకులు కే. శీను, కరుణాకర్, మల్లారెడ్డి, కృష్ణ, ఏసు, పాషా తదితరులు పాల్గొన్నారు.



## ఆగస్టు 7న జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా విజయవంతం చేయాలి

### -యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ
### -కలెక్టరేట్ ముందు ఉపాధ్యాయుల ధర్నా కరపత్రాల ఆవిష్కరణ



**తొర్రూరు ఆగస్టు 04 (నినాదం న్యూస్):** ఆగస్టు 7న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ఉపాధ్యాయుల ధర్నా కార్యక్రమాన్ని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక డివిజన్ కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ తొర్రూరు మండల అధ్యక్షులు నాగమల్లయ్య అధ్యక్షతన ఉపాధ్యాయ ధర్నా కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖలో ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలని మరియు అసమర్థ డీ.ఈ.ఓ ను తొలగించాలని జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే టీఎస్ యుటిఎఫ్ ధర్నా కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బిక్షపతి, తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శి రఫీ, మండల ఉపాధ్యక్షులు చైతన్య, మండల కార్యదర్శి రాయల్, రంజిత్, యాకుబ్, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బోళ్ళ కట్టయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే మురళీ నాయక్



**కేసముద్రం, ఆగస్టు 4, (నినాదం న్యూస్):** కేసముద్రం మండలము లోని విలేజ్ కేసముద్రం కి చెందినటువంటి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బోళ్ళ కట్టయ్య ఇటీవల కాలంలో తలకు బలమైన గాయం తగిలి సర్జరీ చేయించుకుని ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని ఈరోజు ఆ యొక్క కార్యకర్తని పరామర్శించి వారి యొక్క ఆరోగ్య నిలకడను అడిగి తెలుసుకున్నారు ఎంఎల్ఏ మురళినాయక్, అదేవిధంగా వారికి అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండ గా ఉంటుందని, వారికి తప్పని సరిగా సహాయ సహకారాలు అందిస్తామని ఎంఎల్ఏ మురళీ నాయక్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, డి సీ సి ఉపాధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఉప్పరపల్లిలో లయన్స్ క్లబ్ వారి మెడికల్ క్యాంప్

### -ఉచిత మధుమేహం, రక్తపోటు పరీక్షలు, మందుల పంపిణీ



**కేసముద్రం, ఆగస్టు 4, (నినాదం న్యూస్):** ఈరోజు లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం వారీ ఆధ్వర్యంలో ఉప్పరపల్లి గ్రామమునందు ఉచిత మధుమేహ శిబిరము నిర్వహించడం జరిగినది ఈ శిబినము నందు 70 మంది గ్రామ ప్రజలకు మధుమేహం గుర్తించడం జరిగినది వీరికి ఉచితముగా బ్లూ క్రాస్ మందుల కంపెనీ వారు 20000 రూపాయల విలువగల మందులు ఉచితంగా అందచేసినారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మామిడి అశోక్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేస్తామని చేస్తామని హామీ ఇచ్చారు, ప్రజా సేవ చేయటానికి లయన్స్ క్లబ్ మంచి వేదిక అని తెలిపారు.ఈ శిబిరం నందు క్లబ్ అధ్యక్షులు మామిడి అశోక్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్, ఫాస్ట్ జెడ్ సి చిత్ర యాకాంతంగౌడ్, కోశాధికారి లక్కాకుల సత్యనారాయణ, మడిపెద్ద వెంకటేష్, చింతా కరుణాకర్, ప్రభాకర్, నల్ల కిరణ్, జీజుల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజా దివాస్ రద్దు

### -భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా దివాస్ కార్యక్రమాన్ని అనివార్య కారణాలతో రద్దు వేస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి వచ్చే సోమవారం యధావిధిగా ఈ కార్యక్రమం కొనసాగనుందని ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే స్పష్టం చేశారు.



## లియాన్ పాల్ ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఈర్ల రాజేందర్ మనవడు, సూర్య పత్రిక రిపోర్టర్ ఈర్ల ఆగస్టిన్ కుమారుడు ఈర్ల లియన్ పాల్ మొదటి పుట్టినరోజు వేడుకలకు ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు హాజరై ఆశీర్వదించారు. పుట్టినరోజు వేడుకలకు హాజరైన వారిలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గంద్రతి భాస్కర్, కేతిరి రాజశేఖర్, బిజెపి నాయకుడు ముదుసు నరసింహ,తదితరులు ఉన్నారు.తెలంగాణ ఉద్యమకారుడు పోడిశెట్టి అశోక్ చారి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజ్ ఎన్టీఆర్ నగర్ లోని అశోక చారి నివాసానికి ఎమ్మెల్యే నాగరాజు చేరుకొని ఆయనను పరామర్శించారు.ఈసందర్భంగా ప్రమాదం జరిగిన వివరాలను,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని ప్రభుత్వం నుండి తగిన సహాయం అందే విధంగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# ఖిలా వరంగల్ ప్రాంతాన్ని ఎకో, టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేస్తాం

- రాష్ట్ర దేవదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 04 (నినాదం న్యూస్):** కాకతీయుల కాలం నాటి 20 గుళ్లను భక్తులు దర్శనం చేసుకునేలా అభివృద్ధి చేస్తాం.రాష్ట్ర ముఖ్యమంత్రి చే సెప్టెంబర్ 9న మ్యూజియం ప్రారంభానికి చర్యలు. నగర మేయర్, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, డీఎఫ్ఓ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో ఖిలా వరంగల్ ప్రాంతంలో పరిశీలన.ఖిలా వరంగల్ ప్రాంతాన్ని ఎకో, టెంపుల్ టూరిజం గా అభివృద్ధి చేస్తామని. అందుకు ప్రణాళికలు రచించాలని, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. మంత్రి కొండా సురేఖ ఆదివారం గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్ తో కలసి ఖిలా వరంగల్లోని రాతి కోట ఉత్తర ద్వారం, ఏకాశీల క్రీడా మైదానం, అగర్త చెరువు మత్తడి,అగర్త చెరువు, లక్ష్మీ పత్రి గండి త్రికుటాలయాన్ని, పురావస్తు శాఖ మ్యూజియం, శంభుని గుడి ప్రాంతాలను పరిశీలించి ఏకో టూరిజం తో పాటు టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేయుటకు సంబంధిత అధికారులు పలు సూచనలు చేశారు.వరంగల్ రాతికోట ద్వారం వద్ద నిలిచిన వర్షపు నీరును పరిశీలించి, నీరు నిలవడానికి కారణాలు అధికారులతో తెలుసుకొని నిల్వ ఉండకుండా సాంకేతికపరంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అగర్తల చెరువును పరిశీలించి చెరువు సుందరికరణ, బోటింగ్, ఫిషింగ్, లైటింగ్ తదితర ఏర్పాటుకు సమగ్ర ప్రణాళికలు చేయాలని మంత్రి అన్నారు.ఖిలా వరంగల్ లో నిర్మించిన కమ్యూనిటీ హాల్ పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కమ్యూనిటీ ప్రజల సౌకర్యార్థం అదనంగా మొదటి అంతస్తు నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ ను మంత్రి సూచించారు.పురాతన కట్టడాలు చెట్లు, పిచ్చి మొక్కలతో పేరుకుపోయి వాటి ఆకారం కనబడడం లేదని వెంటనే జంగల్ క్లియరెన్స్ చేయించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా పురావస్తు శాఖ మ్యూజియంలో పరిశీలించిన మంత్రి, పెండింగ్ నిధులు ప్రభుత్వం నుండి మంజూరు చేయిస్తామని, యుద్ధ ప్రాతిపదికన ఇంకనూ మిగిలి ఉన్న పనులను పూర్తిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి సెప్టెంబర్ 9 న జిల్లాకు రాక సందర్భంగా ప్రారంభించుటకు సిద్ధం చేయాలన్నారు.పురాతన కాలం నాటి కట్టడాలను పరిరక్షించడం తో పాటు ఖిలా వరంగల్ ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకువచ్చి భక్తులను, పర్యాటకులను ఆకర్షిస్తూ, ప్రభుత్వ ఆదాయం పెరిగేలా అభివృద్ధి పరుస్తామన్నారు.ఖిలా వరంగల్ చుట్టుప్రక్కల ఉన్న కాకతీయుల కాలం నాటి 20 గుళ్లను పునరుద్ధరణ చేసి పర్యాటకులు దైవ దర్శనం చేసుకునేలా దేవదాయ శాఖ ద్వారా అభివృద్ధి చేస్తామని,అయ్యగార్లను కూడా నియమిస్తామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు పడావు పడకుండా ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా అభివృద్ధి చేస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన నిధులను రాబట్టుకొంటూ, కేంద్ర ప్రభుత్వం నుండి కూడా రావాల్సిన నిధులను సేకరించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.వన మహోత్సవంలో భాగంగా వరంగల్ కోటలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను కోరారు.అనంతరం మంత్రి శంభుని దేవాలయంలో అర్చకులు మంత్రి చే ప్రత్యేక పూజలు నిర్వహింప జేశారు. ఆలయంలోని పలు సమస్యలు సిబ్బంది మంత్రి దృష్టికి తీసుకురాగా, పరిష్కరించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్,భోగి సువర్ణ సురేష్, ఓని స్వర్ణలత భాస్కర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణవేణి, కుడా ప్రాజెక్ట్ అధికారి అజిత్ రెడ్డి,పురావస్తు, మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, ఇరిగేషన్, ఎండోమెంట్, ఎన్పీడీసీఎల్, వైద్య ఆరోగ్య సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘం ఆధ్వర్యంలో ఏపూరి రాజు మాదిగకు ఘన సన్మానం

**కోదాడ, ఆగస్టు 4 (నినాదం న్యూస్):** గత 20 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు ను బీసీ పట్టణంలో వ్యవసాయ మార్కెట్ లో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ లు మాట్లాడుతూ..ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో గత 20 సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ గారి వెన్నంటు ఉండి కోదాడ నియోజకవర్గ పరిధిలో వర్గీకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటూ నియోజకవర్గంలో గ్రామ గ్రామాన కమిటీలు వేస్తూ సంఘ బలోపేతానికి కృషిచేసి ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ముందుండి నడిపిన ఉద్యమ నాయకుడు ఏపూరి రాజు అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు భూక్య రవి నాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బచ్చలకూరి వెంకన్న, కోదాడ మండల ఎంఆర్పిఎస్ మండల ఇంచార్జ్ పిడమర్తి పెద వెంకట్రావు, ఎమ్మార్పీఎస్ కోదాడ మండల అధ్యక్షులు పిడమర్తి చిన్న వెంకట్రావు మాదిగ, బీసీ సంఘం నాయకులు దొంతగాని నాగేశ్వరావు గౌడ్ సురగాని పరశురాం రాజుల మని తేజ లిక్కి ఉపేందర్ పోలంపల్లి పందు తదితరులు పాల్గొన్నారు



## పబ్లిక్ క్లబ్ కోశాధికారిగా కక్కిరేణి శ్రీనివాస్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 ( నినాదం న్యూస్) :** సూర్యాపేట పట్టణ పబ్లిక్ క్లబ్ కోశాధికారిగా కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ నియమితులయ్యారు. మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గం ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి నాయకత్వంలో క్లబ్ అభివృద్ధిలో తోడ్పాటు అందిస్తానని తెలిపారు .ఈ సందర్భంగా కోశాధికారిగా ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలి

**కోదాడ,ఆగస్టు 4(నినాదం న్యూస్):** అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు ఆధ్వర్యంలో, ఆదివారం కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి సంతకాలతో కూడిన వినతిపత్రం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను రఘు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టుల చిరకాల స్వప్నం అయినా ఇళ్ల స్థలాలను మంజూరు చేసేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. సొంత ఇల్లు లేక అనేక మంది జర్నలిస్టులు, అద్దెలకు ఉంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ విషయంపై ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, సానుకూలంగా స్పందించి త్వరలోనే మీ సమస్య పరిష్కరిస్తా అని హామీ ఇచ్చారు. కోదాడ ఎమ్మెల్యేగా నేను, మంత్రిగా ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ మరియు హుజూర్ నగర్ అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నామని, తప్పనిసరిగా మీడియా సహకారం కావాలని ఈ సందర్భంగా ఆమె జర్నలిస్టుల ను కోరారు. ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన కోదాడను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేలా తోడ్పాటును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో.... అవుల మల్లికార్జున్, రాము, లక్ష్మణ్, గోపి, గణేష్, శ్రీకాంత్, నాగరాజు, నజీర్, వెంకట్ నారాయణ, గోపాల్, సైదులు, లింగయ్య, మల్లయ్య, నరేష్, సత్యరాజ్, శేఖర్, బసవయ్య, దినేష్ , లక్ష్మీనారాయణ, శ్రీహరి, రామారావు, సునీల్, మహిముద్, బండి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## 6న ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**చింతపల్లి, ఆగస్టు 4(నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఈనెల 6 వ తేదీన ఉదయం10.00 గంటలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పంపిణీ చేయనున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల లబ్ధిదారుల వివరాలను ఆయా గ్రామాలలోని పార్టీ బాధ్యులకు, పార్టీ ప్రజా ప్రతినిధులకు, మాజీ ప్రజాప్రతినిధులకు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు అదే విధంగా లబ్ధిదారులకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తెలియజేయాలని ఆయన కోరారు ఈ సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, హాజరు కావాలని ఆయన కోరారు.

## జయశంకర్ సార్ జయంతిని విజయవంతం చేయాలి



**కోదాడ,ఆగస్టు 4(నినాదం న్యూస్):** సమాజ చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు (చిన్ని) ఈనెల 6న కోదాడ పట్టణ ఎమ్మెస్ కళాశాల ఆవరణలో సమాజ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించు ప్రొఫెసర్ కొత్తపల్లిజయశంకర్ సార్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం ఎమ్మెస్ కళాశాలలో సమాజ చైతన్య వేదిక నూతన కార్యవర్గం ఎన్నికలో ఆయన పాల్గొని మాట్లాడారు. భవిష్యత్తులో సమాజ చైతన్యవంతానికి అనేక కార్యక్రమాలను చేపట్టినట్లు ఆయన తెలిపారు. కో కన్వీనర్ గా బంగారు నాగమణి సభ్యులుగా ఒక్క వంతుల నరసింహారావు డిఎన్ స్వామి పి గంగాధర్ రావు వి మట్టారెడ్డి ఎస్ నర్సిరెడ్డి వి అప్పిరెడ్డి జూలూరు వీరభద్రం మల్లయ్యలు ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి బడుగుల సాయిలు రాపర్తి రామ నరసయ్య భిక్షం విద్యావేత్తలు పాల్గొన్నారు

# మహిళ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





**కోదాడ, ఆగస్టు 4(నినాదం న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని, మహిళ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు.. కోదాడ నియోజకవర్గం లోని 5 మండలాలకు సంబంధించి మంజూరైన 291 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఆదివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. అనంతగిరి మండలం నుండి 37, చిలుకూరు 56, కోదాడ మండలం 116, మునగాల 52, నడిగూడెం 30 చెక్కులను ఆయా మండలాల అధ్యక్షులు, నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి సంక్షేమ పథకం గ్రామీణ ప్రాంతాలలోని పేదవాళ్లకు అందేలా కృషి చేయాలని పార్టీ నాయకులను కార్యకర్తలను కోరారు. ప్రజల సమస్యలు ఏమైనా ఉంటే తక్షణమే నా దృష్టికి తీసుకురావాలని కోరారు. కోదాడ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా భాగ్యస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ తాసిల్దార్ సాయి గౌడ, మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల రమేష్ ,మున్సిపల్ కౌన్సిలర్లు, కోదాడ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెరిక కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలి

- రాజకీయంగా చైతన్యవంతులు కావాలి
- ఆ సంఘం రాష్ట్ర నాయకులు

**కోదాడ,ఆగస్టు 4(నినాదం న్యూస్):** పెరిక కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు అన్నారు.ఆదివారం కోదాడ పట్టణంలోని పెరిక సంఘం భవనంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.పెరిక సంఘం గ్రామస్థాయి నుండి బలోపేతం కావాలని రాష్ట్ర నాయకత్వం పెరిక కులస్తుల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు.విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో రాణించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు.పెరిక కులస్తులు రాజ్యాధికారం కోసం ఐక్యంగా ఉండాలన్నారు.అనంతరం పెరిక హాస్టల్, పెరిక కళ్యాణమండపం నూతన కమిటీ ఎన్నిక కొరకు చర్చించారు.వచ్చే నెల 8వ తారీఖున కొత్త కమిటీని ఎన్నుకుంటామని అప్పటివరకు పాత కమిటీ కొనసాగుతుందని తెలిపారు. అనంతరం పెరిక కళ్యాణమండపం నిర్మాణానికి ముఖ్యపాత్ర పోషించిన మహాదాత తిపిరిశెట్టి. సూరయ్య మృతి పట్ల సంతాపం తెలుపుతూ వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జుట్టుకొండ. సత్యనారాయణ, అంగిరేకుల. నాగార్జున,కందుల. కోటేశ్వరరావు,వనపర్తి. లక్ష్మీనారాయణ,దొంగరి. వెంకటేశ్వర్లు, సుంకరి. అజయ్ కుమార్,పుల్లూరి. అచ్చయ్య, రామినేని. శ్రీనివాస్,హుస్నాబాద. రాజేష్ బొలిశెట్టి. కృష్ణయ్య, పత్తిపాక. జనార్ధన్, తోగరు. రమేష్, రామినేని. సత్యనారాయణ,కీతా. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు......



## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితికి బిజెపి అండగా ఉంటుంది



**కోదాడ,ఆగస్టు 4 (నినాదం న్యూస్):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితికి భారతీయ జనతా పార్టీ భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటుందని బిజెపి నాయకులు పేర్కొన్నారు. మాదిగ రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధంగా న్యాయబద్ధంగా విజయవంతంగా సాధించిన సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో ప్రధానమంత్రి మోడీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను అభినందిస్తూ అభినంద సభ ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో...ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీ ఏపూరి రాజుగారు ,బిజెపి నల్లగొండ పార్లమెంటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల మానిటరింగ్ కమిటీ కన్వీనర్ వంగవీటి శ్రీనివాస్ రావు బిజెపి రాష్ట్ర నాయకులు ఓరుగంటి కిట్టు, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకుడు బుక్యా రవి నాయక్ ,ఎమ్మార్పీఎస్ కోదాడ మండల అధ్యక్షుడు పిడమర్తి చిన వెంకట్రావ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 4 ( నినాదం న్యూస్):**
ప్రపంచ స్నేహితుల దినోత్సవ సందర్భంగా పట్టణంలోని ఒకటో వార్డు కుడ కుడ పిఎన్ఆర్ టౌన్ షిప్ లో స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా స్థానిక వార్డు కౌన్సిలర్ వేములకొండ పద్మను పిఎన్ఆర్ టౌన్ షిప్ కుటుంబ సభ్యులు ఆమెను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...... అన్ని బంధాల కన్నా స్నేహ బంధం ఎంతో విలువైందని అన్నారు. టౌన్ షిప్ జీవనం స్నేహ బంధానికి నిర్వచనం గా చెప్పవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, దోమకొండ రమేష్ ,రేసు రాములు, పర్వతాలు ,విమల కుమారి ,రజిత ,శైలజ ,సావిత్రి, అనిత, జ్యోతి, రమ, పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత



**కోదాడ,ఆగస్టు 4(నినాదం న్యూస్):**
అక్రమంగా తరలిస్తున్న 141 పశువులను అనంతగిరి పోలీసులు మండల పరిధిలోని శాంతినగర్ గ్రామ శివారులో ఆదివారం తెల్లవారుజామున పట్టుకున్నారు. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరణ ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ సమీపంలోని హనుమాన్ జంక్షన్ సంత నుండి 140 , నేలకొండపల్లి నుండి 1 దూడను మొత్తం 141 దూడలను అక్రమంగా రెండు డీసీఎంలు ఒక టాటా ఏసీ ట్రాలీ ఆటోలో తరలిస్తుండగా వాహనాలను స్వాధీనం చేసుకుని ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. ఆధీనంలోకి తీసుకున్న 141 దూడలను హైదరాబాద్, మఠంపల్లి గోశాలలకు సేఫ్ కస్టడీ నిమిత్తం తరలించినట్లుగా తెలిపారు.

## స్నేహితుని జ్ఞాపకార్థం అన్నదానం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 4 (నినాదం న్యూస్) :**
తమ చిన్ననాటి స్నేహితుడు వీర్లపాటి వెంకటేశ్వర్లు స్మృతులను స్మరించుకుంటూ ఆదివారం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు స్నేహితులు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి స్నేహితుడు ఉంటే కొండంత భరోసా ఉంటుందని తెలిపారు. స్నేహంలో చిన్నచిన్న సమస్యలు ఎదురైన సర్దుకు పోవాలని సూచించారు. స్నేహితుని పేరుమీద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

## మండల సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి



**కోదాడ,ఆగస్టు 4(నినాదం న్యూస్):**
అనంతగిరి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కోదాడ పట్టణ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి ని మండలంలో పార్టీస్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పలువురు ముఖ్య నాయకులు మండలంలోని ఉన్నటువంటి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. 14 ఏ, 14 బి కాలువలకు లైనింగ్ ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్న క్రమంలో గ్రామాలలో వ్యాధులు ప్రబలకుండా దోమల వ్యాప్తిని అరికట్టేందుకు స్ప్రే చేయించాలని సూచించారు. గత కొంతకాలంగా శిథిలావస్థలో ఉన్న పంచాయతీ భవనాలను ఏర్పాటు చేయాలని కోరారు. పలు అభివృద్ధి పనులకు సంబంధించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. నాయకులు చెప్పినటువంటి ప్రతి విషయాన్ని విన్నటువంటి ఎమ్మెల్యే తప్పనిసరిగా ప్రతి పని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## త్వరలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ళు

### -ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 4 (నినాదం న్యూస్) :**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు వాగ్దానాల్లో ఐదు నెరవేర్చామని, త్వరలో పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు, ప్లాటు వున్న వాళ్లకి కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఆదివారం నగరంలోని గెస్ట్ హౌజ్ కు విచ్చేసిన షబ్బీర్ ఆలీని ప్రజలు, వివిధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసారు. అనంతరం షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో పట్టణ, అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు ఎన్నికల్లో ఓటమిపాలైన మాట నిలబెట్టుకున్నామన్నారు. నిజామాబాద్ నగరాభివృద్ధికి ఎస్ డీఎఫ్ (స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్) ద్వారా పలు డివిజన్ లలో సిసి రోడ్ డ్రైనేజీలు, పలు కమ్యూనిటీలకు కాంపౌండ్ వాల్ అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రితో చర్చించి వారి ద్వారా 10 కోట్ల రూపాయలు పట్టణ అభివృద్ధి కోసం నిధులు తేవడం జరిగిందని ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరిగిందని, అదేవిధంగా మహిళలకు ప్రత్యేకంగా ఉచిత బస్సు ప్రయాణం, 500 కి గ్యాస్ సిలిండర్ అందించి నిజామాబాద్ పట్టణాన్ని అమృత్ నిధుల ద్వారా 300 కోట్ల రూపాయలు పట్టణానికి తీసుకువచ్చి నీటి సమస్య, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్య తీర్చి స్మార్ట్ సిటీగా తీర్చి దిద్దుతానన్నారు. అనంతరం పలువురు కార్పొరేటర్లు, ప్రజలు, కార్యకర్తలు నాయకులు షబ్బీర్ అలీ కి ఘనంగా సన్మానించారు.

# తెలంగాణలో ప్రపంచస్థాయి పర్యాటక ప్రదేశాలు ఎన్నో

- వాటిని జాతీయ, అంతర్జాతీయ పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాం
- క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ప్రణాళికలు రూపొందిస్తాం
- ఎన్నో అవకాశాలు, వనరులు ఉన్నప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో నిర్లక్ష్యం వహించింది : మంత్రి జూపల్లి కృష్ణారావు





**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 04 (నినాదం న్యూస్)** టూరిజం స్టడీ టూర్ లో భాగంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో.. పర్యాటక శాఖ మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేల బృందం సరళా సాగర్ ప్రాజెక్ట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని అన్నారు. తెలంగాణ ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, చారిత్రక, వారసత్వ సంపదకు నెలవుగా ఉందని తెలిపారు. ఎన్నో అవకాశాలు, వనరులు ఉన్నప్పటికీ గడచిన పది సంవత్సరాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పర్యాటక ప్రాంతాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఉమ్మడి పాలమూరులో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, పర్యాటకులను ఆకర్షించడం, పర్యాటక ప్రాంతాలను ప్రాచుర్యంలోకి తీసుకురావడం, మౌలిక వసతుల కల్పన, రహదారుల నిర్మాణం, తదితర అంశాలపై అధ్యాయనం చేస్తున్నామని వివరించారు. ఆసియా ఖండంలోనే రెండవదైన ఆటోమెటిక్ సైఫాన్ సిస్టం కలిగిన సరళా సాగర్ తో పాటు కోయిల్ సాగర్ ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. టెంపుల్ టూరిజంలో భాగంగా కురుమూర్తి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, వాకిటి శ్రీహరి, వంశీ కృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాజేష్ రెడ్డి, మేఘరెడ్డి, అనిరుధ్ రెడ్డి, సిడబ్ల్యుసి మెంబర్ చల్లా వంశీచంద్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనం పోటీలలో ట్రినిటి విద్యార్థుల ప్రతిభ






**చౌటుప్పల్ ఆగస్టు 4 (నినాదం న్యూస్ )**
సద్గురు ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్, లతా రాజా ఫౌండేషన్ సంయుక్తంగా జూలై 14న నిర్వహించిన" స్థిర చిత్ర పెయింటింగ్ " పోటీలలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం ట్రినిటీ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సబ్ జూనియర్ సీనియర్ కేటగిరీలలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో చౌటుప్పల్ ట్రినిటీ హైస్కూల్ నుంచి పల్లపు రష్మిక (3వ తరగతి) ప్రోత్సాహక బహుమతి, జూనియర్ కేటగిరీలో పందిరి శ్వేత (5వ తరగతి) ప్రతిభ కనబరిచి, బహుమతులకు ఎంపికయ్యారు. సికింద్రాబాద్ లోని మహేంద్ర హిల్స్ నందలి మహాబోధి బుద్ధ విహార్ లో సద్గురు ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ఫౌండర్ సత్యవోలు రాంబాబు ఆధ్వర్యంలో శనివారం రాత్రి బహుమతుల ప్రధాన ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ ఆంజనేయ రెడ్డి, బౌద్ధ గురువు లతా రాజా ఫౌండేషన్ నిర్వాకులు కేకే రాజా, డాక్టర్ దేవరపల్లి హరిప్రసాద్ హాజరయ్యారు. ఈ బహుమతులు సబ్ జూనియర్ కేటగిరి, సీనియర్ కేటగిరీగా విభజించి 1వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు అందజేశారు. సబ్ జూనియర్ కేటగిరీలో చిత్రలేఖన న్యాయ నిర్ణేతలుగా అరుణ్ కుమార్, రత్నం, ఎల్. రవికాంత్, సుధాకర్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల, డైరెక్టర్,ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ, స్కూల్ తరఫున అధిక సంఖ్య లో విద్యార్థులను చిత్రలేఖన పోటీలకు పంపినందుకు కెవిబి కృష్ణారావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పోటీలకు నగరంలోని 50స్కూల్స్ నుంచి 1,200మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారన్నారు. విద్యార్థులతో పాటు స్కూలుకు కూడా అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. చిత్రలేఖనంలో పాఠశాల విద్యార్థులు బహుమతులు సాధించడం గర్వంగా ఉందన్నారు. అనంతరం చిత్రలేఖన పోటీలో గెలుపొందిన విద్యార్థులు పల్లపు రష్మిక, పందిరి శ్వేత లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోడి బడా పారిశ్రామిక వేత్తలకు కోట్ల రూపాయలు మాఫీ చేయడం సరికాదు

### -ఎంపీ అరవింద్ పసుపు బోర్డ్ ఊసే లేదు
### -కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు




**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు (నినాదం న్యూస్) :**
నరేంద్రమోడీ ప్రభుత్వం బడా పారిశ్రామిక వేత్తలకు 30 లక్షల కోట్ల రూపాయలు బకాయిలు మాఫీ చేశారని, పేదలకు మాత్రం చెయ్యటానికి మనసు ఒప్పడం లేదని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు అన్నారు. ఆదివారం సిపిఐ పార్టీ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లాల రాజకీయ శిక్షణ తరగతులు, ఏఐటీయూసీ అభినందన సభ కార్యక్రమానికి విచ్చేసి ఆయన టి ఎన్ జీ ఓ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య వైద్యం ఉచితంగా అందిస్తే చాలని అప్పుడే ప్రజలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం గాని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గానీ బడ్జెట్ కేటాయింపు అనేది ఏమాత్రం పేద వాడికి అందుతుందో లేదో అని చూడకుండా లెక్కలు వేసి చూస్తున్నరే తప్ప ఎంతవరకు అందుతుందని చూడటం లేదని అన్నారు. ఈ రంగానికి ఇంత అంటూ బడ్జెట్ పెడుతున్నారని కానీ ఆ బడ్జెట్ పేదలకు పూర్తిగా లబ్ధి చేకూరడం లేదన్నారు. ఎమ్మెల్యేలను అసెంబ్లీకి పంపించేది ప్రజల సమస్యల మీద పోరాటం చేస్తారని గాని, వారి స్వలాభం కోసం కాదని గుర్తు చేశారు. పేదవాని తరుపున మాట్లాడేది ఒక్క సిపిఐ పార్టీ ఎర్ర జండా పార్టీ లేనని అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు ఏలిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, పేదవాని సమస్యలు మాత్రం తీరటం లేదన్నారు. పేదవాడు పేదవాడిగానే మిగులుతున్నాడని పేదవాని పక్షాన నిలిచే పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. నేను ఎక్కడికి వెళ్ళినా మాకు ఇవ్వి కావాలని ప్రజలు కోరుతున్నారని, మా సమస్యలు అసెంబ్లీలో లేవనేత్తాలని అడుగుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో సిపిఐ పార్టీకి మంచి రోజులు రానున్నాయని పూర్తి చేశారు. అసంఘటిత రంగ కార్మికులను దోపిడీ చేసేందుకు ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు. అంటూ వివిధ పేర్లతో ముందుకు వస్తున్నారన్నారు. అసంఘటిత రంగం కార్మికులు రెండు కోట్లకు పైగా ఉన్నారని ఈ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం అందించాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించాలని అన్నారు. ప్రతి పేదవానికి ఎంత చదివితే అంత విద్య, ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అసలైన పేదల పక్షాన పోరాడే జెండా సిపిఐ జెండా అన్నారు. అంతకుముందుగా సిపిఐ పార్టీ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సిపిఐ ఎమ్మెల్యే సాంబశివరావుకు సన్మానం చేశారు. అనంతరం వివిధ సంఘాల ఆధ్వర్యంలో సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య, సిపిఐ కార్యవర్గ సభ్యులు నాయకులు సాయిలు, విఠల్ గౌడ్, చక్రపాణి, వివిధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## వదిలి వేశామని ఒక్కరు.. ఫైన్ వేస్తామని మరొక్కరు

- పట్టుబడిన హిటాచిని వదిలివేసిన రెవెన్యూ అధికారులు
- రెవెన్యూ అధికారుల తీరుపై మొదటి నుంచి విమర్శలే?
- మట్టి తవ్వకందారులతో బేరసారాలకు దిగారనే అనుమానాలు



**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 04 (నినాదం న్యూస్)** జిల్లాకేంద్రంలోని మహబూబ్ నగర్ అర్బన్ కార్యాలయ అధికారుల తీరుపై మొదటి నుంచే సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఈ మధ్య కాలంలోనే డబుల్ బెడ్ రూంల కేటాయింపుల్లో అవినీతికి పాల్పడినట్లు గుర్తించి కొందరు అధికారులపై చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది. అధికారుల తీరుపై నిత్యం ఏదో ఒక విషయంపై విమర్శలు వస్తునే ఉన్నాయి. గత నెల 31న జిల్లా కేంద్రంలోని అయ్యప్పగుట్టపై అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నరని వెలుగులోకి రావడంతో హుటహుటిన స్థానిక రెవెన్యూ ఇన్సిపెక్టర్ , మరికొందరు కార్యాలయ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పడుతున్న హిటాచి వాహనాన్ని గుర్తించి తమ అదీనంలోకి తీసుకుని మట్టి తవ్వకాలను ఆపారు. అక్రమంగా మట్టి తవ్వకాలకు పాల్పడుతున్న వాహన యాజమానులపై చట్టరీత్య చర్యలు తీసుకోవడంతోపాటు జరిమానా విధించాల్సి ఉన్న హిటచిని వదిలివేసి అందుకు విరుద్ధంగా రెవెన్యూ అధికారులు వ్యవహరించారనే తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమమట్టి తవ్వకాలకు పాల్పడుతున్న వారికీ మేలు చేసే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నట్లు అరోపణలు వస్తున్నాయి.

హిటాచి వాహనాన్ని వదిలివేయడంపై అనుమానాలు ?

అక్రమంగా మట్టి తవ్వకాలకు పాల్పడుతున్న హిటాచి వాహనం యాజమానులు అందుకు సహకరించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోకుండా వదిలివేయడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. పట్టుబడిన రోజు గత నెల 31న స్థానిక ఆర్ ఐ కొందరు విలేఖరులతో అక్రమంగా మట్టి తవ్వకాలకు పాల్పడుతున్న హిటాచి వాహనాన్ని పట్టుకున్నమని, దానిని సీజ్ చేస్తామని ఫోన్లో వెల్లడించారు. కాగా అదే రోజు సాయంత్రం హిటాచిని వదిలివేశారు. ఇదే విషయంపై స్థానిక తహసిల్దార్ మాత్రం మట్టి తవ్వకాలను ఆపామని, మట్టి తవ్వకాలు జరగకుండా ప్రత్యేక టీంలు ఏర్పాటు చేశామని చెప్పి పట్టుబడిన హిటాచి విషయంపై వెల్లడించేందుకు జాగ్రత్త పడ్డారు. దీంతో రెవెన్యూ ఆర్ ఐ, తహసిల్దార్ చేరోమాట చెప్పుకుంటూ మట్టి తవ్వకం దారులకు మేలు చేయడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మట్టి తవ్వకందారులతో బేరసారాలకు దిగారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

మట్టి తవ్వకాలు జరగకుండా ఆపాం

– ఘన్సిరాం తహసిల్దార్, మహబూబ్నగర్ అర్బన్ తహసిల్దార్ కార్యాలయం

ప్లాటు యాజమాని తనకు కేటాయించిన ప్లాటు నుంచే మట్టిని తిస్తునని అంటున్నాడు. . తనకు ప్రభుత్వం కేటాయించిన ప్లాటులో మట్టిని తవ్వితే చర్యలు తీసుకుంటారా అని ప్రశ్నిస్తున్నారు. అందుకే హిటాచిని వదిలిపెట్టాం. 3ఫీట్ల లోతుల్లో మట్టి తవ్వకాలు చేయ్యరాదని చట్ట ప్రకారం తెలిసినా ప్లాటు యాజమాని అలా అంటున్నారు. అందుకే హిటాచిని వదిలివేశాం. మట్టి తవ్వకాలను ఆపుతామని చెప్పాం కదా

–హిటాచి వాహనానికి సార్ రూ.50వేలు కట్టాలని చెప్పారు అంటా ? నర్సింగ్ ఆర్ఐ మహబూబ్నగర్ అర్బన్ కార్యాలయం

బుధవారం పట్టుబడిన హిటాచి యాజమానికి రూ.50వేలు కట్టలని తహసిల్దార్ సార్ చెప్పారంటా కాని మేము పనులపై బీజీగా ఉన్నాం.సోమవారం మట్టి తవ్వకం దారులను తహశీల్దార్ సార్ పిలిపిస్తారంట . రూ. 50వేలు కాకపోయినా రూ.20వేలు అయినా వారితో కట్టిస్తా రంట. నోటీసుల విషయం సారుకే తెలియాలి.

# ఆధునిక వైద్య చికిత్సతో పక్షవాతానికి చెక్

- పక్షవాతం వచ్చిన నాలుగున్నర గంటల్లో వైద్య సేవలందిస్తే కాపాడవచ్చు
- పని ఒత్తిడి, జీవిన విధానమే పెరాలసీస్ కు కారణం
- నిజామాబాద్ లో తొలిసారి పక్షవాతానికి ఆదునిక వైద్యం
- ప్రముఖ ఇంటర్వేన్షనల్ న్యూరాలజిస్టు డా.వొజ్జెల విషువర్ధన్



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 4 (నినాదం న్యూస్) :** ప్రస్తుతం పక్షవాతం అనేది చిన్నపెద్ద తేడా లేకుండా అన్ని వయస్సుల వారికి వస్తున్న జబ్బు. అలాంటి పెరాల్సిస్ వచ్చిన రోగులకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. నగరంలోని ఖలీల్ వాడిలో గల విజయ హాస్పిటల్ లో తొలిసారిగా పక్షవాతానికి అత్యాధునిక శస్త్రచికిత్స అందించేందుకు ప్రముఖ ఇంటర్వేన్షనల్ న్యూరాలజిస్టు డా.వొజ్జెల విషువర్ధన్ వైద్య సేవలందిస్తున్నారు. ఖరీదైన వైద్యాన్ని హైదరాబాద్ లోనే కాకుండా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అందుబాటులోకి తెచ్చిన వైద్య సేవలపై డా.వొజ్జెల విష్ణువర్దన్ మాటల్లో . . . మన శరీరంలో హార్ట్ బీట్ అనేది లబ్ డబ్ అని కొట్టుకునే ప్రతిసారి రక్త ప్రసరణను చూపుతుంది. రక్తప్రసరణ మన శరీరంలో సాధారణంగా జరిగితే ఎలాంటి ఇబ్బందులు ఉండవని కానీ రక్తప్రసరణలో జరిగే ఇబ్బందులే పక్షవాతానికి కారణమౌతాయన్నారు. ఒకప్పుడు పెరాల్సిస్ అనేది పెద్ద వయస్సు మల్లిన వారికి మాత్రమే కనిపించే జబ్బు అని ప్రస్తుతం 30 నుంచి 40 ఏళ్ళ వయస్సు వారికి పక్షవాతం వస్తున్న వారి సంఖ్య క్రమంగా పెరిగిందన్నారు. మనిషి తీసుకునే ఆహారం, బీపీ, షుగర్, దుమపానం, మద్యపానం, ఒత్తిడి కారణంగా, రక్తంలో కొలోస్ట్రాల్ పెరుగడం వల్ల రక్తం చిక్కగా అయినప్పుడు ఎక్కడో ఒక దగ్గర రక్తం గడ్డకడుతుందన్నారు. ఎడమ చేయి, ఎడమ కాలు పని చేసే వద్ద బ్రెయిన్ లో రక్తం గడ్డ కడితే ఎడమ కాలు, ఎడమ చేతి పని చేయదని, అదే సమయంలో ఎడమ వైపు పక్షవాతం వస్తే రక్తం గడ్డ కడితే కను చూపు పోయే అవకాశం ఉందన్నారు. చిన్న మెదడు లో రక్తం గడ్డ కడితే తల తిరిగినట్లు, వాంతింగ్, మతి మరుపు వంటివి వస్తాయన్నారు. అర్ధాంతరంగా మనిషి కాలు చేయి పడిపోయిన, ఆకస్మాత్తుగా మూతివంకర పోయిన, స్పర్శ తెలియకపోయిన, నడుస్తుండగా తూలడం జరిగినా, చూపు మందగించిన, వినికిడి లోపించిన, మతిమరుపు వచ్చినప్పుడే వైద్యులను సంప్రదించాలన్నారు. పక్షవాతం రెండు విధాలుగా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. మెదడులో రక్తం గడ్డకట్టుకపోయి చిక్కగా అయి కూడా బ్రెయిన్ లో పక్షవాతం వస్తుంది. కొంత మందికి బ్రెయిన్ లో బ్లడ్ లీక్ అయి కూడా పక్షవాతం వస్తుంది. దానిని గుర్తించేందుకు సిటి స్కాన్ కానీ ఎంఆర్ఐ ద్వారా గుర్తించే అవకాశం ఉంటుంది. మెదడులో రక్తం లీక్ అయిన వారికి ఒకరకంగా వైద్య సేవలు, రక్తం గడ్డకట్టకపోయిన వారికి వైద్యం వేరే రకంగా ఉంటుంది. సిటి స్కాన్ లో, ఎంఆర్ లో వచ్చిన రిపోర్టుల ఆధారంగా సదరు పేషెంట్ కు పక్షవాతం రావడాన్ని విశ్లేషిస్తాం. బ్రెయిన్ ఆంజియోగ్రామ్, బ్రెయిన్ స్టెన్, బ్రెయిన్ కార్టెడ్ త్రోమ్బెక్టమి ఇలాంటి ప్రొసీజర్ తో పక్షవాతానికి మంచి వైద్యం అందించవచ్చు. సిటి స్కాన్ లో , ఎంఆర్ఐ లో వచ్చిన రిపోర్టుల ఆధారంగా రక్తం గడ్డకపోయిన (బ్లడ్ క్లాట్ )ను మళ్ళీ పలుచగా చేసేందుకు ఇంజక్షన్ ఇస్తాము. పక్షవాతం వచ్చిన పేషెంట్ ను నాలుగున్నర గంటల్లో ఆసుపత్రికి తరలిస్తే వైద్య సేవలు అందించి అతన్ని మామూలు మనిషిగా చేసే అవకాశం ఉంది. నరాలు చచ్చుబడి పోకముందే వైద్యున్ని సంప్రదించాలని, తీవ్రమైతే ప్రమాదం ఉంది .అలాంటి అత్యాధునిక వైద్య సేవలు విజయ హాస్పిటల్ లో అందిస్తున్నాం. రక్తం గడ్డకట్టుకపోతే ఒక ఇంజక్షన్ ద్వారా పలుచగా చేయడం ఒక విధానం. నిజామాబాద్ జిల్లాలో మొట్టమొదటి సారిగా అడ్వాన్స్ టెక్నాలజితో ఇంజక్షన్ ద్వారా రక్తం గడ్డకట్టుకపోయిన సమయంలో దానిని పలుచగా చేసేందుకు ప్రయత్నాలు చేస్తాం. ఒకవేళ ఇంజక్షన్ ఇచ్చిన తర్వాత కూడా రక్తం గడ్డకట్టుకపోయి ఉంటే పక్షవాతం శాశ్వతంగా ఉండిపోయే అవకాశం ఉంటుంది. ఆ సమయంలో మనిషి తోడ భాగంలోని నరాల నుంచి సన్నని వైర్ ద్వారా మెదడు వరకు పంపించి రక్తం గడ్డకట్టుపోయిన ప్రాంతంలో వైద్య సేవలందిస్తాం. దీంతో రక్త సరఫరాలో యధావిదిగా ఉంటుంది. దాని ద్వారా పక్షవాతం నుంచి విముక్తి కలుగుతుంది. హైదరాబాద్ వెళ్లకుండా తక్కువ ధరలతో పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరలో వైద్యం అందిస్తామన్నారు. హైదరాబాద్ లో జరిగే వైద్యం ఇప్పుడు నిజామాబాద్ లో జిల్లా ప్రజలకు అందుబాటులో ఉందన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష బరిలో రాచపల్లి సాగర్

**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల నేపథ్యంలో జమ్మికుంట మండల అధ్యక్ష పదవికి జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన రాచపల్లి సాగర్ పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా తనను ఆశీర్వదించాలని, ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్త ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకొని తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గతంలో ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశానని మచ్చలేని నాయకుడిగా ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నానని పార్టీ అధిష్టానం మేరకు కష్టపడి పని చేస్తున్నానని యువకులంతా ఒకసారి ఆలోచించి మీ అమూల్యమైన ఓటును తనకు వేసి గెలిపించి ఆశీర్వదించాలని ఆయన కోరారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బరిలో పర్లపెల్లి నాగరాజు

**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం న్యూస్)**



జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు పార్లపల్లి నాగరాజు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా పోటీలో ఉన్నాడు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యూత్ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా బరిలో ఉంటున్నానని యువకులంతా తనకు మీ అమూల్యమైన ఓటును వేసి నన్ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా గెలిపించాలని నాగరాజు కోరారు. గతంలో విద్యార్థి విభాగంలో పనిచేసే విశిష్ట సేవలు పార్టీకి అందించినానని మచ్చలేని నాయకుడిగా పార్టీ కోసం పార్టీ అభివృద్ధి కొరకు కష్టపడి పని చేస్తున్నానని ఈసారి యూత్ విభాగం నుండి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బరిలో ఉంటున్నానని జిల్లాలోని యువకులంతా తమ అమూల్యమైన ఓటు నాకు వేసి భారీ మెజారిటీతో గెలిపించి నన్ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఎక్కడ ఏ సమస్య ఉన్న ఒక్క ఫోన్ చేస్తే చాలు వచ్చి మీకు అండగా నిలబడతానని పార్టీ అధిష్టానం సూచనల మేరకు పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## బాణాల శ్యాంసుందర్ మృతి దిగ్భ్రాంతికి గురిచేసింది

- మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**కరీంనగర్, ఆగస్టు 4(నినాదం న్యూస్ )**



సీనియర్ పాత్రికేయుడు, న్యాయవాది బాణాల శ్యాంసుందర్ ఆదివారం హఠాన్మరణం చెందడం దిగ్భ్రాంతికి గురిచేసిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విలువలు,నిబద్ధతకు శ్యాంసుందర్ మారుపేరని ఎమ్మెల్యే కొనియాడారు. శంకరపట్నం, సైదాపూర్, హుజురాబాద్ లలో వివిధ పత్రికల్లో పని చేసిన శ్యాంసుందర్ ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, అధికారులతో సత్సంబంధాలు కొనసాగించారని,అందరితో మంచివాడుగా గుర్తింపు పొందారని ఆయన పేర్కొన్నారు. శ్యాంసుందర్ మృతికి ఆయన తీవ్ర సంతాపాన్ని,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఎస్టీ వర్గీకరణ జరిగితే ఎరుకల సమాజానికి న్యాయం

- ఎరుకల సంఘం




**కరీంనగర్, ఆగస్టు 4(నినాదం న్యూస్ )**

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని ఎస్సీ ఎస్టీలలో ఏబిసిడి వర్గీకరణ జరిగితే ఎరుకల సమాజానికి న్యాయం జరుగుతుందని ఎరుకల సంఘం నేతలు అన్నారు. ఆదివారం కరీంనగర్ సంఘ కార్యాలయంలోఎరుకల హక్కుల పోరాట సమితి, ఎరుకల సంఘం, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘ్, అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆదివాసి కుర్రు ఉద్యోగుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒలగుత్తుల పోచయ్య, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు, మానుపాటి రాజయ్య మాట్లాడుతూ ఎరుకల ప్రజలు ఉద్యోగానికి. విద్యకు ఆర్థికంగా దూరంగా ఉండి బతుకుతున్న సందర్భంగా ఉన్నయని ఏబిసిడి వర్గీకరణ ఎస్సీ, ఎస్టీ కులాల్లో జరుగుతే ఎరుకల కులానికి సరైన న్యాయం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ ఏబిసిడి వర్గీకరణలో ఎరుకల సమాజాన్ని గుర్తించి విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎరుకల నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఏ బి సి డి వర్గీకరణ ఎస్సీ ఎస్టీలలో ఎరుకల కులాన్ని ప్రభుత్వం అధికంగా గుర్తించి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎరుకల హక్కుల పోరాట సమితి మొగిలి శ్రీనివాస్. ఎరుకల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మానుపాటి రవి అడ్వకేట్, ఎరుకల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్. ఆదివాసి కుర్రు ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బిజిలి శ్రీనివాస్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం

**జమ్మికుంట,ఆగస్టు 4 (నినాదం న్యూస్)**

జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామ కార్యదర్శి ప్రత్యూష రెడ్డి బదిలీపై వెళ్లగా గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు ఆదివారం ఘనంగా సన్మానించారు. సాధారణ బదిలీల్లో భాగంగా జమ్మికుంట మండలంలో అనేక మంది గ్రామపంచాయతీ కార్యదర్శులు బదిలీలు కావడం జరిగింది. అందులో భాగంగా జమ్మికుంట మండలం వెంకటేశ్వరపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రత్యూష రెడ్డి ఇల్లందకుంట మండలం మల్యాల గ్రామానికి బదిలీ కాగా గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామపంచాయతీలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల కాలం ఈ గ్రామంలో ప్రజల సహకారంతో పాలకవర్గ అండతో విధులు నిర్వహించానని గ్రామపంచాయతీ సిబ్బంది సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విధి నిర్వహణలో గ్రామపంచాయతీ సిబ్బందికి కార్యదర్శి పూర్తిస్థాయిలో సహకరించారని సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసాల సారయ్య పుల్లూరు సారయ్య కొమ్ము శ్రీనివాస్ కొండబాబు బోయిని అంకుష్ బండారి శ్రీధర్ లింగారావు సాగర్ రావు కాంతారావు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్లలో ప్రమాదకర కోనో కార్పస్ చెట్ల తొలగింపు

**కోరుట్ల, ఆగస్టు 04 (నినాదం న్యూస్):**



హీరో పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన వెంటనే తన నియోజకవర్గంలోని ప్రజలకు అనారోగ్యం కలిగించే కోనో కార్పస్ చెట్లను తొలగించడానికి ఆదేశాలు చారి చేయడానికి ఇన్స్పిరేషన్‌గా తీసుకు న్నారో ఏంటో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మరో పవన్ కళ్యాణ్ అవతారమెత్తి పట్టణంలోని కోనో కార్పస్ చెట్లను తొలగించి ఆరోగ్యకరమైన చెట్లను నాటడానికి శ్రీకారం చుట్టారు. కోరుట్ల పట్టణ ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరమైన కోనో కార్పస్ చెట్లను ఆదివారము కోరుట్ల మున్సిపల్ అధికారులు తొలగిస్తున్నారు. ఎక్కడలేని విధంగా ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచించి మున్సిపల్ అధికారులు కోన కార్పస్ చెట్లను తొలగించడంపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం పట్టణ సుందరీకరణలో భాగంగా మున్సిపల్ అధికారులు ప్రధాన రహదారి డివైడర్ లో మరియు రోడ్డుకు ఇరువైపులా కోనో కార్పస్ చెట్లను నాటారు. కొన కార్పస్ చెట్ల వల్ల శ్వాసకోశ వ్యాధులతోపాటు భూగర్భ జలాలు దెబ్బతింటా యన్న వార్తలు రావడంతో వాటిని తొలగించాలని అధికారులకు కొంతకాలంగా పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. దీనితో మున్సిపల్ కమిషనర్ తిరుపతి ప్రజా



ప్రతినిధులు అధికారులతో చర్చించి కోనో కార్పస్ చెట్లను తొలగించి వాటి స్థానంలో కొబ్బరి, ఈత, అశోక చెట్ల నాటాలని నిర్ణయించారు. కోరుట్ల మున్సిపల్ అధికారులు చేపట్టిన పనులను ఆదర్శంగా తీసుకొని అన్ని గ్రామాలలో, మున్సిపాలిటీలో కోనో కార్పస్ చెట్లను తొలగించి, ప్రజలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ ఇచ్చే చెట్లను నాటాలని ప్రజలు కోరుతున్నారు.

### ప్రజలకు అనారోగ్యం కలిగించే కోనో కార్పస్ తొలగించడం సంతోషకరం

- రాచమడుగు శ్రీనివాసరావు



మా కోరుట్ల ప్రజల విజ్ఞప్తి మేరకు మున్సిపల్ అధికారులు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని కోనో కార్పస్ చెట్లను తొలగించడం చాలా సంతోష కరం. దీనిని ఆదర్శంగా తీసుకొని అన్ని గ్రామ పంచాయతీలలో మున్సిపాలిటీలలో ఈ ప్రమాదక రమైన చెట్లను తొలగించాలి. వాటిని తొలగించి ఆరోగ్యకరమైన ఆక్సిజన్ అందించే చెట్లను నాటాలి.

### ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు కోనో కార్పస్ చెట్లను తొలగిస్తున్నాం

- బట్టు తిరుపతి, కోరుట్ల మున్సిపల్ కమిషనర్.



పట్టణ ప్రజల విజ్ఞప్తి మేరకు పట్టణ ప్రముఖుల అభిప్రాయాలు తెలుసుకొని పట్టణంలో ఆరోగ్య కరమైన వాతావరణాన్ని అందించడానికి కోనో కార్పస్ చెట్లను తొలగించి.. కొబ్బరి, ఈత, అశోక చెట్ల తోపాటు పూల మొక్కలను నాటాలని నిర్ణయించాం. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావ రణ సృష్టించడానికి ఈ నిర్ణయం తీసుకున్నాం.

# కళా వైభవాన్ని చాటిచెప్పిన అల్ఫోర్స్ త్రిల్ 2024

- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. వరేందర్ రెడ్డి

**కరీంనగర్, ఆగస్టు 4 (నినాదం న్యూస్)**

సాంస్కృతిక కార్యక్రమాలతో నూతన ఉత్సాహం కలుగుతుందని వివిధ కార్యక్రమాలను చాలా ఉషారుగా పూర్తి చేయవచ్చనని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. వరేందర్ రెడ్డి స్థానిక ఒక ప్రవేట్ వేడుక మందిరంలో ఆకాశమే హద్దుగా త్రిల్ పేరుతో వైభవంగా నిర్వహించినటువంటి కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు వారు చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూల మాల వేసి సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు. నేడు చాలా మంది విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరుస్తున్నారని అనుకున్న లక్ష్యాలను చాలా సులభంగా ఛేదిస్తున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరు తరగతి గదుల్లో చాలా ఉత్తమంగా వ్యవహరించి, శ్రద్ధతో, ఏకాగ్రతతో అధ్యాపకులు భోదించే విషయాలను సమగ్రంగా విని విశ్లేషించుకోవాలని కోరారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు కావల్సిన వనరులను సమకూర్చి వారిని అగ్రషేనిలో నిలుపేందుకు విద్యార్థులు సంచలన విజయాలను నమోదు చేయడం చాలా అభినందనీయమని మొదటి నుండే ఉత్తమంగా వ్యవహరిస్తు చాలా చక్కటి పేరు ప్రఖ్యాతలను స్వంతం చేసుకోవడం వారి వ్యవహారా శైలికి ఒక గొప్ప నిదర్శనమని అభివర్ణించారు. గత 35 సం లుగా అల్ఫోర్స్ విద్యాసంస్థలు నిర్విరామంగా నారటకంగా కృషి



చేస్తున్నదని విద్యాభివృద్ధికై నూతన ఒరవడిని సృష్టిస్తు సమాజంలో వెలుబడుతున్న మార్పులకు అనుగుణంగా ప్రవేశపెడుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగడమే కాకుండా సంచలనాత్మక విజయాలను నమోదు చేస్తు నూతన అధ్యాయాలకు భీజం పోస్తున్నదని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను అన్ని రకాలుగా అభివృద్ధి పరచడమే ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, అధ్యాపకులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యం

- లక్ష్మీ పుత్రికకు సరస్వతీ కటాక్షం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రసాదించింది
- అమెరికాలో విద్య పూర్తి చేసి తెలంగాణ రైతులకు సేవ చేయాలి
- పావని చదువుల కోసం రూ.55 లక్షలు ఆర్థిక సాయం చేసిన ప్రభుత్వం
- హుజరాబాద్ నియోజకవర్గం బిడ్డకు దక్కిన అరుదైన గౌరవం
- ప్రతిభ ఉన్న విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది
- మామిడాల పల్లిలో పావని నీ అభినందించిన ప్రణవ్ బాబు



**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం న్యూస్)**

పట్టుదల ఉంటే మనిషి ఏదైనా సాధిస్తాడని దానికి నిదర్శనం మామిడాలపల్లి గ్రామానికి చెందిన మూల పావణి అని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. ప్రతిభ ఉన్న విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని,అమెరికాలో ఉన్నత చదువు చదవడానికి విద్యార్థినికి 55 లక్షల ఆర్థిక సాయం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని పేద విద్యార్థుల పట్ల ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని వారు అన్నారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ లో చదివి అమెరికాలో సీటు పొందిన విద్యార్థినికి మామిడాలపల్లిలోని నివాసానికి వెళ్లి అభినందించారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో పుట్టి చిన్ననాటి నుంచే చదువులో ప్రతిభ కనబరుస్తున్న సరస్వతీ పుత్రికకు అమెరికాలో ఉచితంగా మాస్టర్స్ చేసే అవకాశం వచ్చింది. ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ నుంచి అమెరికాలో ఉన్నత విద్య (మాస్టర్స్) అభ్యసించడానికి నలుగురు విద్యార్థులను ఫెలోషిప్తో ఎంపిక చేయగా,అందులో కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీలో బీఎస్సీ పూర్తిచేసిన వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన మూల పావని కూడా ఉన్నది. అమెరికాలోని అబరాన్ యూనివర్సిటీలో మాస్టర్స్ పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా రెండేళ్లకు ప్రభుత్వం 55.50 లక్షలు ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు ప్రకటించిన విషయం విధితమే కాగా అమెరికాలో ఉన్నద విద్య పూర్తి చేసి తెలంగాణ రైతులకు తాను నేర్చుకున్న విద్యను ఇక్కడ రైతులకు ఉపయోగపడేలా కృషి చేయాలని కోరారు రాష్ట్రంలో నలుగురు విద్యార్థులు ఎంపికగా అందులో హుజురాబాద్ వాసి ఉండడం గర్వకారణమని వారు అన్నారు. ఈ సందర్భంగా పావని తల్లిదండ్రులు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## చిన్ననాటి స్నేహితులతో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫ్రెండ్‌షిప్ డే

**కరీంనగర్, ఆగస్టు 4(నినాదం న్యూస్ )**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన చిన్ననాటి స్నేహితులు, సరస్వతి శిశు మందిర్ క్లాస్‌మేట్లతో ఆదివారం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. బండి సంజయ్ చిన్ననాటి స్నేహితులు 35 మంది హైదరాబాద్ వచ్చారు. ఎల్బీనగర్ సమీపంలో మన్సూరాబాద్ లో బండి సంజయ్ ఉన్నారని తెలుసుకున్న వారంతా అక్కడికి వచ్చారు. పుల్లూరి శ్రీనివాసరావు, బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సింగం మీనాకుమారి, బుట్టి మంజుల, కె.లత, పి.శ్రీదేవి, ఎం.శోభారాణి, చెన్నాడి ప్రవీణ్ రావు, తనుగుల శ్రీధర్, తోట ప్రకాశ్, నార్ల మహేందర్, పుల్లూరు శ్రీ రంగారావు, వైద్య సంజయ్, వెల్దండి వేణు మాధవ్, తాటిపల్లి శ్రీనివాస్, ముక్కా శ్రీధర్, భువనగిరి శ్రీధర్, చిటుమల్ల శ్రీనివాస్, గసిగంటి మోహన్, కామారపు నరేందర్, మేడిశెట్టి సంజయ్, చెరుకుతోట శ్రీనాథ్ రావు, రేపాల శ్రీనివాస్, శ్రీరామోజు యోగింద్రనాథ్, కాదర్ల వేణుమాధవ్ తదితరులంతా బండి సంజయ్‌ను కలిశారు. అనుకోకుండా వచ్చిన స్నేహితుల ఒదరినీ చూసిన బండి సంజయ్ అందరినీ పేరుపేరునా పలకరిస్తూ, పాత జ్ఞాపకాలను నెమరేసుకుంటూ సరదాగా గడిపారు. చిన్నప్పుడు చేసిన అల్లరి, దోస్తుల మధ్య జరిగిన చిన్న చిన్న గొడవలను గుర్తు చేసుకుని నవ్వుకున్నారు. ఈ సందర్భంగా సంజయ్ తన ఫ్రెండ్స్ అందరినీ పేరు పేరునా పలకరిస్తూ...ఎవరెవరు? ఎక్కడున్నారు? ఏం చేస్తున్నారు? అనే వివరాలను తెలుసుకోవడంతోపాటు వారి కుటుంబ క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత అందరితో కలిసి ఫోటోలు దిగారు. తన చిన్న నాటి స్నేహితుడిని కలవడంతో వాళ్లందరి ఆనందానికి అవధుల్లేవు. సంజయ్ బిజీబిజీగా ఉన్నప్పటికీ అక్కడే దాదాపు రెండు గంటలకుపైగా గడిపారు. స్నేహితులంతా కలిసి ప్రత్యేకంగా తీసుకొచ్చిన కేక్ ను సంజయ్ కు తినిపించారు. తిరిగి పయనమ య్యేటప్పుడు సైతం సంజయ్ ను కలిసి మళ్లీ కలుద్దాం ఈసారి ఏదైనా ఈవెంట్ పెట్టుకుందామని చెబుతూ వెళ్లిపోయారు.

## సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ



**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం న్యూస్)**

మానవసేవే మాధవసేవ అని నమ్మి పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న శ్రీ సత్య సాయి సేవ సమితి సభ్యులు ఆదివారం పట్టణం లోని శ్రీ సత్యసాయి మందిరంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సత్యం సావిత్రి డాక్టర్ జడల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది నిరుపేదలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు డాక్టర్ సత్యం సావిత్రి మాట్లాడుతూ, మానవసేవే మాధవ సేవ అని నమ్మిన పరమాత్ముడు శ్రీ సత్య సాయి బాబా అని వారు అన్నారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని వారి ఆశీస్సులతోనే పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ శిబిరానికి వచ్చిన లబ్ధిదారులకు ఉచితంగా పరీక్షలు చేసి వారికి కావలసిన మందులు అందించడం జరిగిందని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఉచిత కొలెస్ట్రాల్ ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను అందించినట్లు సమితి నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ డాక్టర్లు వి సత్యం సావిత్రి జడల శ్రీనివాస్ అపోలో ల్యాబ్ టెక్నీషియన్ తదితరులు పాల్గొన్నారు.

## చేప పిల్లలకు బదులు మత్స్యకారులకు నగదు పంపిణీ చేయాలి

- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సీఎం లేఖ

**జగిత్యాల, ఆగస్టు 04(నినాదం న్యూస్):**



రాష్ట్రంలోని మత్స్యకారులకు చేప పిల్లలకు బదులుగా, వాటి విలువను నగదు రూపకంగా పంపిణీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆదివారం సీఎం లేఖ రాసారు. రాష్ట్రంలోని మత్స్యకారులకు, వారి వృత్తిపరంగా ప్రోత్సాహకానికి, మత్స్య పారిశ్రామిక సొసైటీ పరిధులలో ఉన్న రాష్ట్రంలోని చెరువులు, కుంటల విస్తీర్ణతను పరిగణలోకి తీసుకొని విత్తనానికి సంబంధించిన చేప పిల్లలను పంపిణీ చేయబడే విధంగా, రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని అమలు చేపటుతున్న సంగతి దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్సీ లేఖ వ్రాసారు. చేప పిల్లల పంపిణికి సంబంధించి, చేప పిల్లలను సమకూర్చుటకు గత నెల జులై మాసంలో టెండర్ల ను పిలువగా, సంబంధిత చేప పిల్లల పంపిణీకి సంబంధించిన కాంట్రాక్టర్లు సిండికేట్‌గా కుమ్మక్కై పంపిణీ నిబంధనలు సడలింపు చేసే విధంగా, ఎవరూ కూడా పాల్గొనకుండ వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. చేప పిల్లల పంపిణీలో నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా చేప సైజ్ చెరువులలో చేప పిల్లల పంపిణీకి సంబంధించిన సంఖ్య లెక్కు ప్రధానమైందని అన్నారు. పంపిణి చేయబడే చేప పిల్లల నాణ్యత, సైజ్ సంఖ్య లెక్కకు సంబంధించి నిబంధనలు పాటింప చేయటం కష్టసాధ్యం, ఇబ్బందికరమని అన్నారు. ఈ పరిస్థితులలో, చెరువులలో చేప పిల్లల పంపిణీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ప్రత్యక్షంగా చేవ పిల్లల పంపిణీకి బదులు, వాటి విలువకు అనుగుణంగా, చెరువు విస్తీర్ణతను పరిగణలోకి తీసుకొని, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు నగదు రూపకంగా, గ్రాంటు విడుదల చేయ కలిగిన పై విధమైన అవకతవకలకు అవకాశాలు లేకుండ, మధ్య దళారులు కాంటాక్ట్ వ్యవస్థ జోక్యాన్ని నిలువరింప చేయు విధంగా ప్రభుత్వ శాఖ మత్స్యశాఖ, మత్స్య పారిశ్రామిక కోఆపరేటివ్ సొసైటీ లకు నిధులు కల్పించ కలిగిన రాష్ట్ర ప్రభుత్వం ఆశించిన ఫలాలు పొందే అవకాశముంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విత్తన చేప పిల్లల సేకరణకు, దాదాపు రూ. 100 కోట్లతో, ఈ ఆగష్టు మాసంలో రెండవ పర్యాయము టెండర్ ప్రక్రియ చేపట్టినట్టు తెలియచేస్తూ గుత్తదారు వ్యవస్థలో ఎవరైనా వారి వారి లాభాల వాటా చూసుకొని మాత్రమే కార్యక్రమాల అమలు అవకాశముండే పరిస్థితుల లో అటువంటి, మధ్య దళారుల వ్యవస్థను తొలగింప చేసే విధంగా, రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు చెరువులు, కుంటలలో, ప్రభుత్వ పరంగా రాయితీతో పంపిణీ చేయతలపెట్టే చేపపిల్లల స్థానే, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు మత్స్యశాఖ కో-ఆపరేటివ్ సొసైటీల కు, చెరువుల నీటి నిలువ, విస్తీర్ణతను పరిగణలోకి తీసుకొంటూ నగదు రూపకంగా గ్రాంటు పంపిణి చేయకలిగిన ప్రభుత్వం ఆశించిన ఫలితాలు పొందే అవకాశముండే పరిస్థితులలో ముఖ్యమంత్రి ఆ దిశగా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలని కరీంనగర్ పట్టభద్రుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి లేఖ రాశారు.

## అమృత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం

**జమ్మికుంట ఆగస్టు 4(నినాదం న్యూస్)**



జమ్మికుంట పట్టణంలోని అమృత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. అమృత హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో శ్వాస కోశ వ్యాధులతో బాధపడుతున్న 221 మంది రోగులకు అమృత సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ ప్రముఖ ఛాతి ప్రత్యేక వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్ విజేత రెడ్డి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. ఈ వైద్య శిబిరంలో రోగులకు శ్వాసకోశ వ్యాధులకు సంబంధించిన స్పైరో మెట్రి, ఎక్స్-రే, సిబిపి, ఈఎస్ఆర్ రక్త పరీక్షలు పూర్తి ఉచితంగా చేశారు. ఈ వైద్య శిబిరంలో ల్యాబ్ టెక్నీషియన్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్టేడియంలో స్నేహితుల దినోత్సవం



**కరీంనగర్, ఆగస్టు 4(నినాదం న్యూస్ )**

స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ తరపున వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మాజీ మేయర్ రవీందర్ సింగ్ ముఖ్య అతిథిగా వచ్చి మొక్కలు నాటి కేక్ కట్ చేశారు. వాకర్ సభ్యులందరూ ఒకరికి ఒకరు ఆలైబలై తీసుకుంటూ స్నేహితుల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ప్రతి ఒక్కరికి పేరుపేరునా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలి

- తెలంగాణ ఒకేషనల్ టీచర్స్ అసోసియేషన్

**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం న్యూస్)**

రాష్ట్రంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం అయినటువంటి పి.ఆర్.టి.యు.టిఎస్ అనుబంధంగా కొనసాగుతున్నందున టివిటీఏ సంఘం ప్రభుత్వ మోడల్ స్కూల్,జడ్పీ పాఠశాలలు,కేజీబీవీలలో పనిచేస్తున్న ఒకేషనల్ ట్రైనర్ లు ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా సభ్యత్వం తీసుకోవాలని తెలంగాణ ఒకేషనల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇంజం శివకుమార్,ప్రధాన కార్యదర్శి చెరుకూరి రాములు,హరీష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పి.ఆర్.టి.యు.టి.ఎస్ యూనియన్ తో సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కావున ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకొని ప్రగతిపథానికి ముందుకు వేయాలని కోరారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం న్యూస్)**

జమ్మికుంట పట్టణంలోని 2003-04 జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బాయ్స్ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి 12 మంది ఉపాధ్యాయులతో పాటు 120 మంది పూర్వ విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 20 సంవత్సరాల క్రింద జరిగిన తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని అప్పటి చిలిపి పనులను గుర్తు చేసుకొని ఉల్లాసంగా గడిపారు. అంతరం విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను సన్మానించుకోవడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఇదే రోజు స్నేహితుల దినోత్సవం రావడంతో విద్యార్థులు కేక్ కట్ చేసిన సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన నరేష్ రాము అక్బర్ నావాజ్ అంజు సతీష్ కిట్టు శేఖర్ శృతి సంధ్య మానస లత స్వప ప్రతి ఒక్కరిని అభినందించారు.



# ఎనర్జీ డ్రింక్ మంచిదేనా..?

**పిల్లలు పుట్టాక వారి ఎదుగుదల కోసం పేరెంట్స్ ఎన్నో రకాలుగా ఆలోచిస్తారు. ఫుడ్స్‌లో అనేక చేంజెస్ చేస్తారు. ఇందులో భాగంగా, ప్రతీ తల్లి తమ పిల్లలకి పాలలో ఎనర్జీ డ్రింక్ కలిపి ఇస్తారు. ఇక ఆయా పౌడర్స్ కూడా పిల్లలకి ఇష్టమయ్యేలా వాటిని తియ్యగా, రకరకాల ఫ్లేవర్స్‌లో తయారు చేస్తున్నారు.**



**ఎనర్జీ డ్రింక్ పౌడర్... ఈ ఎనర్జీ డ్రింక్ పౌడర్స్‌లో ఎక్కువగా ప్రోటీన్ కార్బోహైడ్రేట్స్, ఉంటాయి. అంతేకంటే ఎక్కువగా చక్కెర కూడా ఉంటుంది. అయితే, వీటిని పిల్లలకి ఎక్కువగా ఇవ్వడం అంత మంచిది కాదు. దీని వల్ల పిల్లల్లోనూ డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉంది.**



**పంచదార...** ఈ ఎనర్జీ డ్రింక్స్‌లో పోషకాలు ఉన్నప్పటికీ, ఇందులో ఎక్కువగా రుచికోసం స్వీటెనర్స్, తీపి ఉంటుంది. ఇవి మనకి మేలు చేయడం కంటే ఎక్కువగా నష్టాన్నే మిగిలుస్తాయి. నిజానికీ ఎనర్జీ డ్రింక్‌తో లభించే పోషకాలన్నీ సహజ ఆహార పదార్థాలతో లభిస్తాయి.



**ఆహారం...**
ఎనర్జీ డ్రింక్స్‌లోని పోషకాలు శక్తిని అందిస్తాయి. అదే సమయంలో బిడ్డకు కావాల్సిన ప్రోటీన్స్, శక్తి, కార్బోహైడ్రేట్స్ కావాలంటే సహజంగా ఆహారం ద్వారా తీసుకుంటే మంచిది . ఇందుకోసం కూరగాయలు, పండ్లు, నట్స్, హోల్ గ్రెయిన్స్ ఇస్తే మంచిది.

**పెద్దవారికి...** మరి పెద్దవారు ఈ డ్రింక్‌ని తీసుకోవచ్చా అంటే అది కూడా మంచిది కాదు అంటున్నారు నిపుణులు. వీటిని అప్పుడప్పుడు తాగితే మంచిదే. కానీ, రెగ్యులర్‌గా తీసుకుంటే మనం అడిక్ట్ అయిపోయినట్లే. ఆ డ్రింక్ లేకుండా ఉండాలంటే కష్టమవుతుంది. దీనిని అధిగమించేందుకు పాలలో తియ్యగా ఉండేందుకు తేనె, బెల్లం పొడి వంటివి కలిపి తీసుకోవచ్చు. వీటిని కూడా తక్కువ పరిమాణంలోనే కలపాలి.



# సోంపుతో రక్తం శుద్ధి

**పాలు, సోంపు రెండు కూడా విడివిడిగా ఎన్నో ప్రయోజనాలు కలిగి ఉంటాయి. ఇందులో విటమిన్స్, ఖనిజాల వంటి గుణాలు ఉన్నాయి. ఈ రెండింటి కలయిక అద్భుత లాభాలను అందిస్తుంది.**



**ఎలా తయారు చేయాలి..** గిన్నెలో పాలు, అరచెంచా సోంపు వేయాలి. దీనిని కనీసం 5 నిమిషాలు మరిగించాలి. మీకు అవసరమనుకుంటే తేనె, బెల్లం వేయండి. దీనిని అలానే తాగొచ్చు. లేద వడపోసి తాగొచ్చు.



**జీర్ణ సమస్యలు..** ఇది గ్యాస్ట్రిక్ ఎంజైమ్స్ ఉత్పత్తి పెరుగుతుంది. దీని ద్వారా జీర్ణ సమస్యలు దూరమవుతాయి. జీర్ణ వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. రెగ్యులర్‌గా తాగితే లాభం ఉంటుంది.
**రక్తహీనత...**ఐరన్, పొటాషియంలు ఎక్కువగా ఉన్న ఈ పాలని తీసుకుంటే బాడీకి కావాల్సిన ఐరన్ అందుతుంది. బ్లడ్‌లో షుగర్ లెవల్స్‌ని బ్యాలెన్స్ చేసి రక్తహీనతని దూరం చేస్తుంది.





**సమస్యల పరిష్కారానికి...** యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉన్న ఈ పాలను తాగితే క్యాన్సర్, అధికబరువు, గుండె సమస్యలు,షుగర్ వంటి అనేక సమస్యల్ని కంట్రోల్ చేస్తాయి. దీంతో పాటు, ఈ పాలలో ఫైటో న్యూట్రియెంట్స్ ఉంటాయి. ఇవి శ్వాసకోశ వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడతాయి.
**గుండె ఆరోగ్యానికి...** ఈ పాలలో కాల్షియం, పొటాషియం, ఫైబర్, మెగ్నీషియంలు ఉన్నాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడే కొలెస్ట్రాల్‌ని బ్యాలెన్స్ చేయడంలో హెల్ప్ చేస్తుంది. కాబట్టి, ఈ పాలను హ్యాపీగా తీసుకోవడం మంచిది.




**కంటి సమస్యలు...** కంటి సంబంధిత సమస్యలు ఉన్న వారు ఓ గ్లాసు సోంపు పాలని తీసుకోవాలి. దీని వల్ల ఇది పొర ఏర్పడకుండా చేస్తుంది.
**చర్మ ఆరోగ్యానికి...** అంతేకాదు.. ఈ పాలు తాగితే రక్తం శుద్ధి అవుతుంది. దీంతో మొటిమలు తగ్గుతాయి. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు అందుకోసం హెల్ప్ చేస్తాయి.
**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# అవని



### మధుమేహులు ఈ పండ్లు తీసుకుంటే
## ఆరోగ్యానికి మేలు

ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని మధుమేహం బాధిస్తోంది. అనారోగ్యకర జీవనశైలి, వంశపారం పర్యంగా ఇలా కారణమేదైనా మధుమేహం ఎందరినో వెంటాడుతోంది. మధుమేహం బారిన పడితే దీన్ని రివర్స్ చేయలేకున్నా సరైన నిర్ణయాలు, ఆరోగ్యం, వ్యాయామం ద్వారా అదుపులో ఉంచుకోవచ్చు. మధుమేహ నియంత్రణలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని వైద్యులు చెబుతుంటారు. మన ఆహారంలో ఏం చేర్చుకోవాలి, వేటికి దూరంగా ఉండాలనే దానిపై మధుమేహులకు పూర్తి అవగాహన ఉండాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇక ప్రతిరోజూ ఓ యాపిల్ తింటే వైద్యుడికి దూరంగా ఉండవచ్చనే నానుడి మధుమేహం విషయంలోనూ సరైనదే అంటారు వైద్య నిపుణులు. యాపిల్‌లో ఫైబర్ అధికంగా ఉండటంతో ఇది మధుమేహంతో బాధపడేవారికి మేలు చేస్తుంది. యాపిల్ తీసుకోవడంతో శరీరంలో తక్షణమే బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరగవు. అయితే మితంగా తీసుకుంటే దీని సత్ఫలితాలు పొందవచ్చు. ఇక యాపిల్‌తో పాటు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన జామ పండ్లను తీసుకోవచ్చు. తొక్క తీసి జామ పండ్లను తీసుకుంటే మెరుగైన ఫలితాలు వస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. యాపిల్, జామతో పాటు మధుమేహులు ఆరెంజ్, కివీ పండ్లను తీసుకోవచ్చు. మరోవైపు మధుమేహంతో బాధపడేవారు మామిడి, లిచి, ద్రాక్ష, అరటి పండ్లకు దూరంగా ఉండాలని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.



# నినాదం మార్కెట్
# NINADAM MARKET

### ప్లాట్‌ఫామ్ ఫీజుతో జొమాటోకు
## రూ.83 కోట్ల ఆదాయం




**ఢిల్లీ:** ప్రముఖ ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ జొమాటో ప్లాట్‌ఫామ్ ఫీజు రూపంలో ఈ ఏడాది మార్చి నాటికి రూ.83 కోట్లు వసూలు చేసింది. గత ఏడాది ఆగస్టు నుంచి ఈ రుసుమును కస్టమర్ల ఆర్డర్లపై విధిస్తున్న విషయం తెలిసిందే. గత ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం పుంజుకోవడానికి ఈ ఫీజూ ఒక కారణమని కంపెనీ తెలిపింది. 2024 మార్చితో ముగిసిన ఆర్థిక ఏడాదిలో జొమాటో సర్దుబాటు చేసిన ఆదాయం 27 శాతం పెరిగి రూ.7,792 కోట్లకు పెరిగింది. గోల్డ్ కస్టమర్లకు ఇచ్చే ఉచిత డెలివరీ వల్ల కొంత రాబడి తగ్గింది.అయితే అధిక ఆదాయం ప్లాట్‌ఫామ్ ఫీజు, ఆర్డర్ల సంఖ్య పెరగడం సహా ఇతర మార్గాల ద్వారా సమకూరిందని జొమాటో తెలిపింది. మరోవైపు గత ఏడాదిలో రాత్రి పొద్దుపోయాక వచ్చిన ఆర్డర్లలో అత్యధికం దిల్లీ నుంచేనని తెలిపింది. ఉదయం అల్పాహారం ఆర్డర్లు బెంగళూరు నుంచి ఎక్కువగా అందాయని వెల్లడించింది. జొమాటో గత ఏడాది ఆగస్టు నుంచి ఆర్డర్‌పై రూ.రెండుతో ప్లాట్‌ఫామ్ ఫీజు వసూలు చేయడాన్ని ప్రారంభించింది. క్రమంగా దాన్ని కీలక నగరాల్లో రూ.ఆరుకు పెంచింది. దీని ప్రత్యర్థి సంస్థ స్విగ్గీ సైతం ఈ తరహా రుసుము వసూలు చేస్తోంది. తద్వారా ఈ సంస్థలు తమ లాభదాయకతను పెంచుకునేందుకు యత్నిస్తున్నాయి.

## వడ్డీరేట్లలో మార్పులు ఉండబోవు..




కీలకంగా పరిగణించే రెపోరేటును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 6.5శాతం వద్దే యథాతథంగా కొనసాగించే అవకాశం ఉందని ఆర్థిక రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ ప్రస్తుతం వడ్డీ రేట్లను అలాగే ఉంచాలని నిర్ణయం తీసుకుంది. రానున్న నెలల్లో ద్రవ్య విధాన సడలింపులు ఉండనున్నట్లు సూచనలు జారీ చేసింది. దీంతో వడ్డీ రేట్లు పెరగకపోవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో వడ్డీరేట్ల సవరణ విషయంలో ఆర్‌బీఐ.. అమెరికా ద్రవ్య విధాన వైఖరిని నిశితంగా పరిశీలిస్తోంది. వడ్డీ రేటు 6.5శాతం వద్ద ఉన్నప్పటికీ ఆర్థిక వృద్ధి పుంజుకుంటున్నందున మానిటరీ పాలసీ కమిటీ కూడా రేటు తగ్గింపునకు దూరంగా ఉండొచ్చని భావిస్తున్నారు. ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలో 'ద్రవ్య పరపతి విధాన కిమిటీ' ఆగస్టు 6– 8 మధ్య సమావేశం కానుంది. సమావేశ నిర్ణయాలను ఆగస్టు 8న దాస్ ప్రకటించనున్నారు. గత ఏడాది ఫిబ్రవరి నుంచి వడ్డీరేట్లు యథాతథంగా కొనసాగుతున్న విషయం తెలిసిందే.

# రూ.27వేల కోట్లు ఖర్చు చేసి..
## 27వేల ఉద్యోగాలు కల్పిస్తున్న రతన్ టాటా

కొన్నేళ్ల క్రితం దేశంలోని అతిపెద్ద పారిశ్రామికవేత్తలలో ఒకరైన రతన్ టాటాకు ఒక కల వచ్చింది. ఆ కల స్వదేశీ సెమీకండక్టర్ చిప్. తద్వారా భారత్‌తో సహా చైనాపై ప్రపంచం ఆధారపడటం తగ్గుతుంది. ఇప్పుడు ఆ కల త్వరలో నెరవేరే అవకాశం కనిపిస్తోంది. ఎందుకంటే అస్సాంలో దేశంలోనే తొలి సెమీ కండక్టర్ ప్లాంట్ నిర్మాణానికి శనివారం శంకుస్థాపన జరిగింది. మోరిగావ్ జిల్లాలోని జాగిరోడ్‌లో వీరి భూమి పూజ చేశారు. దాదాపు రూ.27 వేల కోట్లతో నిర్మిస్తున్న ఈ ప్లాంట్‌లో వేలాది మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. మరోవైపు, దేశంలో ప్రతిరోజూ కోట్లాది సెమీకండక్టర్ చిప్‌లు తయారవుతాయి. అంటే సెమీ కండక్టర్ చిప్‌ల తయారీలో గుత్తాధిపత్యాన్ని కలిగి ఉన్న చైనా.. ప్రపంచంలోని ఎంపిక చేసిన దేశాలపై భారతదేశం ఆధారపడటం ఆగిపోతుంది. కొన్ని సంవత్సరాలలో భారతదేశం సెమీకండక్టర్ చిప్‌ల ఎగుమతిదారుగా మారే మార్గంలో కనిపిస్తుంది. ఈ సందర్భంగా రతన్ టాటా మౌలుడా టాటా సన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ చేతుల మీదుగా తన సందేశాన్ని కూడా పంపారు. ఇందులో ఆయన ఈ ప్లాంట్ కు శుభాకాంక్షలు తెలిపారు. అస్సాంలో నిర్మించబోతున్న ఈ ప్లాంట్ దేశంలో చిప్ కొరతను తీర్చడమే కాకుండా, రాష్ట్రంలోని ఉద్యోగ సమస్యను కూడా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తుంది. ప్రస్తుతం దేశంలోని యువతకు ఇది చాలా ముఖ్యం. టాటా ఎలక్ట్రానిక్స్ శనివారం అస్సాంలో రూ. 27,000 కోట్ల చిప్ అసెంబ్లింగ్ ప్లాంట్ నిర్మాణాన్ని ప్రారంభించింది. ఇది వచ్చే ఏడాది పని చేయనుంది. ఈ ప్లాంట్ ప్రారంభంతో 27,000 ఉద్యోగాలు వస్తాయని అంచనా. శనివారం భూమి పూజ రోజున అస్సాం ముఖ్యమంత్రితో పాటు టాటా సన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ కూడా హాజరయ్యారు. ఈ ప్లాంట్‌కు మాజీ ఛైర్మన్ రతన్ టాటా శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖరన్ మాట్లాడుతూ.. అసోంకు చెందిన 1000 మందికి తమ సంస్థ ఇప్పటికే ఉపాధి కల్పించిందని తెలిపారు. రానున్న రోజుల్లో ఈ ప్లాంట్ పూర్తి స్థాయిలో పని చేస్తే 27 వేల మందికి పైగా ఉద్యోగాలు లభిస్తాయి. ఇందులో 15 వేలకు పైగా ప్రత్యక్ష ఉద్యోగాలు, పరోక్షంగా 12 వేలకు పైగా ఉద్యోగాలు సృష్టించబడతాయి. శరవేగంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ఈ ప్లాంట్ నిర్మాణం 2025 నాటికి పూర్తవుతుందని, దీని ఆపరేషన్ కూడా ప్రారంభమవుతుందని భావిస్తున్నాం. ఈ సందర్భంగా అసోం ముఖ్యమంత్రి హేమంత్ బిస్వా శర్మ మాట్లాడుతూ.. అసోం ప్రజలకు ఇది 'గోల్డెన్ డే' అన్నారు. ఈ సంకల్పానికి ప్రధాని నరేంద్ర మోడీకి, టాటా సన్స్ లిమిటెడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడంలో కంపెనీకి ఎలాంటి ఇబ్బందులు ఉండవని, అస్సాం ప్రజలు దీనికి ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటారని టాటా సన్స్ లిమిటెడ్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్‌కు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో తీవ్రవాద కార్యకలాపాలు తగ్గుముఖం పట్టిన తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి చాలా తక్కువ ప్రైవేట్ కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి. టాటాలు అస్సాంకు కొత్తేమీ కాదు. టీ పరిశ్రమ, క్యాన్సర్ సంరక్షణ, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు, ఆటోమోటివ్, ఇప్పుడు ఎలక్ట్రానిక్స్ వంటి అనేక రంగాలలో వారు ఇక్కడ పనిచేస్తున్నారని శర్మ చెప్పారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. ప్రాజెక్టుకు



ఆమోదం తెలిపిన ఐదు నెలల స్వల్ప వ్యవధిలోనే ప్లాంట్ నిర్మాణాన్ని ప్రారంభించామన్నారు. ఇది రోజుకు దాదాపు 4.83 కోట్ల చిప్‌లను తయారు చేస్తుంది. ఈ ప్లాంట్‌లోని ప్రత్యేకత ఏమిటంటే, ఈ ప్లాంట్‌లో ఉపయోగించిన మూడు ప్రధాన సాంకేతిక పరిజ్ఞానాలు భారతదేశంలోనే అభివృద్ధి చేయబడ్డాయి. టాటా ప్లాంట్‌లో తయారైన చిప్‌లను ఎలక్ట్రిక్ వాహనాలతోపాటు వివిధ వాహనాల్లో వినియోగిస్తామని మంత్రి తెలిపారు. కమ్యూనికేషన్, నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలు, 5జీ, రూటర్లు తదితరాలను తయారు చేసే ప్రతి పెద్ద కంపెనీ ఈ చిప్‌లను ఉపయోగిస్తుందని చెప్పారు. సెమీకండక్టర్ ప్రాథమిక పరిశ్రమ అని వైష్ణవ్ అన్నారు. సెమీకండక్టర్ యూనిట్ వచ్చినప్పుడల్లా, చాలా సపోర్టింగ్ ఉద్యోగాలు సృష్టించబడతాయి. పర్యావరణ వ్యవస్థ చాలా క్లిష్టంగా ఉండటమే దీనికి కారణం, మదర్ యూనిట్ వలె ఒకే సమయంలో అనేక యూనిట్లు ఉనికిలోకి వస్తాయి. భారత్ సెమీకండక్టర్ మిషన్‌లో 85,000 మంది నైపుణ్యం కలిగిన నిపుణులను సిద్ధం చేయడమే ప్రధాన భాగమని, ఈశాన్య ప్రాంతంలోని 9 ఇన్‌స్టిట్యూట్‌లు దీని పనిని ప్రారంభించాయని మంత్రి తెలిపారు.

### ఫోన్ తరచూ హ్యాంగ్ అవుతోందా..?
## ఈ టిప్స్ ట్రై చేయండి



ఎంతో ఇష్టపడి తీసుకున్న ఫోన్.. ఒక్కోసారి ముఖ్యమైన వ్యక్తులతో సంభాషిస్తున్నప్పుడు ఆగిపోతుంటుంది. ఎవరికైనా అత్యవసరంగా మెసేజ్ పంపాలనుకున్నప్పుడు నిలిచిపోతుంటుంది. ఫోన్ ఇలా హఠాత్తుగా నిలిచిపోతుండటం చాలా మందికి జరుగుతూనే ఉంటుంది. ప్రస్తుతం జీవిస్తున్న స్మార్ట్ ప్రపంచంలో మొబైల్ లేకపోతే చాలా పనులు నిలిచిపోతాయి. అలాంటిది తరచూ ఇలాంటి పరిస్థితి ఎదుర్కోవాల్సి వస్తే.. అంతే సంగతులు! ఒకవేళ మీ ఫోన్ కూడా హ్యాంగ్ అవుతుంటే ఈ టిప్స్ ట్రై చేయండి. డిలీట్ చేయండి: తెలియకుండానే ఫోన్‌లో స్టోరేజీ ఫుల్ అయిపోతుంటుంది. కెపాసిటీకి దగ్గరగా స్టోరేజీ వస్తే ఫోన్ నెమ్మదించడం, హ్యాంగ్ అవ్వడం సహజం. వెంటనే అనవసరపు సందేశాలు, వీడియోలు, ఫొటోలను డిలీజ్ చేయండి.
అన్‌ఇన్‌స్టాల్: ఏదో అవసరం అంటూ కొన్ని యాప్‌లను ఇన్‌స్టాల్ చేస్తుంటాం. అవసరం తీరాక దాన్ని తొలగించడం మర్చిపోతుంటాం. ఇలా మనకు తెలియకుండానే ఫోన్‌లో వాడని యాప్స్ పెరిగిపోతుంటాయి. వాటిని వెంటనే అన్‌ఇన్‌స్టాల్ చేయండి.
9 నిమిషాల్లో ఛార్జింగ్.. 965 కి.మీ. ప్రయాణం!
క్లియర్ క్యాచీ: కొన్ని సార్లు యాప్‌లు నిక్షిప్తం చేసుకున్న అధిక క్యాచీ కారణంగా మొబైల్ పనితీరుపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మొదట దాన్ని తొలగించండి. దీని కోసం '%ంవ్ఆఅస్త్రం%' లోకి వెళ్లి '%ర్శీత్ఘుస్త్రవ%' ఆప్షన్ ఎంచుకోండి. అనంతరం లోకి వెళ్లి.. సంబంధిత యాప్‌ను సెలక్ట్ చేయగానే.. క్లియర్ క్యాచీ ఆప్షన్ కనిపిస్తుంది. దాన్ని క్లిక్ చేస్తే సరి.
అప్‌డేట్: తరచూ సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయడం చాలా ముఖ్యం. దీంతో ఫోన్‌లో సరికొత్త ఫీచర్లు వచ్చి చేరుతుంటాయి. ఫోన్ వేగం పెరుగుతుంది. దీంతో పాటు హోం స్క్రీన్‌పై ఉండే విడ్జెట్‌లను తొలగించండి. ఇవి కూడా ఫోన్ హ్యాంగ్ అవ్వడానికి ఓ కారణం.
మాల్‌వేర్ చెక్: వైరస్ డిటెక్టింగ్ యాప్ ఫోన్‌కు రక్షణ అందిస్తుంది. దీన్ని ఇన్‌స్టాల్ చేస్తే ఫోన్‌లో ఏదైనా సాఫ్ట్‌వేర్ వైరస్ వచ్చి చేరితే వెంటనే కనిపెట్టి మీకు సమాచారం అందిస్తుంది.
రీస్టార్ట్ : ఫోన్ హ్యాంగ్ అవుతున్న సమయాల్లో రీస్టార్ట్ చేయడం మరో ఆప్షన్. రీస్టార్ట్ చేయడం ద్వారా ఫోన్‌లోని అప్లికేషన్స్ రీసెట్ అవుతాయి.

# ప్రయాస ప్రాంగణం

## అస్తవ్యస్తంగా మంచిర్యాల పట్టణ ప్రాంతంలో బస్టాండ్ దుస్థితి




- తాగేందుకు నీరు కరువు
- కంపుకొడుతున్న మరుగుదొడ్లు
- చినుకుపడితే రహదారిపై నడక నరకమే



సుమారు పాతికేళ్ల క్రితం నిర్మించిన ఈ బస్టాండ్‌లో ప్రస్తుతం సమస్యలు తిష్టవేశాయి. వాటిని పరిష్కరించేందుకు ఆర్టీసీ అధికారులు చొరవచూపకపోవడంతో ప్రయాణికులు బస్టాండ్‌లో నిలబడాలంటేనే ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఒకటి, రెండుకు వెళ్లాలంటే చెట్ల పొదల చాటుకు వెళ్లాల్సిన దౌర్భాగ్య పరిస్థితి. మరుగుదొడ్లలో ఎక్కడికక్కడ పగుళ్లు ఏర్పడ్డాయి. చిరుజల్లులు పడినా ఆర్టీసి బస్టాండ్‌కు వెళ్లే దారి గుంతల మయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీంతో బస్టాండ్ మొత్తం అశుభ్రతకు మారుపేరుగా మారింది.

**మంచిర్యాల టౌన్ ఆగస్టు 04 (నినాదం న్యూస్):** మంచిర్యాల పట్టణ ప్రాంతంలో గల బస్టాండ్ పరిసరాలు అపరిశుభ్రతతో నెల కొని ఉండడం బాధాకరం. బస్టాండ్ బహిరంగ ప్రదేశంలోని ప్రదేశంలో చెత్తాచెదారులతో నిండి ఉన్నాయి. ప్రస్తుత వర్షాకాలం సీజన్లో అంటువ్యాధులు ప్రబలే విధంగా బస్టాండ్ వాతావరణం నెలకొని ఉండడం ప్రయాణికులు బస్సులో ప్రయాణించడానికి వెనకడుగు వేస్తున్నారు. బస్టాండ్ పరిసరాలలో బస్సులు నడిచే రహదారి మొత్తం పగుళ్ళతో వర్షపు నీటితో ప్రమాదం జరిగే విధంగా ఉన్న డిపో మేనేజర్ ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిద్రపోతున్నారని. బస్టాండ్‌లో గల మలమూత్ర శాలలు సైతం కంపుకొట్టడంతో ప్రయాణికులు కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఇబ్బంది పడాల్సిన దుస్థితి నెలకొంది. మంచిర్యాల్ బస్టాండ్‌కి రోజు వేల సంఖ్యలో ప్రజలు ప్రయాణించడానికి వస్తుంటారు. కానీ బస్టాండ్ లో ఇలాంటి అపరిశుభ్ర వాతావరణం వలన ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం వలన మన ఆడపడుచులు ఎంతో స్వేచ్ఛగా బస్సుల్లో సురక్షితంగా క్షేమంగా ప్రయాణిస్తూ అప్పుల్లో ఉన్న ఆర్టీసీ సంస్థను రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చేయూతనిచ్చే విధంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం వలన లాభాల దిశగా ప్రయాణించుతున్న తరుణంలో ఇలా బస్టాండ్ ప్రయాణ ప్రాంగణం ఉండడం సిగ్గుచేటని ప్రజలు వాపోతున్నారు.. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యేతో పాటుగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని నిద్రపోతున్న డిపో మేనేజర్ మెలుకువ వచ్చేల వెంటనే చర్యలు తీసుకునే విధంగా వారు ఆదేశాలు జారీ చేయాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై మంచిర్యాల నినాదం ప్రతినిధి డిపో మేనేజర్‌ని నేరుగా కార్యాలయంలో కలవడానికి ప్రయత్నించగా వారు స్పందించలేదు.

## ప్రజా సమస్యలపై గడపగడపకు మనాలి

### మక్కాన్‌సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాగూర్



**గోదావరిఖని ఆగస్టు 04 (నినాదం న్యూస్):** రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, రామగుండం కార్పొరేషన్ 6 వ డివిజన్ సప్తగిరి కాలనీ లోని గడప గడప కి తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకున్న మనాలి ఠాకూర్. అనంతరం మనాలి ఠాకూర్ మాట్లాడుతూ మీ అన్న మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌ని ఎమ్మెల్యేగా గెలిపించుకున్న నిమిషం నుండి ప్రతిరోజు ప్రజా క్షేత్రంలో ప్రజలకి అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధి కోసమే అహర్నిశలు కష్టపడుతున్నారు. అలాగే ఈ ఆరవ డివిజన్ లోని ఏదైనా సమస్యలు ఉంటే మాకు తెలియచేస్తె మీ సమస్యని మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరవ డివిజన్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మరియు భారీయేతున్న డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

### ఎంపీడీవో దివ్య దర్శన్ రావు



**సుల్తానాబాద్, ఆగస్ట్ 04 (నినాదం న్యూస్):** స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్ర మాన్ని పకడ్బందీగా నిర్వహించాలి అని సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్య దర్శన్ రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమ వారం నుండి ప్రారంభమయ్యే స్వ చ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రజల భాగ స్వామ్యంతో విజయవంతం చేయాలని అధికా రులకు ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడం కోసం ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్ర మాన్ని ఆగస్టు 5 నుంచి 9 వరకు నిర్వహిస్తుం దని అన్నారు. అలాగే స్వచ్ఛదనం పచ్చదనం క్రిం ద గ్రామాలలో పారిశుధ్య, త్రాగు నీటి సరఫరా, త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శు భ్రం చేయడం, గుంతలను పూడ్చడం, సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చే యాలన్నారు.

## ఆర్టీసీ బస్సు - ద్విచక్ర వాహనం ఢీ

**మంథని ఆగస్టు4 (నినాదం న్యూస్):** ఆర్టీసీ బస్సును ద్విచక్ర వాహనం ఢీ కొన్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. మంథని మున్సిపల్ పరిధిలోని మంథని డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు (టీఎస్ 08 జెడ్ 0086) మంథని నుండి హైదరాబాదుకు వెళ్లే క్రమంలో గంగపురి మూలమలుపు వద్ద ప్రమాదం సంభవించింది. ముత్తారం నుండి మంథనికి వస్తున్నటువంటి ద్విచక్ర వాహనం వేగంగా ఆర్టీసీ బస్సుకు తగలడంతో ద్విచక్ర వాహనం క్రింద పడింది. ద్విచక్ర వాహనం వెనుకాల కూర్చున్న వ్యక్తి దండు పోచయ్యకు ప్రమాదంలో కాలు విరిగింది. క్షతగాత్రులను మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పై చికిత్స కొరకు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మంథని పోలీస్ అధికారులు సంఘటన స్థలం చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కంకాలమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే



**సిర్పూర్, ఆగస్టు04(నినాదం న్యూస్):** ఆషాఢ బోనాల సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండల కేంద్రంలోని కంకాలమ్మ అమ్మ వారిని సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ఆదివారం దర్శించు కున్నారు. కంకాలమ్మ గుట్టపై వెలిసిన కంకాలమ్మ కేతేశ్వర స్వామి ని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో రావి చెట్టు, మర్రిచెట్టును నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సుల్వ కనకయ్య, భాజపా మండల అధ్యక్షులు నరులే వాను పటేల్, జిల్లా కార్యదర్శి బండి రాజేందర్ గౌడ్, మాజీ జడ్పీటిసి ఎల్మలే మల్లయ్య, మాజీ ఎంపీటీసీ దుర్గం మోతిరాం, కుంచాల సత్తయ్య, బందురావు, పెద్దపల్లి భీమన్న, సత్పుతే తుకారాం, భూమయ్య, మేకల తిరుపతి, శంకర్, బాబురావు, రవి, మధుకర్, చందు, వెంకటేష్, సునీల్ చౌదరి, సాయి, శ్రీను, రామయ్య, బ్రహ్మయ్య, తిరుపతి పాల్గొన్నారు.

## జ్ఞాపకశక్తి రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఔషధాన్ని పంపిణీ



**సుల్తానాబాద్, ఆగస్ట్ 4 (నినాదం న్యూస్):** జ్ఞాపక శక్తిని రోగ నిరోధక శక్తిని మేధాశక్తిని పెం పొందించే ఆయుర్వేద ఔషధాన్ని వికాస తరంగిణివారి ఆధ్వర్యంలో ఆదివారం పంపిణీ చేశారు .స్థానిక శ్రీ వేణు గోపాల స్వామి ఆలయంలో ఏ ర్పాటు చేసిన ఔషధ పంపిణీ కార్యక్రమాన్ని మాజీ ఎంపీ పీ బాలాజీ రావు ప్రారంభించారు. చిన్న జీయర్ వారి ఆశ్రమంలోని ఆయుర్వేద ఆసుప త్రి నుంచి తయారు చేయబడిన ఈ ఔషధం జీ రో వయస్సు నుంచి 16 ఏళ్ల వయసు గల పిల్లల కు పంపిణి చేశారు. పరిగడుపున పిల్లలకు ఈ ఔ షధం వేయించడం వలన రోగ నిరోధక శక్తి, జ్ఞాపక శక్తి, మేధాశక్తి పెంపొందించబడుతుందని, ఆ లోచనలు మెరుగుపరు స్తాయని,అలాగే మాట లు సక్రమంగా రాని వారికి సహాయ పడుతుంద ని వికాస తరంగిణి చీఫ్ కో ఆర్డి నేటర్ సాదుల సుగుణాకర్, కోఆర్డి నేటర్ పోదిల్ల రమేష్ తెలిపా రు.అలాగే ఆటిజం నుంచి కాపాడుతుందని,జీ ర్ణక్రియను పెంపొంది స్తుందని వివరించారు. ప్రతి నెల పుష్యమి నక్షత్రం ఉన్న రోజున ఈ మందు ను సేవించాలని పిల్లల సంపూర్ణ ఆరోగ్యం కోసం 21 నెలల పాటు ఈ ఔషధాన్ని ఇవ్వా లని సూచించారు.ప్రతి నెల పుష్యమి నక్షత్రం ఉన్న రోజు న స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఈ ఔషధాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని చిన్న జీవ స్వామి మంగళాశాసనతో ఈ కార్యక్ర మాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం నల్లాన్ చక్రవర్తుల వనజ, పొన్నమనేని స్వరూప, సాదుల సునిత, గొట్టం రమేష్, అల్లాడి భగవాన్ తదితరులు పాల్గొన్నా రు.

## స్నేహాన్ని మించిన మిన్న ఇంకొకటి లేదు

### ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్



**మంథని ఆగస్టు 4 (నినాదం న్యూస్):** ఈ లోకంలో స్నేహాన్ని మించిన మిన్న మరొకటి లేదని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు ఆదివారం అంతర్జాతీయ స్నేహితుల దినత్సవం పురస్కరించుకొని మంథని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని సిరిపురం బ్యారేజ్ వద్ద జర్నలిస్టు స్నేహితుల విహారయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంకరి కుమార్ మాట్లాడుతూ అన్ని సమయాల్లో మనకు అండగా నిలిచేది మంచి స్నేహితుడు ఒక్కడేనని ఆయన పేర్కొన్నారు. నిత్యం వార్త సేకరణలో బిజీబిజీగా గడిపే జర్నలిస్టు మిత్రులు అడవి తల్లి ఒడిలో ఆడి పాడి చిందేశారు. అనంతరం మిత్రులందరికీ సహ భక్తి భోజనాలు చేశారు. ఆ తర్వాత ప్రకృతి ఒడిలో పేద తీరుతూ ఆటపాటలకు చిందేశారు. గంటల తరబడి అలసట మరిచి ఎంజాయ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సహాయ కార్యదర్శి బర్ల సంపత్, కోశాధికారి నగరం రాజు, సీనియర్ జర్నలిస్టులు కొమురోజు మారుతి, కొమరోజు చంద్రమోహన్, అంకరి ప్రకాష్, లక్కాకుల నాగరాజు, పెండ్యాల రాంకుమార్, ఆర్ల బాపు, బాసాని సాగర్, కంది కృష్ణారెడ్డి, వొజ్జల శ్రీనివాస్, గంధం అంజిబాబు, కేసారపు రవి, లింగాల సురేష్, సిలివేరి మహేందర్, బండారి సమ్మయ్యలు పాల్గొన్నారు.

### మంథని హామాలి సంఘం

## నూతన కార్యవర్గం ఎన్నిక

**మంథని ఆగస్టు 4 (నినాదం న్యూస్):** మంథని హమాలీ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికయ్యారు. ఆదివారం మంథని పట్టణం హమాలి సంఘం కార్యాలయంలో ఎన్నికల నిర్వహించారు. ఎన్నికల అధికారిగా కాశెట్టి సురేష్ వ్యవహరించారు. అధ్యక్షునిగా అయిలి సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా ఐలి సతీష్, ప్రధాన కార్యదర్శిగా గుర్రాల రామకృష్ణ, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్మికుల సమస్య కోసం కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన కార్యవర్గం తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ కమిటీకి కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీ ఫాసిస్టు విధానాలను తిప్పికొట్టాలి

### సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 04(నినాదం న్యూస్):** భారత కమ్యునిస్టు పార్టీ మార్క్సిస్టు, కుమురం భీం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెండు రోజుల పాటు జరుగుతున్నాయి. ఈ తరగతులలోలలో రెండవ రోజు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరయ్యి మాట్లాడారు. బీజేపీ మతం పేరుతో చేసే హత్యా రాజకీయాలను తిప్పికొట్టాలని, కుమురం భీం జిల్లా లాంటి ఏజెన్సీ ప్రాంతాల్లో చేప కింద నీరులా విస్తరిస్తుందని దానిని నిలువరించాలని అన్నారురాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి, ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తుందని తెలిపారు. రాజ్యాంగాన్ని మారుస్తామని పదే పదే చెప్పిన బీజేపీ కి పార్లమెంట్ ఎన్నికలలో దేశ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చెయ్యాలని బీజేపీ చూస్తుందని అన్నారు. మనుధర్మ శాస్త్రం ప్రకారం దేశంలో ఉన్న నిమ్న కులాల ప్రజలు అంటరానివారుగా, దేశ అభివృద్ధి ఫలాలకు దూరంగా ఉండాలని ,స్త్రీలకు కనీస స్వేచ్ఛ లేకుండా వారిని రెండవ తరగతి పౌరులుగా స్థిరపర్చే కుట్ర దాగి ఉందని అన్నారు. బ్రాహ్మణ ఆధిపత్యంలో దేశం ఉంటుందని అన్నారు. దేశాన్ని మత రాజ్యంగా మార్చే కుట్రలో భాగంగా, అధికారాన్ని పావుగా వాడుకుంటున్నారని, దాని అంతిమ లక్ష్యం హిందూ మత రాజ్యం ఏర్పాటు చెయ్యడమేనని అన్నారు. మత రాజ్యంలో ప్రజలకు కనీస హక్కులు ఉండవు, మత సిద్ధాంతాల ఆధారంగా ప్రజలు బ్రతకాలి,దేశంలో ఉన్న నిమ్న కులాలు, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు బ్రాహ్మణీయ భావజాల ఆధిపత్యంలో బ్రతకాల్సి వస్తుందన్నారు. రాజ్యాంగ హక్కులను కాలరాసే బీజేపీ ఫాసిస్టు విధానాలను తిప్పికొట్టే కర్తవ్యాన్ని సిపిఎం పార్టీగా ప్రతీ సభ్యుడు బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కూషన రాజన్న, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట శ్రీనివాస్, దుర్గం దినకర్, జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్, గుడిసెల కార్తీక్, రాజ్ కుమార్ నాయకులు మాలశ్రీ, శంకరమ్మ, కమల జిల్లాలోని వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా15వేల విద్య వాలంటీర్లను నియమించాలి

### జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి చేరాల వంశీ



**బెల్లంపల్లి ఆగస్టు 4 (నినాదం న్యూస్):** పదోన్నతుల మూలంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఏర్పడిందని, అనేక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య కూడా తగ్గుతు వస్తుందని ప్రభుత్వం 15వేల విద్యా వాలంటీర్లను నియమించాలని జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ డిమాండ్ చేశారు.రెండు నెలల్లోనే ఈ విద్యా సంవత్సరం ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలకు విద్యాపరమైన అభివృద్ధి లేదని,పిల్లల సంఖ్య పెరగాలంటే ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను రాష్ట్ర ప్రభుత్వం తీర్చాలని అన్నారు.వెంటనే విద్యాశాఖ స్పందించి విద్యా వాలంటరీల నియామకం చేపట్టాలని, లేనట్లైతే వచ్చే విద్యా సంవత్సరం నాటికి ప్రాథ మిక పాఠశాలల పరిస్థితి ఘోరంగా తయారయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.సెప్టెంబర్ 5లోపు కొత్త ఉపాధ్యాయుల నియామకం జరగదని, కొత్త టీచర్లు డిసెంబర్ వరకు వచ్చే అవకాశాలు ఉన్నాయని,అప్పటి వరకు విద్యా ర్థులకు చాలా నష్టం జరిగే అవకాశాలు ఉన్నా యని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశా లల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉన్నందున ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా విద్యా వాలంటీర్లను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.

## అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో గొప్పది

### బెల్లంపల్లి ఎసిపి రవికుమార్



**బెల్లంపల్లి ఆగస్టు 4 (నినాదం న్యూస్):** అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో గొప్పదని బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ అన్నారు.జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో పాతత బెల్లంపల్లికి చెందిన కారుకూరి సాయికుమార్ జయంతి సందర్భంగా పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద జనహిత అన్నపూర్ణ అన్నదానం 268వ సారి ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతు నిరుపేదలు, బాటసారుల ఆకలి తీర్చడం ఎంతో గొప్ప సేవానిరతితో కూడిన విషయమని అన్నారు.నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా జనహిత సేవలను స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.జనహిత సేవాకార్యక్రమాలు నియోజకవర్గంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆయన అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు మంచి పనులను ప్రోత్సహించడానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచెందర్, వన్ టౌన్ సిఐ దేవయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్, నాయకులు ఎనగందుల వెంకటేష్, బత్తుల రవి,ముత్తె భూమయ్య, సిరంగి శంకర్, ఎండి ఈసా,జైన శ్రీనివాస్, రేణికుంట్ల శ్రీనివాస్, చిప్ప అజయ్, మల్లారపు చిన్నరాజం, పోచంపల్లి హరీష్, మల్లేష్, జనహిత సేవా సమితి ఆడెపు సతీష్, కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, గౌరవ సలహాదారులు కందుల రాజన్న,పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర తెలంగాణకు న్యాయం చేయాలి

### - సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు



**సిర్పూర్,ఆగస్టు04(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో దక్షిణ తెలంగాణకు ఇచ్చినట్లుగానే ఉత్తర తెలంగాణకు నిధులు ఇచ్చి న్యాయం చేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. ఆదివారం కౌటాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాసనసభలో సిర్పూర్ నియోజకవర్గ సమస్యలతో పాటు రాష్ట్రంలోని అనేక సమస్యలను ప్రస్తావించేందుకు అవకాశం కల్పించిన స్పీకర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని అనేక సమస్యలు ప్రభుత్వం దృష్టికి శాసనసభ ద్వారా తీసుకురావడం జరిగిందని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీలు భర్తీ చేయాలని, అలాగే కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీలో సిబ్బందిని నియమించాలని కోరడం జరిగిందని అన్నారు. సాగునీటి రంగం పై చర్చలో భాగంగా తుమ్మిడి హెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టు నిర్మించాలని, ఈ బడ్జెట్లో కేటాయించిన రూ.250 కోట్లు ఏ మూలకు సరిపోవని తెలియజేయడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు తెచ్చి ఎలాగైనా ప్రాజెక్టు పూర్తి చేయాలని సూచించామన్నారు. ప్రతి మండల కేంద్రంలో ఒక మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని, కాగజ్ నగర్ పట్టణంలో స్కిల్ యూనివర్సిటీ సెటిలైట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని శాసనసభలో ప్రస్తావించామని అన్నారు. వెనుకబడిన మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా చర్చ జరగాలని, అలాగే శాసనసభ కమిటీ ఏర్పాటు చేయాలని, విధులు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. సిర్పూర్ నియోజకవర్గం లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని వాటి మరమ్మతులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశామన్నారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏడాదికి రావలసిన ఐదు కోట్లు రూపాయలు ఇప్పటి వరకు ఇవ్వలేదు అన్నారు. గ్రామపంచాయతీలకు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం నిధులను రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ కోసం వాడుకున్నదని ఆరోపించారు. సిర్పూర్ నియోజకవర్గ ప్రతినిధిగా అసెంబ్లీలో గళం విప్పే అవకాశం కల్పించిన సిర్పూర్ నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే క్రమంలో ఎప్పుడూ ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షులు నరులే వాను పటేల్, జిల్లా కార్యదర్శి బండి రాజేందర్ గౌడ్, మాజీ జడ్పీటిసి ఎల్మలే మల్లయ్య, మాజీ ఎంపీటీసీ దుర్గం మోతిరాం, కుంచాల సత్తయ్య, బందురావు, పెద్దపల్లి భీమన్న, సత్పుతే తుకారాం, భూమయ్య, మేకల తిరుపతి, శంకర్, బాబురావు, రవి, మధుకర్, చందు, వెంకటేష్, సునీల్ చౌదరి, సాయి, శ్రీను, రామయ్య, బ్రహ్మయ్య, తిరుపతి పాల్గొన్నారు.


















# ప్రమాదం జరిగితే కానీ పట్టింపులేదా ?



**మంచిర్యాల టౌన్ ఆగస్టు 04 (నినాదం న్యూస్)** మంచిర్యాల పట్టణంలో బస్టాండ్ ప్రయాణ ప్రాంగణం గల ఆవరణలో ఉన్న ఏ1 హెూటల్ ముందు గల ప్రధాన రహదారిలో పెద్ద గుంత ఏర్పడి దాదాపుగా నెల రోజులు గడుస్తున్నా జిల్లా అధికార యంత్రాంగం పట్టించుకున్న పాపాన పోలేదు. ఎందుకంటే మన అధికారులు ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత మాత్రమే చర్యలు తీసుకునే విధంగా వారి వ్యవహార శైలి ఉంటుందన్నమాట.వారితో పాటుగా రాజకీయ నాయకులు సైతం ఇంత పెద్ద గుంత ఏర్పడి ఇన్ని రోజులు గడుస్తున్నా మరమ్మత్తులకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటు. ఈ రహదారిపై ప్రతిరోజు వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. వాహనదారులు ఏదైనా ప్రమాదానికి గురైతే దానికి బాధ్యులు ఎవరు? అధికారులు బాధ్యత వహిస్తారా? లేక రాజకీయ ప్రతినిధులదా బాధ్యత? ప్రజల యొక్క కష్టాలు వీళ్ళ కళ్ళకు కనబడవ ఈ విషయం వారి విజ్ఞతకే తెలియాలి.ఇప్పటికైనా రహదారి మరమ్మతులకు చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

# నేటి కలెక్టర్ ప్రజావాణి రద్దు

**జగిత్యాల, ఆగష్టు 04(నినాదం న్యూస్):** జగిత్యాల కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని నేడు జరగాల్సిన ప్రజావాణిని రద్దు చేసి నట్లు కలెక్టర్ బి సత్య ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నేపథ్యం లో రాష్ట్ర ప్రభుత్వం సోమవారం రోజున జిల్లా అధికారులు ఈ కార్యక్రమం లో నిమగ్నమై ఉన్నందున ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రజలు గమనించాలని కోరారు. తిరిగివచ్చే సోమవారం యథావిధిగా ప్రజావాణి ఉంటుందని కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

## చిరు వ్యాపారులకు అండగా

# కాంగ్రెస్ ప్రభుత్వం

- వ్యాపారుల సంక్షేమం అభివృద్ధే మా లక్ష్యం
- పాత కూరగాయల మార్కెట్ స్థలాన్ని పరిశీలించిన వోడితల ప్రణవ్
- ప్రణవ్ కు ఘన స్వాగతం పలికి న కూరగాయల వ్యాపారులు
- త్వరలోనే మార్కెట్ ను అందుబాటులోకి తెస్తాం
- వ్యాపారులకు ప్రణవ్ బాబు హామీ





**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని కోరపల్లి రోడ్డులో గల పాత కూరగాయల మార్కెట్ స్థలాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ సందర్శించారు. సుమారు 50 సంవత్సరాలు పైగా కోరుపల్లి రోడ్డులో గల కూరగాయల మార్కెట్ లో కూరగాయల వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి పొందుతూ ఆ స్థలంలో వ్యాపారం చేసుకుంటు న్న సమయంలో మార్కెట్‌ను అభివృద్ధి పేరుతో అప్పటి మున్సిపల్ పాలకవర్గం అర్ధరాత్రి మార్కెట్ సముదాయాన్ని కూల్చివేసి వ్యాపారులను రోడ్డు మీద పడేశారు. అప్పటి పాలకవర్గం ఇక్కడ కూరగాయల మార్కెట్ ఉండటం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతు న్నారని మీకు అన్ని వసతులతో రైతు బజార్ ఏర్పాటు చేసి అక్కడ కూరగాయల వ్యాపారం చేసుకోవడానికి అన్ని వసతులు ఏర్పాటు చేశామని చెబుతూ జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్ యార్డు లో కూరగాయల వ్యాపారస్తులను ఇక్కడికి పంపిం చారు. కానీ 50 సంవత్సరాలుగా పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్క మండలాల గ్రామాల ప్రజలు కూడా కోరపల్లి రోడ్డులో ఉన్న మార్కెట్ అందరికీ అందుబాటులో ఉండే ది దానితో అక్కడ వ్యాపారస్తులకు వ్యాపారం మంచిగా జరిగేది. అక్కడి నుండి మార్కెట్ రైతు బజార్ కు తరలించడం వల్ల వ్యాపారులకు బేరాలు లేక తెచ్చిన సరుకులు అమ్ముడుపోక అవస్థలు పడుతూ మాకు కోరపల్లి రోడ్డులో ఉన్న స్థలాన్ని కేటాయిం చాలని అప్పటి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని కలిసి ఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చిన అప్పటి అధికార పార్టీ నేతలు ఆ విషయంపై స్పందించలేదు. అప్పటి నుండి వ్యాపారస్తులు తమకు న్యాయం చేయాలని కలిసిన ప్రతి నాయకుడిని ప్రతి అధికారికి తమ గోడును చెప్పుకున్నారు. ఈ మధ్య జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికా రంలోకి రావడం తో చిరు వ్యాపారుల ఆశలు చిగురించాయి. తమకు న్యాయం చేయా లని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి మాకు కోరపల్లి రోడ్డులో ఉన్న పాత కూర గాయల మార్కెట్లో వ్యాపారం చేసుకోవడానికి సహకరించాలని కోరాగా వెంటనే స్పం దించిన మంత్రి ఆ దిశగా ప్రయత్నాలు చేస్తూ వాళ్లకు అండగా నిలిచి కూరగాయల వ్యా పారుల బాధను అర్థం చేసుకొని వారికి పాత కూరగాయల మార్కెట్ స్థానంలో ని వ్యా పారం చేసుకునేందుకు మార్కెట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

**ప్రణవ్ రాకతో ఆనందం చేసిన వ్యాపారస్తులు...**

ఆదివారం పాత కూరగాయల మార్కెట్ సముదాయాన్ని పరిశీలించడానికి వచ్చిన ప్రణవ్ బాబును స్థానిక కూరగాయల వ్యాపారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి వారిని ఆహ్వానించారు. ప్రణవ్ స్థలాన్ని పరిశీలిస్తున్న సమయంలో వ్యాపారస్తులు మరి ఆవేదనను అతనికి చెబుతూ మాకు న్యాయం చేస్తున్నందుకు మీకు ధన్యవాదాలు సార్ అంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. మా బాధను ఎవరు అర్థం చేసుకోలేదు మీరు అర్థం చేసుకొని మాకు సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని మీ రుణం తీర్చుకోలేమని వారు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మా నాయకుడి మీరే మా మద్దతు మీకే అంటూ వారు ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ మీకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మీ సమస్యను అర్థం చేసుకొని మీకు అంటగా నిలుస్తున్నాడని నేను కూడా మీకు సహకరిస్తానని ధైర్యంగా ఉండాలని వారికి హామీ ఇచ్చారు. త్వరలోనే ఈ స్థలంలో మీకు వ్యాపారం చేసుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం ప్రస్తుత ఉన్న రైతు బజార్ తోపాటు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను ప్రణవ్ బాబు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిని రవి పొన్నగంటి మల్లయ్య గూడెపు సారంగపాణి ములుగూరి సదయ్య ఎర్ర సతీష్ రెడ్డి పూదరి శివకుమార్ గౌడ్ దేశిని కోటి కౌన్సిలర్లు రావి కంటి రాజు బొంగోని వీరన్న గౌడ్ దేశిని సదానందం పొనగంటి సారంగం శ్రీపతి నరేష్ గౌడ్ పిట్టల రమేష్ ఎలగందుల శ్రీహరి దిడ్డి రాము నాయకులు ఇంగిలే రామారావు కొల్లూరి కిరణ్ మానుపాటి సూర్య గడ్డం దీక్షిత్ సలీం మద్దమల్ల రవి సదాశివరెడ్డి వ్యాపారస్తులు నరసింహం వెంకటేష్ గుర్రం పరశు రాములు ముక్క శ్రావణ్ అయిత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నినాదం సినిమా

# బాలీవుడ్ మీద

## ఫోకస్ చేస్తున్న గ్లోబల్ బ్యూటీ

బాలీవుడ్‌లో సిల్వర్ స్క్రీన్ జర్నీ స్టార్ట్ చేసి గ్లోబల్ స్టార్‌గా ఎదిగిన బ్యూటీ ప్రియాంక చోప్రా. ప్రజెంట్ హాలీవుడ్‌లో కూడా మోస్ట్ వాంటెడ్ లిస్ట్‌లో ఉన్న పీసీ... ఇప్పుడు యూ టర్న్ తీసుకుంటున్నారు. ఈ మధ్య ఎక్కువగా బాలీవుడ్తో టచ్‌లో ఉండే ప్రయత్నం చేస్తున్నారు పీసీ. హాలీవుడ్ యాక్షన్ వెబ్ సిరీస్ ది బ్లఫ్ షూటింగ్‌లో బిజీగా ఉన్న ప్రియాంక చోప్రా, ఇప్పుడు బ్యాక్ టు హెూమ్ అంటున్నారు. బాలీవుడ్‌లో సిల్వర్ స్క్రీన్ జర్నీ స్టార్ట్ చేసి గ్లోబల్ స్టార్‌గా ఎదిగిన బ్యూటీ ప్రియాంక చోప్రా. ప్రజెంట్ హాలీవుడ్‌లో కూడా మోస్ట్ వాంటెడ్ లిస్ట్‌లో ఉన్న పీసీ... ఇప్పుడు యూ టర్న్ తీసుకుంటున్నారు. ఈ మధ్య ఎక్కువగా బాలీవుడ్తో టచ్‌లో ఉండే ప్రయత్నం చేస్తున్నారు పీసీ. హాలీవుడ్ యాక్షన్ వెబ్ సిరీస్ ది బ్లఫ్ షూటింగ్‌లో బిజీగా ఉన్న ప్రియాంక చోప్రా, ఇప్పుడు బ్యాక్ టు హెూమ్ అంటున్నారు. గతంలో ఏళ్ల తరబడి ఇండియాకు దూరంగానే గడిపేసిన ఈ బ్యూటీ ఈ మధ్య తరుచూ ముంబై మీడియాలో కనిపిస్తున్నారు. ఈ మధ్య ఓ బిగ్ వెడ్డింగ్ ఈవెంట్‌లో పాల్గొనేందుకు ఇండియాకు వచ్చారు ప్రియాంక. ఈ సందర్భంగా భర్తతో కలిసి చాలా రోజులు ఇండియాలోనే గడిపారు. రెగ్యులర్‌గా ఇలా ఇండియా టూర్ వేస్తుండటంతో పీసీ మళ్లీ ఇండియాకు షిఫ్ట్ అవుతున్నారా అన్న డౌట్స్ రెయిజ్ అయ్యాయి. పర్సనల్ లైఫ్ విషయంలోనే కాదు, ప్రొఫెషనల్ లైఫ్ విషయంలోనూ హెూం ఇండస్ట్రీ మీద దృష్టి పెట్టారు పీసీ. ఆ మధ్య సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో ఓ భారీ బడ్జెట్ మూవీకి ప్రియాంక గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్న ప్రచారం జరిగింది. గతంలో భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కిన రామ్‌లీలా, బాజీరావ్ మస్తానీ ల్లో నటించారు పీసీ. తాజాగా తన కెరీర్‌ను మలుపు తిప్పిన మరో కు సీక్వెల్‌ను ప్లాన్ చేస్తున్నారు ఈ బ్యూటీ. 2008లో రిలీజ్ అయిన ఫ్యాషన్ కు సీక్వెల్ సిద్ధం చేసే పనిలో ఉన్నారు మేకర్స్. ఈ మూవీలో నటించేందుకు పీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్న టాక్ వినిపిస్తోంది.

# టిల్లన్న మీ ఇంటికి వచ్చేస్తున్నాడు..

## సిద్దు జొన్నలగడ్డ టిల్లు 2 టీవీ ప్రీమియర్ షెడ్యూల్ ఇదే



డీజే టిల్లుకు సీక్వెల్‌గా టాలీవుడ్ యువ హీరో సిద్దు జొన్నలగడ్డ లీడ్ రోల్‌లో నటించిన చిత్రం టిల్లు 2 . నరుడా డోనరుడా ఫేం మల్లిక్‌రామ్ దర్శకత్వం వహించిన టిల్లు 2 ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో మార్చి 29న గ్రాండ్‌గా విడుదలైంది. థియేటర్లలో ఇంప్రెస్ చేసిన ఈ చిత్రం డిజిటల్ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో కూడా స్ట్రీమింగ్ అవుతూ మంచి టాక్ తెచ్చుకుంది. ఓటీటీ కూడా షేక్ చేసిన టిల్లన్న ఇక టీవీలో సందడి చేసేందుకు రెడీ అవుతున్నాడు. టిల్లు 2 వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ డేట్ వచ్చేసింది. ఈ చిత్రం ఆగస్టు 11న స్టార్ మాలో సాయంత్రం 6 :30 గంటలకు ప్రీమియర్ కానుంది. రొమాన్స్, కామెడీ, క్రైం థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో కామెడీ టచ్‌తో సాగే టిల్లు 2కు మరి టీవీలో ఎలాంటి స్పందన వస్తుందని సర్వత్రా ఆసక్తి నెలకొంది. థియేటర్లలో రూ.120 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టిన టిల్లు 2 నెట్‌ఫ్లిక్స్‌లో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌తో కలిసి నిర్మించారు. ఈ చిత్రానికి రామ్ మిర్యాల సంగీతం అందించగా.. మురళీధర్ గౌడ్, ప్రణీత్ రెడ్డి ఇతర కీలక పాత్రలు పోషించారు. సిద్దు జొన్నలగడ్డ మరోవైపు టిల్లు 3తో వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నట్టు టిల్లు 2లో ఓపెన్ ఎండింగ్ ఇచ్చి త్రీక్వెల్‌పై అంచనాలు మరింత పెంచేశాడు డైరెక్టర్.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741